తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 12 వెల: 6.50



**SHOWROOMS: ANDHRA PRADESH:** RENAULT **RAJAHMUNDRY** Ph: 8860294871. RENAULT **BHIMAVARAM** Ph: 8448389650.



నున్న దగ్గర పెదవాగు వరదలో చిక్కుకొన్న విద్యార్థులు

# పెదవాగులో చిక్కుకొన్న 100మందికి పైగా విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ గ్రామీణ పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా నున్న వద్ద పెదవాగు రోడ్డు మీదకు పొంగి ప్రవహిస్తోంది.భారీ వర్షాలకు అనుహ్యంగా పెదవాగుకు ఎగువనుంచి నీరు రావడం ఒక్క సారిగా రోడ్డు మీదకు 60 అడుగులకుపై ప్రవహించడంతో ప్రజలకు తీరని కష్టం వచ్చింది.నున్న దగ్గర విజాస్ తో పాటు పలు ఉన్నత విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వరద నీటిలో చిక్కుకుని పోయారు.వారితో పాటు రైతులు,ఇతరులు విజయవాడ వెళ్ళాల్సి ఉంది. మంగళవారం సాయంత్రం నుంచి వారు తమను రక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.వారిని ప్రకృతి విపత్తుల నియంత్రణ సంస్థ సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చే ప్రయత్నం చేస్తోంది.

# మహిళా కమిషన్‌ను వెంటనే తొలగించండి,ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఈరోజు ఉదయం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. ఆమెకు నిన్ననే ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన విషయంల తెలిసిందే. చైర్మన్‌కు ఉద్వాసన పలకడంతో సభ్యుల పదవి కాలం పూర్తి అయినట్టే అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బతగిలింది. ఆయన దాఖలు చేసి ముందస్తు బెయిల్ పిటిషన్‌కు ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. వైకాంగ్రెస్ పార్టీ హయంలో అప్పటి నర్సాపురం పార్లమెంటు సభ్యుడు,ప్రస్తుతం ఉండి శాసనసభ్యుడు కనుమూరు రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పు వెలువరించిన ఏపీ హైకోర్టు విజయపాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ముగ్గురు చిన్నారులపై కామాంధుడి లైంగిక దాడి: అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** గుజరాత్‌లో దారుణం వెలుగు చూసింది. 26 ఏళ్ల ఓ కామాంధుడు ఏడేళ్ల వయస్సులోపు వున్న ముగ్గురు చిన్నారులను ప ది రోజుల వ్యవధిలో లైంగిక దాడికి పాల్పడగా ఇందులో ఓ చిన్నారిని హత్య చేశాడు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుజరాత్‌లో ని గాంధీనగర్ జిల్లాలో విజయ్ ఠాకూర్ అనే 26 ఏళ్ల కామాంధుడు మూడు, ఐదు,ఏడేళ్ల వయస్సులోపు ముగ్గురు చిన్నారులను పది రోజుల వ్యవధిలో అత్యాచారానికి పాల్పడ్డాడు.

# ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

>> నుంచే కూటమి ప్రభుత్వం నాంది పలికింది.100రోజుల కార్యచరణ రూపకల్పన చేసి వెళ్ళిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.అధికారం చేపట్టిన రోజే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నాం,నాడు,నేడు పేరిట గత ప్రభుత్వ పాఠశాల విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. పాఠశాలలకు పార్టీ రంగులేసి,. విద్యా ప్రమాణాలకు గత ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది.మెగా డీఎస్సీపై సంతకం చేసి 16వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు చేసామన్నారు.వృద్ధుల పెన్షన్ను రూ.4వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. పంపిణీలో రికార్డు సృష్టించామన్నారు.వలంటీర్లు లేకుండే పెన్షన్ పంపిణీ సాధ్యం కాదని,గత ప్రభుత్వం వృద్ధుల ప్రాణాలు తీసిందన్నారు. వలంటీర్లు లేకుండానే తొలి రోజునే 99శాతం ఫింఛన్లు అందించామన్నారు.అన్న క్యాంటీన్లను నేటి నుంచి ప్రారంభించి 1.45లక్షల మందికి రూ.5రోజునే భోజనం అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లోను అన్న క్యాంటీన్లను ఉంటాయన్నారు.అన్న క్యాంటీన్లకు వివిధ విరాళాలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే ఎందరో అండగా నిలిచారన్నారు.వారికి ధన్యవాదాలు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు స్కిల్ సెన్సస్ చేపడుతున్నామన్నారు. ప్రపంచంలో తొలిసారి స్కిల్ సెన్సెస్‌ను చేపడుతున్నారన్నారు.నిర్మాణ రంగ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఇసుక విధానం తెచ్చామన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలపై సిఐడీతో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నూతలన ఆలోచనలతో 15శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం,యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు.అందుకే మేము నైపుణ్య గణనను చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు,వాళ్లకు 1వ తేదినే జీతాలు ఇవ్వాలన్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం,సామాజిక న్యాయం,సూపర్ సిక్స్-6 హామీలను ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసాం,. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్తు వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేసాం,.శ్వేత పత్రాలతో ఏపీకి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు.రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు.మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది.2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది.ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.అన్నవస్త్ర ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కోల్పోయారు.నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు. అక్టోబరు మొదటి వారంలో మద్యం నూతన పాలసీ అమలులోకి వస్తోంది.దీపావళికి మూడు గ్యాస్ సిలెండరులు అందిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. చివరకు ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది. సహజ వనరుల దోపిడిని బహిర్గతం చేస్తామన్నారు.తప్పు చేసిన ఏ ఒక్కరిని వదలిపెట్టం ,నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయి స్తాం, అక్రమార్కులను శిక్షించి తీరుతా మన్నారు.

# నామినేటెడ్ తాయిలాలు!

>> 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా లంకా దినకర్, శాప్ చైర్మన్‌గా రవినాయుడిని ఎంపిక చేసింది. 20మంది చైర్మన్లుతో సహా ఆయా కార్పోరేషన్లలో మొత్తం 99 మంది డైరెక్టర్లు జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన కార్పోరేషన్ చైర్మన్‌ల వివరాలను గమనిస్తే తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అజీజ్‌ను వక్ఫ్‌బోర్డు,అనిమిని రవినాయుడిని శాప్‌కు,గృహనిర్మాణ సంస్థ చైర్మన్‌గా బత్తుల తాతయ్యబాబు, ఏపీ ట్రైకార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య.సీడాప్ చైర్మన్‌గా దీపక్‌రెడ్డి, మార్కెట్‌ఫెడ్ చైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి,ఏపీఐఐసీ చైర్మన్‌గా మంతెన రామరాజు,పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, ఏపీటీడీసీ చైర్మన్‌గా నూకసాని బాలాజీ, ఏపీఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నారాయణ,వైస్ చైర్మన్‌గా పీఎస్ మునిరత్నం,పట్టణాభివృద్ధి,మౌలిక సదుపాయాల కార్పోరేషన్ చైర్మన్‌గా పీలా గోవింద సత్యనారాయణ, లెదర్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యాలరావు, వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్‌గా పీతల సుజాత.,ఏపీపీటీసీ చైర్మన్‌గా వజ్జబాబురావు, భారతీయజనతా పార్టీకి చెందిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకరణ్, జనసేనకు చెందిన తోట మెహర్ సీతారామ సుధీర్,ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్‌లు నియమితులయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో కోస్ట్‌గార్డ్ కమాండర్ల సమావేశంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్

>> ఇంకాయ కొట్టి అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛారణ మధ్య మెట్లపూజలాచరించి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రితో పాటు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

**అక్టోబర్ 1న కాలినడకన తిరుమలకు పవన్ : 2న శ్రీవారి దర్శనంతో దీక్ష విరమణ**

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనెకలిపి కల్తీనెయ్యి వినియోగించారనే వివాదంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత్తదీక్ష విరమణలో భాగంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం తిరుమలకు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ఆయన తిరుపతికి చేరుకుని అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వస్తారు. రాత్రికి తిరుమలలోనే బసచేసి మరుసటిరోజు అక్టోబర్ 2వతేదీ బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రాయశ్చిత్తదీక్ష విరమిస్తారు. 3వతేదీ తిరుపతిలోని వారాహిసభ ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి పవిత్రలడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించి అపవిత్రం చేశారనే అభియోగంపై ఉపముఖ్యమంత్రి దీక్ష చేపట్టిన విషయం విదితమే. దీక్ష విరమణకు తిరుమలకు చేరుకుంటున్నారు. ఆయన రాక కోసం టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# హైందవం పట్ల ఇంత అపచారమా?

>> ఉంది. అయితే సనాతన ధర్మానికి, పవిత్రతకు భంగం కలిగినప్పుడు ఆ ధర్మాన్ని ఆచరిచే వాళ్ల మాట్లాడడం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా..? ఇదే తప్పు ఓ మసీదుకు లేదా చర్చికి జరిగితే ఇలాగే మాట్లాడతారా? దేశంలో హిందువులకు ఏం జరిగినా సరే మాట్లాడే హక్కు లేదా..? మా హిందూ దేవతలను ఇష్టానుసారం వ్యంగ్యంగా మాట్లాడుతూ వారిపై రకరకాల జోకులు వేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలా..మా మనోభవాలు దెబ్బతిన్న నోరు మూసుకొని ఉండాలా ఇదేనా మీరు చెబుతున్న సెక్యూలరిజం? మరో హీరో కార్తీ చేసిన విమర్శలను ఆయన తప్పుపట్టారు.సినిమా ఇండస్ట్రీ వారిని కూడా నేను వేడుకుంటున్నాను. సనాతన ధర్మానికి సంబంధించిన విషయాల్లో ఇష్టానుసారం జోకులు వేయడం దాన్ని మీమ్స్ చేయడం సరికాదు. నిన్న ఓసినిమా ఫంక్షన్‌లో కూడా ఇలాగే జోకులు వేస్తున్నారు. సీరియస్ అంశాలను ఎంతోమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మాట్లాడండి. వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే ఫైల్స్ రికార్డ్స్ అన్ని అడుగుతున్నారు. మీ హయాంలో తప్పు జరిగితే దానికి సంబంధించిన ఫైల్స్ మీకు ఇవ్వాలా? మీ హయాంలో ఇలాగే ఇచ్చారా? కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. తిరుమలలో ఏదైనా అపచారం జరిగితే తమ కుటుంబాలు నాశనం అవుతాయిని ఆయనే శపథం చేశారు. మీ నాశనం మొదలైంది. మిగతాది పైన ఉన్న భగవంతుడే చూసుకుంటాడు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి గాయబ్ అయ్యారు. ఆయన ఎక్కడున్నారో కూడా తెలియదు. ఆయన హయాంలో తిరుమలను వ్యాపార, పర్యాటక కేంద్రంగా మార్చారు. ధర్మారెడ్డి కొడుకు చనిపోతే కనీసం 11 రోజులు కూడా ఆలయంలోకి వెళ్లకుండా ఉండలేకపోయారు. ఆగమశాస్త్రం పాటింటే తిరుమలలో ఆయన ఇష్టానుసారం ప్రవర్తించారు. హిందువులకు కూడా చేతులెత్తి మొక్కుతున్నాను. బయటకు రండి. సనాతన ధర్మ రక్షణ కోసం తుది వరకు పోరాడుతాను అవసరమైతే ప్రాణం కూడా ఇవ్వడానికి సిద్ధం. మనం పాటింటే మత ధర్మానికి విఘాతం కలిగినప్పుడు కచ్చితంగా ప్రశ్నించాల్సిన బాధ్యత మనపై ఉంది. సనాతన ధర్మాన్ని ఎంతో హుందాగా వచ్చే తరానికి అందించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. మన మౌనం ధర్మ వినాశనానికి దారి కాకూడదన్నారు.ఇక కథానాయకుడు కార్తీ నిన్న హైదరాబాద్‌లో ఒక కార్యక్రమంలో లడ్డూ గురించి మాట్లాడటం ఇప్పుడు సమయం కాదని,ఇది సున్నితమైన అంశమంటూ వ్యాఖ్యానించారు.దీనిపై పవన్ అసంతృప్తి చెందడంలో మంగళవారం ఎక్స్‌వేదికగా కార్తీ తన వ్యాఖ్యలపై పవన్‌కు క్షమాపణ చెప్పారు.

**ముందు నా ట్వీట్ అర్థం చేసుకోండి:** ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్‌రాజు స్పందించారు.తాను చేసిన ట్వీట్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు.ఆ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా విడుదల చేసిన వీడియోలో ప్రస్తావించారు.ముందుగా తాను ఏమీ ట్వీట్ చేసానో అందులో విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు.ప్రస్తుతం తాను విదేశాల్లో షూటింగ్‌లో ఉన్నానన్నారు.త్వరలో వచ్చి పవన్ వేసిన ప్రశ్నలన్నింటికి సమాధానం చెబుతానన్నారు.

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

>> రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ మంగళవారం ప్రకటించారు.పదవి కాలం ఇంకా నాలుగేళ్ళు ఉండగానే ఆర్,కృష్ణయ్య రాజీనామా చేసారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని అందుకు ఎంపీ పదవి రాజీనామా చేసినట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలపర్చేందుకు తాను ఎంపీ పదవికి రాజీనామా చేసానన్నారు.తెలంగాణాలో బీసీలకు రాజ్యాధికారం రావడనికి సహకరించేందుకు ఏ పార్టీ ముందుకు వస్తే ఆ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.టీజీ రాష్ట్రంలో బీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయడం లేదన్నారు.ఇటీవలే వైకాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు రాజ్యసభ్యత్వాలకు రాజీనామా చేసారు.దీంతో రాజ్యసభలో 12 మంది సభ్యులున్న వైకాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య9కి పడిపోయింది.కృష్ణయ్య రాజీనామా వైకాంగ్రెస్ పార్టీకి షాక్ లాంటింది.

## నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

>> ఎంటర్ ప్రైజెస్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఏపీ మార్క ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్ కు స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ కమిషనర్ ఎస్. రామసుందర్ రెడ్డికి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఎండీ దినేశ్ కుమార్ కు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**వారం - వర్జ్యం**

తేది : 25-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.12.11
ఆరుద్ర రా.10.23
వర్జ్యం : ఉ.6.28-8.06
దు.11.43-12.31
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనలు వుంటాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవుతాయి. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**కర్కాటకం :** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ఎంతోకాలంగాఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కన్య :** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షల యత్నాలు ముమ్మరంచేస్తారు.

**మకరం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యక్తులు పరిచయమై సహాయసహకారాలు అందిస్తారు.

**మీనం :** వృత్తి-వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

>> టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తిరుమలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, మరింత సులభంగా సంతృప్తిగా స్వామివారి దర్శనం చేయించడం చూస్తున్నారని మంత్రి ఆనం అభినందించారు. లడ్డూలన్నీ నాణ్యతగా ఉన్నాయని, ఇప్పటికే ఆలయంలో పంచగవ్యప్రోక్షణ చేయడం జరిగిందన్నారు. భక్తుల్లో అపోహలు తొలగిపో యాయన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకుడు కిరణ్‌దీక్షితులు మంత్రి ఆనంకు స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ

**న్యూయార్క్, సెప్టెంబర్ 24:** మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 79వ సర్వసభ్య సమావేశంలో భాగంగా ప్రపంచ భవితపై శిఖరాగ్ర సదస్సులో ప్రధాని ప్రసంగించారు. అయితే దానికంటే ముందు ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు స్వయంగా మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ మద్దతుగా ఉంటుందని మోడీ తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 610329
2nd Prize Rs.7000/- 78324
3rd Prize Rs.3500/-
04144 10678 17938 27567 69311
72061 75258 78735 82597 94877
4th Prize Rs.200/-
0592 4813 5529 7090 7732
7752 7874 8350 9318 9969
5th Prize Rs.100/-
1032 1642 1998 3145 3647
4780 6635 7578 8695 9282
6th Prize Rs.50/-
0084 2131 4399 6330 7619 8991
0170 2462 4603 6369 7628 9033
0218 2532 4632 6658 7708 9066
0219 2611 4744 6713 7709 9177
0577 2803 4782 6746 7768 9197
0756 3015 4805 6758 7903 9291
0792 3090 4863 6930 7941 9399
0962 3197 4988 6960 8115 9427
1046 3221 5363 7005 8138 9521
1117 3579 5525 7058 8157 9550
1178 3736 5537 7120 8373 9603
1446 3788 5645 7122 8379 9653
1487 3806 5824 7210 8437 9740
1520 3866 5833 7214 8627 9820
1611 3934 6122 7254 8693 9876
2025 3959 6139 7277 8730
2127 4365 6324 7549 8818

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 223869
2nd Prize Rs.7000/- 05676
3rd Prize Rs.3500/-
39529 55230 60258 61527 62361
63141 66681 75877 78346 87752
4th Prize Rs.200/-
0252 1554 1943 1981 3500
7006 7600 7899 9617 9894
5th Prize Rs.100/-
0095 1135 1217 1662 2140
2731 4022 4068 4359 6208
6th Prize Rs.50/-
0007 2382 4081 5666 7172 8762
0022 2556 4116 5762 7327 8765
0288 2667 4206 5988 7344 8806
0373 2961 4272 6068 7368 8829
0388 3128 4282 6116 7544 8860
0491 3219 4324 6170 7682 8968
0539 3237 4534 6198 7709 9060
0954 3308 4674 6349 7768 9115
1486 3400 4717 6395 8165 9119
1501 3596 4828 6428 8390 9275
1574 3611 4930 6505 8395 9308
1637 3632 5200 6710 8525 9342
1748 3676 5356 6754 8539 9363
1895 3743 5490 6791 8573 9819
2124 3769 5526 6808 8664 9967
2129 3940 5560 6919 8751
2204 4027 5634 7020 8757

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 431995
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
05306 10275 13316 30771 45734
47257 58462 87377 89169 97999
4th Prize Rs.200/-
0011 2311 4669 6115 6558
7220 7419 7595 7926 8800
5th Prize Rs.100/-
0467 2230 2544 3004 3829
6800 6897 7140 7581 8402
6th Prize Rs.50/-
0026 2113 3872 5679 6887 8469
0364 2122 3907 5812 6976 8520
0633 2217 3943 5915 7063 8572
0679 2349 4042 6049 7157 8885
0835 2399 4218 6065 7214 9002
0884 2441 4231 6124 7415 9014
0889 2582 4433 6173 7514 9262
0984 2809 4511 6219 7525 9284
1124 2831 4553 6237 7596 9423
1148 2853 4846 6271 7658 9599
1245 3078 4855 6273 7750 9700
1387 3300 4878 6300 7819 9897
1558 3482 4923 6423 7821 9900
1783 3780 5179 6454 7838 9924
1822 3817 5532 6610 8017 9947
2063 3819 5557 6704 8280
2074 3832 5660 6844 8364

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 337303
2nd Prize Rs.7000/- 29162
3rd Prize Rs.3500/-
05958 23648 26809 27511 56127
66400 76711 87786 89078 99261
4th Prize Rs.200/-
0270 0872 1229 1261 1304
1367 2174 5996 7444 8224
5th Prize Rs.100/-
0882 2833 3166 4575 5509
5644 6381 6494 9278 9488
6th Prize Rs.50/-
0138 2986 4185 5833 7837 8899
0267 3112 4269 5919 7915 8929
0328 3123 4270 5947 7921 9065
0575 3330 4316 6285 7958 9111
0597 3347 4360 6404 7989 9166
0675 3368 4649 6491 8065 9209
0890 3392 4665 6544 8154 9303
1182 3407 4689 6547 8248 9362
1649 3409 4694 6684 8256 9373
1849 3603 4800 6806 8281 9502
1876 3675 4906 7118 8288 9677
2336 3684 4933 7140 8320 9698
2552 3754 5036 7246 8361 9870
2562 3927 5594 7264 8714 9887
2722 3999 5629 7434 8760 9899
2896 4065 5675 7473 8811
2945 4083 5811 7626 8850

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 912839
2nd Prize Rs.7000/- 36977
3rd Prize Rs.3500/-
00693 04220 05651 15474 25051
71164 83791 84805 87437 94182
4th Prize Rs.200/-
0007 0397 0614 0902 1422
3491 7258 8006 8125 8986
5th Prize Rs.100/-
2706 3162 3189 4797 4853
5871 6022 7929 8702 9838
6th Prize Rs.50/-
0453 2161 4514 5795 7356 9079
0496 2181 4517 5845 7376 9133
0855 2217 4577 5914 7393 9135
1214 2257 4641 6003 7531 9164
1290 2278 4762 6414 7634 9167
1311 2354 4815 6450 7650 9251
1316 2415 4834 6461 7688 9418
1695 2940 4865 6548 7746 9473
1745 2996 4928 6584 7960 9475
1786 3004 5127 6657 8194 9480
1886 3168 5161 6743 8245 9541
1906 3422 5181 6999 8271 9600
1946 3443 5243 7069 8326 9667
2050 3802 5302 7072 8811 9723
2105 3862 5324 7193 8818 9943
2135 4008 5362 7266 8893
2137 4219 5672 7337 8895

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 695451
2nd Prize Rs.7000/- 68708
3rd Prize Rs.3500/-
06523 30339 36556 38814 51619
54628 60304 68302 72563 85912
4th Prize Rs.200/-
0621 1428 2307 2605 3234
3334 3455 5276 9530 9598
5th Prize Rs.100/-
0989 1534 2528 4332 6609
7703 7873 8454 9148 9349
6th Prize Rs.50/-
0075 1754 2938 4661 6263 8059
0151 1861 2999 4842 6271 8183
0345 1918 3075 4902 6320 8230
0517 1929 3156 4962 6422 8235
0538 1951 3273 5027 6442 8314
0570 1957 3480 5242 6634 8349
0826 2012 3572 5269 6849 8373
0930 2301 3582 5446 7094 8518
0964 2405 3705 5489 7184 8674
0985 2433 3747 5665 7244 8822
1015 2457 3867 5871 7273 8963
1023 2476 3965 5919 7552 9124
1028 2602 4106 5965 7731 9146
1258 2603 4210 6022 7759 9451
1477 2682 4267 6034 7983 9609
1630 2776 4285 6153 8033
1685 2877 4461 6240 8034

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 913137
2nd Prize Rs.7000/- 21557
3rd Prize Rs.3500/-
06569 14802 17622 51952 53929
55720 70406 79000 80757 88466
4th Prize Rs.200/-
0443 0657 1477 3086 3955
4190 4740 8731 8921 9231
5th Prize Rs.100/-
1715 2244 4120 4360 6118
6566 7465 7664 8184 8438
6th Prize Rs.50/-
0061 2139 3610 5701 7342 8557
0275 2234 3938 5854 7343 8634
0444 2257 3960 6076 7395 8652
0608 2279 4057 6215 7446 8776
0619 2388 4521 6312 7470 8930
0621 2681 4557 6321 7546 9067
0684 2796 4953 6330 7638 9094
0691 2800 5000 6360 7651 9166
0782 2874 5029 6380 7712 9276
0871 3048 5232 6398 7755 9342
0983 3183 5256 6405 7949 9419
1008 3192 5263 6661 8024 9483
1024 3264 5301 6677 8079 9522
1254 3400 5434 6737 8230 9533
1497 3411 5451 7133 8329 9751
1529 3515 5595 7225 8430
2100 3534 5682 7274 8453

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 792201
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
12446 19721 25750 30906 30972
35614 79590 79995 84189 87690
4th Prize Rs.200/-
1815 2525 3382 3391 3785
5870 7096 7418 8268 9515
5th Prize Rs.100/-
0118 0913 1987 2110 4250
4625 6283 8517 8740 8993
6th Prize Rs.50/-
0004 1462 3355 5502 7563 9123
0030 1598 3693 5509 7642 9218
0189 1943 3814 5563 7777 9274
0206 1964 3928 5594 7882 9294
0282 2002 3989 5713 7935 9311
0378 2131 4238 6036 8008 9392
0477 2229 4299 6235 8042 9487
0540 2475 4341 6352 8068 9525
0558 2481 4361 6429 8130 9527
0593 2527 4757 6457 8252 9670
0982 2562 4831 6518 8845 9707
1228 2807 4873 6654 8921 9803
1248 2819 5123 6713 8977 9877
1287 2950 5185 6725 9009 9956
1321 2994 5237 6864 9026 9973
1458 3150 5363 7415 9028
1459 3185 5381 7458 9059

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 644293
2nd Prize Rs.7000/- 16651
3rd Prize Rs.3500/-
10060 35730 37015 50265 55985
62888 75600 76957 79463 95899
4th Prize Rs.200/-
1413 2478 4628 5889 6410
6725 7828 9307 9479 9514
5th Prize Rs.100/-
0522 1875 3217 4096 5220
5420 7282 7364 8619 8659
6th Prize Rs.50/-
0002 1897 3383 4974 7124 9003
0138 1976 3673 5003 7238 9042
0357 1990 3697 5225 7261 9063
0540 2021 3710 5302 7293 9175
0742 2259 3725 5303 7414 9306
0774 2348 3740 5328 7575 9313
0851 2362 3787 5355 7609 9318
0896 2476 3908 5374 7633 9394
1016 2508 4063 5421 7641 9448
1336 2547 4110 5669 7818 9471
1487 2569 4240 6104 7965 9511
1605 2579 4550 6172 8256 9719
1633 2899 4606 6291 8353 9728
1664 3072 4615 6297 8483 9789
1772 3344 4747 6490 8613 9794
1876 3375 4775 6824 8924
1877 3382 4903 6858 8968

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 93351
3rd Prize Rs.3500/-
05040 21424 31221 41691 43994
74041 82012 88269 94123 98383
4th Prize Rs.200/-
0972 1663 1867 2162 3908
5245 5438 7330 7828 8256
5th Prize Rs.100/-
0384 0860 1998 2843 4889
5941 6058 7251 7375 7570
6th Prize Rs.50/-
0017 1545 3564 5011 6833 8650
0055 1914 3690 5024 7126 8674
0178 2045 3750 5158 7161 8691
0202 2262 3782 5368 7235 8695
0211 2514 3801 5385 7356 8817
0340 2521 3917 5474 7571 9108
0442 2672 4030 5661 7631 9182
0482 2709 4079 5731 7826 9461
0492 2712 4205 5743 7847 9499
0505 2738 4295 5788 8010 9512
0523 2771 4310 6087 8246 9596
0815 2836 4436 6142 8425 9784
1069 2868 4469 6227 8468 9800
1178 3126 4488 6341 8517 9893
1347 3166 4782 6353 8546 9968
1388 3188 4963 6380 8555
1508 3416 4984 6390 8617

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 237580
2nd Prize Rs.7000/- 72309
3rd Prize Rs.3500/-
15354 15763 26949 37910 48434
59346 61197 72994 83763 94464
4th Prize Rs.200/-
1821 2108 2373 3267 4091
4952 5355 7141 7402 8480
5th Prize Rs.100/-
0546 1300 3015 3835 3902
4599 5198 7029 8093 9886
6th Prize Rs.50/-
0036 1476 2695 4285 6718 8111
0181 1487 2739 4478 6823 8318
0195 1523 2798 4596 6859 8390
0226 1539 3006 4820 6930 8506
0256 1779 3022 4865 6969 8611
0313 1793 3304 4880 7284 8684
0339 1865 3325 5154 7411 8717
0383 1944 3371 5318 7472 8861
0589 1969 3413 5339 7691 8864
0645 2085 3427 5604 7723 9193
0650 2216 3437 5865 7786 9235
0693 2344 3508 6118 7909 9406
0963 2374 3510 6285 7953 9736
0980 2410 3514 6326 7972 9760
1179 2420 3988 6330 8002 9903
1186 2489 3990 6343 8030
1390 2545 4063 6357 8051

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 469622
2nd Prize Rs.7000/- 36228
3rd Prize Rs.3500/-
14752 25528 36801 47302 58169
69411 71542 82450 93416 93861
4th Prize Rs.200/-
1075 1851 2127 3712 6337
6644 7044 8584 9090 9749
5th Prize Rs.100/-
0498 2932 3048 5849 6628
7629 8324 9069 9463 9802
6th Prize Rs.50/-
0060 2306 3772 4678 6646 8516
0100 2344 3785 4892 6941 8620
0211 2352 3899 4930 7003 8677
0454 2622 3905 4985 7196 8839
0500 2763 3910 5038 7211 8857
0642 2983 3982 5675 7801 8867
0681 2996 4043 5823 7807 8942
1022 3017 4073 5856 7846 9165
1028 3040 4138 5886 7938 9228
1058 3086 4216 5973 8000 9363
1462 3136 4241 5979 8034 9672
1538 3159 4317 6004 8292 9680
1664 3174 4320 6059 8317 9739
1788 3282 4491 6079 8339 9744
1802 3345 4539 6151 8390 9762
2137 3487 4632 6409 8455
2266 3504 4637 6425 8469

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 12 వెల: 6.50

సిద్దరామయ్య విచారణకు ఆమోదించిన హైకోర్టు 5లో

శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య

## ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం
### ఎంబీబీఎస్ ప్రవేశ నిబంధనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎంబీబీఎస్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల ప్రవేశాల్లో భాగంగా పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ఆర్ఐ అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్, హరియాణా హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోనికి తీసుకుంటామని మీరు చెప్పున్నారు. ఆసలు అదేంటి ఇదంతా ఆదాయం పొందే వ్యూహం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్థివాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇంది పూర్తిగా మోసం, మీరు చెప్పున్న అభ్యర్థితో పోల్చుకుంటే మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులంతా భారతీయులే. కానీ, వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## నామినేటెడ్ తాయిలాలు!
### పలువురికి కీలక పదవులు

ఆర్టీసీ బోర్డు ఛైర్మన్‌గా టీడీపి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ,

బిజెపినేత లంక దినకరణ్‌కు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్

జనసేనకు చెందిన తోట మెహర్ సీతారామ సుధీర్‌కు పౌరసరఫరాలశాఖ ఛైర్మన్

ఏపీ టిడ్కో ఛైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నమాట నిలబెట్టుకున్నారు. ఇటీవల ప్రకటించినట్లుగానే ఆయన ఎన్‌డీఏ మిత్ర పక్ష కూటమిలోని కూటమి పక్ష పార్టీలో కీలకంగా వ్యవహరించిన వారికి, పలువురు కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు, ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించింది, ఈ నియామకాల్లో టీడీపీ, జనసేన, భారతీయ జనతాపార్టీ నేతలకు ప్రాధాన్యం కల్పించారు. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించిందిను ప్రభుత్వం నియమించింది. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పిం చారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించింది. వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, >>2

## ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

పౌరసేవలు సులభతరం, పాలనలో వేగం

విపత్తులవేళ 'రియల్‌టైం గవర్నెన్స్' ద్వారా సమర్థపాలన

వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించేయత్నం

100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్టు రూపొందించి అమలు చేశాం: సిఎం చంద్రబాబు


మంగళవానం రియల్ టైం గవర్నెన్స్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

### రియల్‌టైం గవర్నన్స్ కేంద్రాన్ని సందర్శించిన సిఎం

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలన వేగవంతంగా చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పూర్తి స్థాయి సేవలను అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం తప్పిదాలను సరిదిద్దుకుంటూ ముందడుగులు వేస్తోందన్నారు. అత్యంత శక్తివంతంగా వరదలను తట్టుకుని, విజయవాడను ముంపునుంచి సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సద్వినియోగం చేస్తోందన్నారు సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ఉన్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టింది. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తరువాత తొలి సారి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించారు. ప్రస్తుతం ఈ కేంద్ర పనితీరును సమీక్షించారు. అనంతరం కంట్రోల్ కేంద్రంలో సమావేశం అయ్యారు. ఆర్టీజీ ద్వారా పౌరసేవలను సులభతరం చేయడం పాలనలో వేగం పెంచడంపై అధికారులతో చర్చించారు. సీఎం మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన మాస్టర్ డాటాను ఆర్టీజీ కేంద్రంగా అన్ని శాఖలు ఉపయోగించుకునిసత్వర సేవలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలి. ఆదార్, వాక్సినేషన్ డాటా, స్కూల్ అడ్మిషన్ , రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికేట్, ఇతర సర్టిఫికెట్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిగ్ గా అందేలా పాలసీలు రూపొందించి అమలు చేయాలి. పారిశుద్యం ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు పంట కాలువల నిర్వహణ అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు డిజాస్టర్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ఎలా పనిచెయ్యవచ్చో అనే అంశంలో ప్రణాళిక సిద్దం చేయాలి అని ముఖ్యమంత్రి సూచించారు. సీసీ టీవీ కెమేరాలు డ్రోన్లు వంటివాటిద్వారా డాటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత రియల్ టైంలో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రియల్ టైం గవర్నెన్ ద్వారా పౌర సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేసి అమలు చేసామన్నారు. సుపరిపాలనకు తొలిరోజు >>2



## 'సిట్'చీఫ్‌గా ఐజి సర్వశ్రేష్ఠ
### తిరుమల లడ్డూ కల్తీ వివాదం

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిని ప్రభుత్వ నియమించింది. ఈ సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరి కొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారు.



## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నుంచి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయిన బిసి నాయకుడు ఆర్.కృష్ణయ్య ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆయన తన రాజీ నామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేసారు. కృష్ణయ్య >>2

## నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నలుగురు ఐఎఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్‌కు పబ్లిక్ >>2

## త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

శ్రీవారి నైవేద్యప్రసాదాలు స్వచ్ఛంగా ఉండాలి

పవిత్రమైన ఆలోచనలతో అంతామంచి జరగాలని వేడుకున్నా

తిరుమలలో మంత్రి రామ నారాయణ రెడ్డి


మంగళవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జ్ఞాపికను అందచేస్తున్న టిటిడి అధికారులు

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానంతో బాటు రాష్ట్రంలోని 27వేల దేవాలయాలకు పాలకమండళ్ళు నియమిస్తామని రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. తిరు మల లడ్డూపవిత్రత కాపాడుతూ నాణ్యతను పెంచేలా అధికారులు చూస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తగిన విధంగా స్పందించారన్నారు. కలియుగప్రత్యక్ష దైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే నైవేద్యప్రసాదాలతోబాటు పవిత్రమైన లడ్డూలు స్వచ్ఛతగా ఉండాలని మంత్రి రామనారాయణరెడ్డి ఉద్ఘా టించారు. ఆలయంలోపల స్వామివారికి సమర్పించే నైవేద్య అన్నప్రసాదాలు, భక్తులకు అందించే ప్రసాదాలు కూడా నాణ్యతతో శుచిగా ఉండాలని సూచించారు. తిరుమల ఆలయంలో ఏ ఒక్కటి తేడా ఉన్నా ఇకపై సహించేదిలేదని ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించారని మంత్రి తెలిపారు. ఇప్పటికే స్వామివారి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వినియోగంపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, టిటిడి నుండి సమాచారం తీసుకుని చర్యలు తీసుకుంటుందన్నారు. లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగంపై ముఖ్యమంత్రి "సిట్"ఏర్పాటు చేశారని, అది అమలులోకి రాగానే పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎక్కడ ఏమి జరింగదని, గత టిటిడి ధర్మకర్తలమండళ్ళ పనితీరుపై విచారణ ఉంటుందన్నారు. తిరుమలలో దేవదేవునికి జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు, సౌకర్యాలపై టిటిడి అధికారులతో సమీక్షించానన్నారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా వేగవంతం చేయాలని సూచించానన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, హిందువులు ప్రతి నిత్యం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధించి స్వామివారి ఆశీస్సులకోసం వస్తుంటారన్నారు. రానున్న అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు జరగనున్న తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించానన్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికీ సౌభాగ్యాలను కలగజేయాలని, స్వామివారి దీవెనలు ఉండాలని కోరానన్నారు. స్వామివారిపై ప్రగాఢ విశ్వాసంతో మంగళవారం తిరుమలకు చేరుకుని బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్షించి, స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. >>2

## 'అనంత' జిల్లాలో రథం దగ్ధం
### సమగ్ర దర్యాప్తునకు సిఎం ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో రథం దగ్ధం ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కనేకల్ మండలం హనకనహల్‌లో అర్ధరాత్రి ఆలయ రథం దగ్ధమైంది. ఈ ఘటనను చంద్రబాబు ఖండించారు. అధికారులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేయాలని కలెక్టర్ ఎస్పీని కోరారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలన్నారు.

## 3రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం కారణంగా మరో మూడు రోజుల్లో ఏపీలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోని రాయలసీమ , కోస్తా ఆంధ్రాప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వైజాగ్ , శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో కూడా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇదేగనక జరిగితే రాగల మూడు రోజుల్లో అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఏపీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబరు 25 నుంచిర ర27 వరకు కోస్తాంధ్రా, వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లోసాయంత్రం వేళల్లో, అర్ధరాత్రి , తెల్లవారు జాముల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ అల్పపీడన ప్రభావంతో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిస్తోంది.

## అక్టోబరు 3 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెట్ పరీక్షలకు రంగం సిద్దమైంది. అక్టోబరు 3 నుంచి 21 వరకు రాష్ట్రంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో అక్టోబరు 11,12 తేదీల్లో మినహా మిగతా తేదీల్లో టెట్ పరీక్షలు ఉంటాయని వెల్లడించింది. టెట్ పరీక్షకు 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. సెప్టెంబరు 22 నుంచి టెట్ అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది. ఎస్ఇఏపి.జీఓవి.ఇన్ వెబ్ పోర్టల్ లో టెట్ హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. నిన్నటినుంచి ఇవాల్టివరకు 284309 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించింది. వివరాలకు 93988 10958, 62817 04160, 81219 47387నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది.


మంగళవారం దుర్గమ్మ ఆలయం వద్ద మెట్లను శుద్ధి చేస్తున్న డి.సిఎం పవన్‌కళ్యాణ్

## దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్
### ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా మెట్ల పూజ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపైకి నడక మార్గంలో వెళ్ళే మెట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం శుద్ధి చేశారు. తిరుమల ఆలయంలో జరిగిన లడ్డూ కల్తీ ఘటనకు స్పందనగా ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా 3వ రోజున దుర్గమ్మ ఆలయ మెట్లను కడిగారు. అనంతరం మెట్లకు పసుపు రాసి కుంకుమబొట్లు పెడుతూ >>2

## హైందవం పట్ల ఇంత అపచారమా?
### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం

సనాతన ధర్మరక్షణ కోసం తుదిదాకా పోరాడుతా

క్షమాపణలు చెప్పిన కార్తి

తన కామెంట్ సరిగా చదవాలన్న ప్రకాష్‌రాజ్

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ ధర్మం పట్ల అపచారం చేయడమే కాకుండా అమానవీయంగా మాట్లాడటం సరికాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం వ్యాఖ్యానించారు. మంగళశారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందని మేము మాట్లాడితే హైకోర్టు ఏజీపీగా పని చేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదం ఎక్కిన మాట్లాడుతున్నారు. పంది కొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని దాన్ని సాధారణ నెయ్యిలో ఎలా కలుపుతారు అంటూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చాలా అవహేళన చేసి మాట్లాడుతున్నారు. ఆయన కూడా హిందువే. హిందూ ధర్మం పాటించే ప్రజలు ఎంత పవిత్రంగా భావించే లడ్డుకి అపచారం జరిగితే సాటి హిందువుగా ఇలాంటి మాటలు మాట్లా డడం దారుణం, భక్తుల మనోభావాలను మరింత దెబ్బ కొట్టేలా ఈ మాటలు ఉన్నాయి. సినీ నటుడు ప్రకాష్ రాజ్ నాకు మంచి మిత్రుడు ఆయనపై ఎనలేని గౌరవం >>2

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు. శ్రమించే వారున్నచోటే సంపద ఉంటుంది.

-గోథే

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

చేయబోయే పని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడంనైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం.మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో తెలియందికాదు. కానీ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మత్తు సామ్రాజ్యం విస్తరిస్తుంది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిపోయిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు.మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్దమార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభైలక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలోనే న్యాయస్థానాల ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారు కోట్లమందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మంది గంజాయి తాగుతున్నారని మరో రెండు కోట్ల అరవైలక్షల మందికి పైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని వెలుగుచూసింది. మారుతున్న జీవన విధానం,అధికమొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బులు చివరకు విద్యాలయాలు, నగర శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈదుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు.పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. జైళ్లకు వెళ్లినవారు తిరిగివచ్చి మళ్లీమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. కేసులను సమర్థవంతంగా దర్యాప్తుచేసి తిరుగులేని సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేకపోతున్నారు. కేసులను నమోదు చేసే సమయంలో ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులో అధికారులకు ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందును నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తు మందుల నేరాల్లో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు.ఫిలిప్పీన్స్‌లోనైతే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైనవారిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధించేందుకుయేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు.మొత్తం మీద ఈ మాదక ద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఈ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావడంతో బయటపడిన సందర్భాలెన్నో ఉన్నాయి. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతా ఇంతాకాదు. కోట్లాదిమంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. దీనికి తోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ మొత్తాన్నిచంపిన పిదప మత్తు దిగిన తర్వాత చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మరొక యువకుడు మాదకద్రవ్యాల మత్తులో కన్నతండ్రినే కిరాతకంగా నరికిచంపాడు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్ పార్టీల్లో అధికశాతం యువతీయువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంతో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదో రకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ,వ్యాపారంలో కానీ పట్టుబడితేజీవిత కాలం జైళ్లలోనే మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. జాతి భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

అనుభవమనేది మనకున్న ఒకే ఒక్క గురువు. మనం జీవితాంతం ఎన్నో విషయాల గూర్చి మాట్లాడవచ్చు. కానీ ఒక సత్యమైన విషయాన్ని అనుభవించేంతవరకు అది అర్థం కాదు.



స్వామి వివేకానంద

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# హైడ్రా సమన్యాయం సాధిస్తుందా?

**సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే, కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయో తెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతయినా ఊరట లభిస్తుంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

సక్రమంగా అక్రమార్కుల భరతం పడుతూ,చెరువులను పునరుద్ధరించడం, కుంటలు, నాళాలను సరి చేయడం అత్యంత కీలకమైనది.కానీ అక్రమ నిర్మాణాల తొలగింపులో సమతుల్యత లోపించి పేద ప్రజలపైన ఉక్కుపాదం మోపినట్లుగా కొన్ని ఘటనలు కనిపిస్తుండటం బాధాకరం.గతకొన్ని రోజుల క్రితం దుర్గంచెరువు పరిసర ప్రాంతాలలో ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లు ఉన్నాయని మార్కింగ్ చేసిన తర్వాత నెలరోజుల సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఒకరోజు మాత్రం సమయం ఇవ్వడం,మరికొన్ని ప్రాంతాలలో ఆక్షణమే చెప్పినేరుగా కూల్చివేతలు చేయడం వివక్షతకు నిదర్శనంగా కనపడుతుంది. దుర్గం చెరువు ప్రాంతంలో ముఖ్యమంత్రి సోదరుడు నివాసాన్ని కూడా హైడ్రా అధికారులు మార్కింగ్ చేయడం తర్వాత ఆయా ప్రాంతాల ప్రతినిధులు కోర్టును సంప్రదించడంతో నేడు కోర్టు స్టేకూడా విధించడం గమనించవచ్చు. గృహాలు కూల్చివేస్తున్న సందర్భంలో వాటిలో ఉన్న యంత్రాలు, కుటుంబ సామాగ్రిని తీసుకోవడానికి సైతం కనీస సమయాన్ని ఇవ్వకుండా కూల్చివేయడంతో ఆ కుటుంబాలన్నీ మానసికంగా ఎంతో వేదన చెందుతున్నాయి. ఆనాడు ప్రభుత్వ పెద్దలు, అధికారులతో అనుమతులను ఇచ్చి, సంవత్సరాలు కొనసాగించి,నేడు ఆగమేఘాల మీదకూల్చివేస్తుండటంతో ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడిపోయి ఆందోళన చెందుతున్నారు. హైడ్రా ఎఫ్టిఎల్, చెరువుల పరిధిలో వివరిస్తూ వెబ్‌సైట్లో పేర్కొనప్పటికీ నేటికీ ఆయా భూములలో అమ్మకాలు కొనుగోలు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ శాఖ ఎటువంటి పరిమితులు విధించకపోవడంతో కొంతమంది అమాయకులు ఆ బారిన కూడా పడుతున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిషేధంలేకుండా ఉండటంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులో నేడు కూడా వాటిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సామాన్యులు కొంత మందితమకు తెలియకుండానే ఇలాంటి ఆస్తులు కొనుక్కున్న అతి కొద్ది రోజుల్లోనే హైడ్రా వచ్చి కూల్చివేతలు చేస్తుండటం కూడా ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న సర్వే నెంబర్లు ప్రకారం ఆ నివాసాలు అన్నింటిని రిజిస్ట్రేషన్లు తక్షణం నిలిపివేయాలి. అంతేకాకుండా ప్రతి రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆయా సర్వేనెంబర్లు ఆస్తుల వివరాలను కూడా తెలియచేసినట్లయితే, మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుంది.ఇలా కొన్ని సంవత్సరాల క్రితం అమ్ముకున్నటువంటి బిల్డర్లు,భూయజమానుల నుంచి కూడా ఎంతో కొంత నష్టపరిహారాన్ని బాధితులకు అందించే విధంగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతేకాకుండా ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లలో లీజుకు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడిపెట్టి నిర్మాణం చేసుకున్న వారికి కూడా కనీస సమయాన్నిఇచ్చి, లీజు రుసుము ఆయా కిరాయిదారులకు వచ్చే విధంగాను, నష్టపోయిన ఆస్తికి కొంత పరిహారాన్ని సైతం వారికి అందించినట్లయితే అమాయకులపైన భారం కాస్త తగ్గుతుంది. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లో అన్ని రకాల అనుమతులు తీసుకొని గృహాలు నిర్మించుకున్న కుటుంబాలు లక్షల రూపాయలు రిజిస్ట్రేషన్‌ల రూపంలో ప్రభుత్వానికి కట్టడం జరిగింది.ఈ రోజు అవినీతికి పాల్పడి అడ్డదారుల్లో అనుమతులు ఇచ్చిన అధికారులు నష్టపోతుంది లేదు, అదే విధంగా బిల్డర్లు కట్టి అధిక లాభాలు పొందివారు నష్టపోవడం లేదు. రిజిస్ట్రేషన్‌ల రూపంలో ఆదాయాన్ని పొందిన ప్రభుత్వం నష్టపోవడం లేదు.బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు పోటీపడి మరీ లోన్లు ఇచ్చి, నేడు చెరువుల పరిరక్షణ పేరుతో ఆ నష్టంమొత్తం సామాన్య ప్రజలకు అంటగట్టారు. ఇన్ని వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్టు సంవత్స



రాలుగా కళ్లుమూసుకొని, నేడు నష్టాన్ని మాత్రం కేవలం సామాన్య సగటు కుటుంబాలు మాత్రమే భరించాలనడం ఎంతవరకు న్యాయం? కొంతమంది నిరాశ్రయులకు డబుల్ బెడ్ రూమ్‌లకు ప్రాధాన్యత ఇస్తామని చెపుతున్నప్పటికీ అది ఏనాటికీ వస్తుంది. ఆ గృహాలకు ఎవరు ఎవరు అర్హులు? ఆ అర్హులను ఏ ప్రాతిపదికన గుర్తించి వారికి కేటాయిస్తారు అనే విషయంలో స్పష్టత లేక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఒక నిర్దిష్టమైన ఆలోచన కానీ, ప్రణాళిక కానీ లేకపోవడం, పేదవాడి గుండెను మరింత ఇబ్బంది పెడుతుంది. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయి వాటిలో కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నట్లయితే వాటిని కూల్చివేయం అనే ప్రకటన చేయడం జరిగింది. దీనితో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేసి, ఆ ఇంట్లోకి ప్రవేశిస్తున్నవారు కొంత మంది అయితే, మరికొంత మందిగృహ నిర్మాణం పూర్తికాకపోయినా వాటిల్లో వెళ్లి నివాసం కొనసాగిస్తున్నారు. కాబట్టి ఇప్పటికే నిర్మాణం పూర్తయి నివాసం ఉంటున్న కుటుంబాలు ఎంత కాలంనుంచి వాటిలో నివసిస్తే ఈ పరిధిలోకి వస్తారో ఇలాంటి అంశాలపైన కూడా స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటివారికి రేపటి భవిష్యత్తులో ఈ నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని పూర్తిస్థాయిలో స్పష్టమైన హామీని హైడ్రా ఇవ్వగలుగుతుందా? అంతేకాదు ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన గృహాలను కూల్చివేయకపోతే నాళాలు, చెరువులు బఫర్ జోన్లను ఏ విధంగా కాపాడుతారో కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్ని రకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయోతెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకులేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతనైనా ఊరట లభిస్తుంది. నగరాలలో అభివృద్ధి కేంద్రీకృతమై జనవాస కేంద్రాలు అత్యధికంగా ఉన్నచోట చెరువులను, నాళాలను ఏవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వాటి వైశల్యాలను తగ్గించి, ప్రత్యామ్నాయంగా పట్టణాలకుశివారు ప్రాంతాలలో అవసరమైనటువంటి చెరువులు కుంటలను అభివృద్ధి చేసే ప్రణాళికలను కూడా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎన్నో సంవత్సరాలు కొంత మంది కొన్ని తరాలు కూడబెట్టిన సంపాదనతో ఏర్పరుచుకున్న ఆ చిన్న గృహాన్ని నేడుకూల్చివేస్తుంటే గుండెలు పగిలేలా రోధిస్తున్న కుటుంబాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఆల్రెడీ నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయనప్పుడు కేవలం నిర్మాణంలో ఉన్న వాటిని లేదా ఖాళీ స్థలాల్లో కొత్త అనుమతులు ఇవ్వకపోవడం ద్వారా చెరువులను ఎలా కాపాడగలుగుతున్నాం అనే విషయంపైన స్పష్టత రావాల్సి ఉంది. అంటే ప్రభుత్వం ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న ఖాళీస్థలాలు, నిర్మాణంలో ఉన్న బిల్డింగులను కూల్చివేసి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అవసరాలకు ఆ ఖాళీస్థలాన్ని వాడుకుంటుందా లేకుంటే ఏ విధంగా అది చెరువుల పరిరక్షణకు ఉపయోగపడుతుందో కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉంది. కాబట్టి హైడ్రా వేగంగా అక్రమ నిర్మాణం కూల్చివేసి చక్కదిద్దాల్సినంత అత్యవసర పరిస్థితులు నేడు లేవు. కాబట్టి ఆ ఇంటి యజమానులకు కనీస సమయాన్ని ఇస్తూ వారికి తగినట్టుగా నష్టపరిహారాన్ని అందిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లయితే ఈ కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. అదే విధంగా ఈ రాష్ట్రాన్ని కూడా వరద ముప్పు ప్రాంతాల నుంచి కాపాడుతూ భూగర్భజలాలను పెంచి, రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధికి పెద్దపీట వేసిన వారు అవుతారు. కాబట్టి ప్రభుత్వం దీనిపైన మరింత లోతైన అధ్యయనాన్ని వీలైనంత త్వరగా చేసి ఈ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లవలసిన అవసరం ఉన్నది. ●

# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

డి.జె.మోహన రావు

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయసు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024 ప్రకారం దేశ జనాభాలో 55.6శాతం (79 కోట్లు) ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సుకంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7శాతం, స్టన్టింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలున్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలలో పోషకాహార లోపం 18.7శాతం ఉంది.దేశ జనాభాలోసరైన ఆహారం లభ్యంకాక, 16.6శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38 శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని గ్లోబల్ ఫుడ్‌పాలసీ రిపోర్టు2024 తెలిపింది. గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111వ స్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమేకాక మరణించే అవకాశాలు ఎక్కువ. యుక్త వయస్సులో పోషకాహారలోపం వల్ల ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది.రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతం చేస్తారు.పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలుశక్తి తక్కువగా ఉండటం వల్ల సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైనఅవగాహన లేక పోషకాహారలోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు, మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. జాతీయ ఆరోగ్య విధానం 2025నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2 శాతం నుండి 2.5 శాతానికి పెంచాలని చేసిన సిఫార్సును అమలు చేయాలి. పోషకాహారం, ఆహార భద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగిఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌర సరఫరాల దుకాణాల ద్వారా సబ్సిడీతో అందివ్వాలి. ●

# ప్రజావాక్కు



## జగన్ వ్యాఖ్యలు సబబుకాదు!

**తిరుపతి** లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడిన వైనం ల్యాబ్ పరీక్షలద్వారా ధృవపడింది.దానిపైప్రభుత్వం విచారణకు ఆదేశించడం,ఆరోపణలు,ప్రత్యారోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పులివెందుల శాసన సభ్యులు వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయం కోసం ముఖ్యమంత్రి దేవుడినివాడుకుంటున్నారనిఆరోపణ చేయడంసరికాదు. వాస్తవానికి గతంలో వైకాపానే తిరుమలలో దేవుని పింక్ డైమండ్ చంద్రబాబు దొంగిలించడానికి ఓ నిరాధార ఆరోపణలు చేశారు. అయిదేళ్లు అధికారంలో ఉండి ఆ ఆరోపణ నిజం నిగ్గు తేల్చలేకపోయారు. మరి దేవుని రాజకీయం కోసం వాడుకుంది జగన్‌మోహన్ రెడ్డే కదా!తన బాబాయ్ వివేకానందరెడ్డి హత్యపై చంద్రబాబుపై నిరాధార ఆరోపణలు చేశారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు,వ్యర్థప్రేలాపనలతో ప్రజల్లో మరింత చులకన కావడం తప్ప జగన్ మోహన్ రెడ్డి సాధించేది శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## రైల్వే మార్గాలను విస్తరించాలి

**రైలుమార్గాలు** మరింత ఎక్కువగా విస్తరించవలసిన అవసరం, అవశ్యకతను కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించాలి. చాలా మార్గాల గుండా రైలులైన్ వేయాలని సర్వేలు చేసినప్పటికి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావడం లేదు. సామాన్యుడికి రైలుప్రయాణం ఒక కలగానే ఉండిపోతుంది. కొన్ని మార్గాల గుండా రైల్వేలైన్ వస్తుందని సంవత్సరాల నుంచి వింటున్నా, వాటి పనులలో మాత్రం ఎలాంటి పురోగతి లేకపోవడంబాధాకరం.ఇప్పటికైనారైల్వేమంత్రిత్వ శాఖ, తమ శాఖ పరిధిలో ఉన్న డిమాండ్‌లను సమీక్షించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రణాళికలు రూపొందించాలి

**విపత్కర** పరిస్థితులు దాపురించడానికి, పర్యావరణ కాలుష్యంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధాన కారణం. పట్టణాలు,నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పుడే భావితరాలకు సహజ వనరులు అందించే అవకాశంఉంది. ఈ దిశగా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలు రూపొందించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఇండియా గోల్డెన్ హిస్టరీ

**చదరంగానికి** పుట్టినిల్లు భారత్. విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి వంటి ఛాంపియన్లు దేశానికి ఎన్నో టైటిల్స్ అందించారు. కానీ చెస్ ఒలింపియాడ్‌లో పసిడి కాంతులు మనదేశ ఖాతాలో ఇప్పటివరకు లేవు. కానీ ఆ ముచ్చట ఇప్పుడు తీరింది. బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషులు, మహిళలు జట్లు స్వర్ణాలు గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించాయి. 190 దేశాలు పోటీపడ్డ చెస్ ఒలంపియాడ్‌లో మన క్రీడాకారులు అపజయమే లేకుండా టైటిల్ గెలవడం విశేషం. ఈ విజయంలో తెలుగు క్రీడాకారులు పెంటేల హరికృష్ణ, ద్రోణవల్లి హారిక, అర్జున్ ఇరిగేసి కీలక పాత్ర పోషించడం మనకు మరింత గర్వకారణం. ఈ విజయం చెస్ క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## గ్రంథాలయాలకు సొంత భవనాలు!

**నేడు** రాష్ట్రంలోని అనేక శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. ఇరుకైన అద్దె రూముల్లో సరైన వసతులు లేకుండానే ప్రభుత్వ గ్రంథాలయాలను కొనసాగిస్తున్నారు. ఆ భవనాలు మరీ చిన్నవిగా ఉండటంతోపాటు శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. దిన, వార, మాస పత్రికలు ఎన్నివస్తున్నాయి.ఎన్ని రావడంలేదు.ఎవరికీ తెలియదు. శాఖా గ్రంథాలయాల నిర్వహణ అగమ్యగోచరంగా ఉంది. శిథిలమవుతున్న పాత పుస్తకాల స్థానంలో కొత్తవి రావటం లేదు. ఇలాంటి దుస్థితులను తొలగించడానికి గ్రంథాలయ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇకనైనా గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మించి, కొత్త ఫర్నీచర్ కొనుగోలు చేసి ఇవ్వాలి. బ్రాంచ్ లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి. పాఠశాలకు అన్ని తెలుగు దినపత్రికలు చదివే భాగ్యం కల్పించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## పేదలకు వరం

**తెలంగాణ** ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. ఇది ఎంతో గొప్ప నిర్ణయం. ముఖ్యంగా పేద బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల ఎంతో మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్య సంరక్షణకు, అన్ని విధాల ప్రభుత్వ పథకాలకు కూడా ఈ డిజిటల్ కార్డు ఉపకరించడం హర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలాచూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

# వడ్డీసహా లెక్క జమ చేయక తప్పదు!



రావులపాటి సీతారాంరావు

తిరుమల లడ్డూ ప్రసాదం వార్త కావటం దేశ ప్రజల దురదృష్టం. నిజానికి ఏ ఒక్క ప్రాంతమూ, ప్రజలూ వేంకటేశ్వర స్వామిని మా దేవుడని 'క్లయిమ్ చేసుకోలేరు! ఆ దేవుడు అందరివాడు.కలియుగ దైవంగా, ప్రతి రోజూ మనకు దర్శనమిచ్చే ప్రత్యక్ష దేవుడిగా కొలవబడే దేవుడిని సొంతం చేసుకోడానికి ఎవరు ప్రయత్నించినా అది అవధులు మించి ప్రవర్తించటమే! చిన్నతనంలో పెద్దగా అవగాహన లేని వయసులో తిరుమల స్వామి దర్శనానికి కుటుంబం అంతా వెళ్లినప్పుడు ఒక అనూహ్య సంఘటన జరిగింది.ఆ కుటుంబంలోని చిన్న పిల్లకు ఏదో ఆపద సంభవించినప్పుడు తల్లి తలనీలాలు (ఆ పిల్లవి) ఇస్తానని మొక్కుకున్నదట! ఆ ప్రస్తావన దేవుడి దర్శనానికి వెళ్తున్నప్పుడు తల్లి తీసుకొని వచ్చింది. దేవుని దర్శనానికి ముందు తల నీలాలు సమర్పించుకొని దర్శనానికి వెళ్దామని భర్తను కోరగానే, ఆయన గయ్యిమని అరిచాడు. 'ఆడపిల్ల జుట్టును ఎవరైనా సమర్పిస్తానని మొక్కుకుంటారా? నేను ఒప్పుకోను! నాకు చెప్పలేదుకూడా. దేవుని దర్శనం చేసుకొని వద్దాం పదండి! తల నీలాలు ఇవ్వడానికి నేను ఒప్పుకోను అని మొండికేయటం, తల్లితో పాటు ఆ కుటుంబంలోని అందరూ ఖిన్నులయ్యారు. అందరూ అదే విషయాన్ని గొడవ గొడవగా చర్చించుకుంటున్నప్పుడు ఏదో తింటూ కూర్చున్న ఆ పిల్ల గబుక్కున స్పృహ తప్పిపడిపోవడంతో కుటుంబంలోని అందరూ ఘొల్లుమన్నారు. తండ్రి బిక్కమొహం వేశాడు. తల్లి 'నాయనా స్వామీ మా తప్పును, అపచారాన్ని మన్నించు! ఈ క్షణమే వచ్చి అమ్మాయి తలనీలాలు సమర్పించుకుంటాం. ఈసారికి మమ్మల్ని క్షమించు అని నానా విధాలా ప్రార్థించడం మొదలు పెట్టింది. ఏడుపు ఆపకుండా! తండ్రి కూడా చెంపలు వాయించుకుంటూ ఏదో తనలో తానే గొణుక్కుంటున్న తరుణంలో ఆ పిల్ల నిద్ర నుంచి లేచినట్లుగా లేచి కూర్చొని ఏమైంది నాకు? అని అడిగింది. అంతే ఆ అమ్మాయిని తీసుకొని కుటుంబం అంతా దేవుని క్షౌరశాలకు క్యూకట్టారు. తిరుపతిలో పోలీసు ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బందోబస్తులో ఉన్న తరుణంలో ఆ ఆఫీసరుకు ఒక చిలిపి ఆలోచన వచ్చింది. 'ప్రధాన మంత్రి దర్శనానికి తిరుమల రావటం వల్ల బందోబస్తులో ఉండటం చేత స్వామి దర్శనాలు ఇన్నిసార్లు జరుగుతున్నాయి! అదే సామాన్యుడిగా ఉంటే ఇలాంటి దర్శనం నాకు ప్రాప్తిస్తుందా? అని మనసులో అనుకుంటున్న మరుక్షణమే ఆలయ పేష్కార్ పేరు పెట్టి ఆ అధికారాని పిలిచి 'రండి! వి.ఐ.పిలుఅందరూ హుండీ దగ్గరకు, ప్రదక్షణకు వెళ్లారుగా మీరు లోనికి వస్తే హారతితో స్వామి దర్శనం చేయిస్తాను,రండి,వారంతా వచ్చే లోపు మీకు ప్రత్యేక దర్శనం స్వామి ప్రసాదిస్తారు' అని అన్నారు. మనసులోని ఆలోచనను చదివినట్లుగా అనటంతో ఆ పోలీసు అధికారికి సంతోషంతో మూర్ఛవచ్చినంత పని అయింది. తన ఒక్కడికి ప్రత్యేకంగా ఆ అద్భుత దర్శనం



ప్రసాదించినందుకు సంతోషంతో పొంగిపోయినా, తన కోరికలో ఔచిత్యం వుందా లేదా పర్యవసానం ఏవిధంగా పరిణమిస్తుందో అని మనసులో సంతోషంతోపాటు ఆలోచనలతో మథనపడ్డారు. దర్శనం అయిన తర్వాత! బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ముగుస్తున్నాయి. ఆరోజు చక్రస్నానంతో ఉత్సవాలు ముగిసినట్లే! సంతోషంతో తిరుమల దేవాలయం ఇ.వో, ఆ పోలీసు అధికారి 'మొత్తానికి అనుకున్నట్లుగానే ఆ స్వామి అన్నీ సవ్యంగా జరిపించుకున్నారు. మనం నిమిత్త మాత్రులం! ఎంతమంది దర్శనాలు చేసుకున్నారు! ఈసారి రికార్డు బ్రేక్, దైవదర్శనాల సంఖ్య చూస్తే! అని సంబరపడుతున్న తరుణంలో ఎవరో వచ్చి చెరొక కప్పు టీ ఇచ్చారు. మాటల్లో పడి ఆలోచించకుండా ఇద్దరూ ఈ టీని సేవించిన తర్వాత ఇ.వోకు చటుక్కున చేసిన తప్పు తెలిసింది. మనిద్దరం మాటల్లో పడి పొరపాటుచేశాం.ఎవడో అతనికి ఆలయ సాంప్రదాయాలు తెలిసి ఉండకపోవచ్చు. ప్రసాదాలు తప్ప ఆలయ ప్రాంగణంలో ఏమీ తీసుకోకూడదు. అతనిచ్చిన టీ మాటల్లో పడి మనం త్రాగేశాం. పర్యవసానం ఎలా ఉంటుందో? స్వామి క్షమిస్తే అంతే చాలు అని అనుకుంటూ వెళ్లిన గంటలోనే పర్యవసానం అనుభవంలోకి వచ్చింది. బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బంది అంతా తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఒక పోలీసు తన కుటుంబంతో క్యూ రూల్‌ను పాటించకుండా దర్శనానికి వెళ్లడానికి ప్రయత్నించడంతో ఆలయ సిబ్బంది అభ్యంతరం తెల్పారు. అంతే శ్రుతిమించి రాగానపడ్డ గొడవ అంతటితో ఆగలేదు. చినికి చినికి గాలివానగా మారినట్లు, అనేక జిల్లాల నుంచి బందోబస్తు డ్యూటీలకు వచ్చిన పోలీసులుతిరుగు ప్రయాణానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఈ గొడవ సంగతి తెలిసిఅందరూ సమూహంగా ఆలయానికి రావడం,సిబ్బంది ఎదుర్కోవటం, ఎవరూ కంట్రోల్ చేయలేని పరిస్థితి ఏర్పడటం అన్నీ క్షణాల మీద జరిగిపోయాయి. తక్షణం అక్కడకు చేరుకున్న ఆలయ ఇ.వోకూ, పోలీసు అధికారికి ఇరుపక్షాలకూ వారి ఆవేశ కావేషాలను కంట్రోల్ చేయడం కష్టమైపోయి ఆలయ ముఖద్వారపు తలుపులు మూయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ఆలయంలో ఇ.వో ఆలయ సిబ్బందిని అదుపులోకి తేవడానికి ఆలయం బయట పోలీసు అధికారి పోలీసులను కంట్రోల్ చేయడానికి నానాశ్రమ పడాల్సివచ్చింది. మాట వినని పోలీసులను గత్యంతరం లేక ఆ అధికారి 'క్రమశిక్షణ పాటించని పోలీసులకు నేను అధికారిగా ఉండలేను' అని తల మీదున్న పోలీసు టోపీని నడుముకున్న బెల్టునుతీసేసి విసిరికొట్టి 'ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను' అని గట్టిగా అరవటంతో పోలీసుల ఉద్రేకం ఆవేశం చప్పున చల్లారింది. ఏమయితేనేం ఇద్దరు అధికారులు తమ సిబ్బందులను నియంత్రించడంతో జరిగినతప్పులకు సంప్రోక్షణ ఆలయ అధికారులు భక్తి శ్రద్ధలతో చేయడంతో జ్యుడిషియల్ విచారణ రూపంలో తప్పు చేసిన వారిపై చర్యలు తలపెట్టడంతో ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయాలు పాటించాలనే పాఠాన్ని అనుభవ రూపంలో స్వామి ప్రత్యక్షంగా తెలియచేయడంతో, అంత అలజడీ టీకప్పుతో మొదలైన తుపాను సమిసిపోయింది. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఎప్పుడు ఎవరిని ఏ రూపంలో ఏవిధంగా ఆదరిస్తాడో, శిక్షిస్తాడో,క్షమిస్తాడో అనుభవించిన భక్తులకే తెలుస్తుంది. వేంకటేశ్వరస్వామి లీలలు అనంతం. తెలుసుకోవడానికి జీవిత కాలం సరిపోదు. ఎవరికి ఏది ఏవిధంగా ప్రాప్తించాల్నోఅదే జరిగితీరుతుంది. తిరుమల లడ్డూ మనుషులు అపవిత్రం చేయాలనుకున్నా చేయలేరు. స్వామికి అపవిత్రత అంటదు. కానీ మానవ మాత్రుల సహజ న్యాయసూత్రాలూ, సాంప్రదాయాలూ ఆచరించటంలో ఏమరుపాటు వహిస్తే తానువడ్డీ కాసులు చెల్లించినట్లే. పాపప్రక్షాళనకు మూల్యం అణాపైసలతో సహా ఎవరైనా చెల్లించకతప్పదు.స్వామివారు కూడా కుబేరుడికి వడ్డీతోసహా లెక్కకట్టి జమ చేస్తున్నారుగా! ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'ముడా' స్కాంలో సిద్దరామయ్యకు షాక్

## కర్ణాటక సిఎంపై విచారణకు ఆమోదం తెలిపిన హైకోర్టు
## గవర్నర్ ఉత్తర్వు మేరకు సిఎంను ప్రాసిక్యూట్ చేయాలని ఆదేశం



**బెంగుళూరు, సెప్టెంబరు 24:** కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఏ) కేసులో హైకోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు ఉపశమనం కల్పించలేదు. సిఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపి, పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరముందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తనతీర్పును రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఏ) కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు.

**గవర్నర్ విచారణ:** మంగళవారం ముడా కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం.నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టిజె అబ్రహం కూడా తమ వాదనలు వినిపించారు.

**ఆగస్టు 19న తాత్కాలిక ఉపశమనం:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగుళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె.సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి 'చర్చల' తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల 'రాజ్‌భవన్ చలో' నిరసన**

కాని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'చల్ రాజ్‌భవన్' నిరసన చేపట్టారు. గవర్నర్ విపక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతోపాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీష్‌ను కోరారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సిఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సిఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31నవాయిదా వేసింది. ఆగస్టు 19నాటి మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సిఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం



**కొలంబో, సెప్టెంబరు 24:** శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994–2000) తర్వాత ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి)కి చెందిన హరిణి (54)తో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన కేబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను అప్పగించారు. అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పిపికి చెందిన ఎంపిలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలనం విజయంతో శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండురోజుల్లో రద్దు చేస్తామని దిసనాయకే సోమవారం చెప్పడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంట్ ఎన్నికలు నవంబరులో జరిగే అవకాశం ఉంది.

# ఇండియా-చైనా మధ్య మేం నలిగిపోదల్చుకోలేదు

## శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకే



**కొలంబో, సెప్టెంబరు 24:** భారత్–చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడించారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చి చెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చి చెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్–చైనాతో సంబంధాలను ఎన్‌పిపి ప్రభుత్వం సమతుల్యం చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. 'భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదాలం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగిపోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్–చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడం లేదు. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పిపి ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాం' అని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు.

ప్రాంతీయ ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ శ్రీలంక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల ఆధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టి పెడతామని పేర్కొన్నారు.


ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థిని కిడ్నాప్, గ్యాంగ్ రేప్

**దిండిగల్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** తమిళనాడులో ఓ నర్సింగ్ విద్యార్థినిని దుండగులు ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దిండిగల్ జిల్లా థేనిలో ఈ దారుణం జరిగింది. కళాశాల నుంచి ఆ యువతిని ఎత్తుకెళ్లిన దుండగులు మరొక ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేశారు. ఆమెను అపస్మారక స్థితిలో ఉండగా దిండిగల్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు కనుగొన్నారు. అనంతరం బాధితురాలిని దిండిగల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దిండిగల్ ఎస్‌పి తెలిపారు.

# యుఎస్‌కు బాగా దగ్గరైన భారత్ పిఎం

## అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు



**న్యూయార్క్, సెప్టెంబరు 24:** భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోడీ అని, యుస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దోశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుద, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్య దేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. 'క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో–పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం' అని గార్సెట్టి పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్య దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం ముందుకంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది.




# పుణె విమానాశ్రయం పేరు మార్పు!

**ముంబయి, సెప్టెంబరు 24:** పుణె విమానాశ్రయం పేరును జగద్గురు సంత్ తుకారాం మహరాజ్ పుణె అంతర్జాతీయ విమానాశ్రయంగా మారుస్తూ చేసిన ప్రతిపాదనలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఒబిసి జాబితాలో మూడు కుంబి ఉపకులాలను చేర్చాలనే మరో కీలక నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. రూ.1,484 కోట్లతో శిరూర్ నుంచి ఛత్రపతి శంభాజినగర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే జిఎస్టీ యాక్ట్‌కు సవరణలు చేయడం, సకల సదుపాయాలతో స్పోర్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు క్రికెటర్ అజింక్య రహానేకు బాంద్రాలో స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించినట్లు ఏక్‌నాథ్ షిండే చెప్పారు.

# వేతనంతో కూడిన నెలసరి సెలవు కావాలి

## ఐక్యరాజ్యసమితి వేదికపై గళమెత్తిన భారత మహిళ



**న్యూయార్క్, సెప్టెంబరు 24:** నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు. రెండోసారి ఐక్యరాజ్యసమితి సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించాను అని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలు చేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని తన పోరాటం వెనుక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి.

ఇదిలా ఉంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభ్వుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వరిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెల తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# బీరూట్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు : 274 మంది మృతి



**జెరూసలెం, సెప్టెంబరు 24:** హెజ్బుల్లా ఉగ్రవాదులకు ఇజ్రాయెల్ సైన్యం చుక్కలు చూపిస్తున్నది. 2006 తర్వాత అత్యంత భీకరంగా దాదాపు 300 లక్ష్యాలపై దాడులు జరిపింది. ఇందులో 274 మంది మరణించగా, సుమారు 1,000 మంది గాయపడ్డారు. హెజ్బొల్లాపై గగనతలం నుంచి విరుచుకుపడతామని, ఇళ్లను ఖాళీచేసిన వెళ్లిపోవాలని దక్షిణ, తూర్పు లెబనాన్ ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. హెజ్బొల్లా ఆయుధగారాలపై దాడుల చేస్తామని చెప్పింది. దీంతో ప్రజలు లెబనాన్ రాజధాని నగరం బీరుట్ వైపు హుటాహుటిన కార్లు, తదితర వాహనాల్లో పరుగులు తీశారు. గత ఏడాది అక్టోబర్ నుంచి గత మంగళవారం పేజర్ల పేలుళ్లు జరిగే వరకు ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 600 మంది లెబనాన్ ప్రజలు మరణించారు. వీరిలో 100 మందికిపైగా సాధారణ ప్రజలు, మరిన్ని దాడులు చేయడానికి సైనిక ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదం లభించిందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గలీలీలోని ఇజ్రాయెల్ సైనిక స్థావరంపై డజన్లకొద్దీ రాకెట్లను ప్రయోగించామని హెజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ చర్యలు సమూల నాశనం కోసం యుద్ధంతో సమానమని లెబనాన్ ప్రధానమంత్రి ఆరోపించారు. అక్టోబర్ 7 నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యాహ్యా సిన్వార్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా అతడి కదలికలు లేకపోవటంతో అతడు సజీవంగా ఉండచకపోవచ్చునని భావిస్తున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# శంషాబాద్ నుంచి ఆరు నగరాలకు ఇండిగో సేవలు

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిఇఒ ప్రదీప్ పణికర్




విమానాశ్రయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న పలువురు ప్రతినిధులు

**శంషాబాద్ సెప్టెంబరు24,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలోని ఆరు నగరాలకు ఇండిగో విమాన సేవలను ప్రారంభించనున్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పణికర్ ప్రకటించారు. దేశియ విమాన కనెక్టివిటీని పెంచి విభిన్న సాంస్కృతిక గమ్యస్థానాలను అన్వేషించే ప్రయాణీకులకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అగర్తలాకు వారానికి నాలుగు సార్లు విమానాలు నడపనున్నారు. అదేవిధంగా మంగళవారం నుండి జమ్మూకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయని ప్రకటించారు. సెప్టెంబరు 28 నుంచి ఆగ్రాకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయి కాన్పూర్‌కు సెప్టెంబరు 27 నుండి వారానికి నాలుగుసార్లు అనుసంధానించబడుతుందని, సెప్టెంబరు 27నుంచి అయోధ్యకు వారానికి నాలుగు సార్లు ,ప్రయాగ్ రాజ్‌కు వారానికి మూడుసార్లు సెప్టెంబరు 28 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. కొత్త నెట్ వర్క్ గురించి జిహెచ్ ఐఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ ప్రయాణీకులకు ప్రయాణ ఎంపికలకు మెరుగు పరిచే కొత్త దేశియ మార్గాలను ప్రవేశపెట్టడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. కనెక్టివిటిని మెరుగుపరచడానికి హైదరాబాద్‌కు అక్కడి నుండి అంతరాయంలేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తమిళనాడులో ఎన్ఐఎ దాడులు

## హెచ్‌యుటి ఉగ్రవాద సంస్థ భర్తీలపై పక్కా సమాచారంతో కీలక పత్రాల జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** భారత్‌లో ఐసిస్‌కు అనుకూల సంస్థగా పేరున్న హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే నిషిద్ధ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాల కోసం కొత్తగా భర్తీలు చేబట్టినట్లు అందిన వార్తలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తమిళనాడులో మంగళవారం నాడు ఏకంగా 11 చోట్ల దాడులు నిర్వహించింది. భారత్‌లో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్నందుకు, ఐసిస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నందుకు హెచ్‌యుటిపై కేంద్రం ఇప్పటికే నిషేధం విధించడం తెలిసిందే. ఇంతకు ముందు మధ్యప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఈ సంస్థ చేసిన కుట్రలను ఎన్ఐతో పాటు ఆ రాష్ట్ర పోలీసులు భగ్నం చేయడంతో పాటు 16 మందిని అరెస్టు చేయడం తెలిసిందే. భారత్‌కు చెందిన యువతను జిహాద్‌కు వైపు మళ్లించేందుకు కుట్ర పన్నడం, ఎంపిక చేసిన వారికి ఆయుధాల వినియోగం, పేలుడు పదార్థాల వాడ కంపై శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ఉగ్రవాదులు చేబట్టారు. తాజాగా తమిళనాడులో ఆ సంస్థ కొత్తగా భర్తీలు చేబట్టినట్లు అందిన వార్తలపై ఎన్ఐఎ పక్కా సమాచారంతో దాడులు నిర్వహించింది. ఈ సంస్థకు చెందిన ఉగ్రవాదులు జీవాయుధ ఆయుధాల వినియోగంలో కొత్తవారికి శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం అందింది.

ఈ సంస్థపై చెన్నై సెంట్రల్ క్రైం బ్రాంచ్‌లో ఇప్పటికే కేసు నమోదు కాగా దీని ఆధారంగా ఎన్ఐఎ అధికారులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చెన్నై, కన్యాకుమారి, పుదుకొట్టై తదితర ప్రాంతాలలో సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఉగ్రవాద సాహిత్యం, ఇతర వస్తువులను జప్తు చేశారు. అదుపులోకి తీసుకున్న వారిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

# ఆహారంలో కల్తీ ఘటనలను సహించం

## ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వార్నింగ్

**లక్నో, సెప్టెంబరు24:** సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలలో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగుచూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు.



వీటిని అసహ్యాకరమైన చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయంతో తనిఖీలు జరపాలి. ఆహార భద్రత విషయంలో ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి యోగి స్పష్టం చేశారు.

# హర్యానా యువత 'డంకీ'లుగా మారుతున్నారు: రాహుల్



**చండీగఢ్, సెప్టెంబరు 24:** హరియాణాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శలు చేశారు. యువతకు బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి వైఖరి వల్లే హరియాణా యువత "డంకీ"లుగా మారుతున్నారన్నారు. రాష్ట్రంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఉపాధిని కల్పించకపోవడం వల్ల వారు గత్యంతరం లేక విదేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అక్కడ వారు సరైన వసతి, ఆహారం లేకపోవడమే కాకుండా, చిత్రహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పర్యటన సమయంలో వారు తమ సమస్యలు చెప్పుకొని బాధపడ్డారని తెలిపారు. హరియాణా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను షేర్ చేశారు. వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ– తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండటం వల్ల తాము ఉపాధి కొసం విదేశాలకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అక్కడ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ వీడియోను షేర్ చేస్తూ 'హరియాణా ప్రజలు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?' అంటూ ప్రశ్నించారు. బిజెపి చేస్తున్న తప్పుకు యువత తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కారణంగానే వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువత తమ కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లే వారిని 'డంకీ'లుగా పిలుస్తారు. అక్టోబర్ 5న హరియాణా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి నుండి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. రైతుల సమస్యలు, నిరుద్యోగాన్ని అస్త్రాలుగా చేసుకొని పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తోంది.

# బద్లాంపూర్‌లో అత్యాచార నిందితుడు ఎన్‌కౌంటర్

## మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవీస్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో గత ఆగస్టు నెలలో సంచలనం రేపిన బద్లాంపూర్‌లో నాలుగేళ్ల వయస్సు గల ఇద్దరు చిన్నారులపై అత్యాచార ఘటనలో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. సోమవారం సాయంత్రం ముంబ్రా బైపాస్ రోడ్డు వద్ద ఈ ఘటన జరిగినట్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవిస్ మంగళవారం మీడియాకు తెలిపారు. బద్లాంపూర్ అత్యాచార ఘటన అప్పట్లో మహారాష్ట్రలో పెను సంచలనం రేపింది. స్థానిక పాఠశాలలో చదువుకునే ఇద్దరు చిన్నారులపై అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేసే అక్షయ్ షిండే దారుణానికి ఒడిగట్టగా ఆ ప్రాంత ప్రజలు వేల సంఖ్యలో పాఠశాల వద్ద ధర్నాకు దిగడం దుమారం రేపింది. అప్పట్లో ఆందోళనకు దిగిన వారిని సముదాయించేందుకు స్వయంగా సిఎం ఏక్‌నాథ్ షిండేతో పాటు ఇతర మంత్రులు రంగంలో దిగాల్సి వచ్చింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ అక్షయ్ షిండేను వెంటనే అరెస్టు చేయగా అక్కడే చంపేయాలని స్థానికులు గొడవకు దిగగా అతికష్టం మీద నిందితుడిని పోలీసులు జైలుకు తరలించారు.

కాగా నిందితుడిని సోమవారం సాయంత్రం నవీ ముంబైలోని తలోజ జైలు నుంచి థానే జిల్లా నుంచి బద్లాంపూర్‌కు తీసుకు వెళుతుండగా 6.15 గంటల సమయంలో బైపాస్ రోడ్డు వద్ద ఏఎస్ఐ నీలేష్ మోరే వద్ద వున్న రివాల్వర్‌ను లాక్కుని కాల్పులకు దిగి పారిపోయేందుకు యత్నించాడు. ఈ ఘటనలో ఏఎస్ఐ తృటిలో తప్పించుకోగా పక్కనే వున్న మరో పోలీసు అధికారి అక్షయ్ షిండేపై నేరుగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ షిండేను వెంటనే సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చని పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరి పారని దేవేంద్ర పడ్నవిస్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి:

## సిఎం చంద్రబాబునాయుడు

### జగన్ వెంకటేశ్వరుని దర్శించవచ్చు, అయితే డిక్లరేషన్ ఇవ్వాలి



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:**మనం అందరం ఉండి కూడా భగవంతుడికి ఇలా అపరాధం జరిగిందనే బాధ అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఆ తరువాత భగవంతుడే చూసుకుంటాడు అని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం సంచలనంగా మారింది. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా చంద్రబాబు నాయుడు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేవుడిని దర్శించుకోవచ్చు . అయితే ఆయనకు వేంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందా లేదా అనేది ముఖ్యం నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత నీకు లేదా? ఆ సాంప్రదాయాన్ని గౌరవించకపోతే జగన్ తిరుమల ఎందుకు వెళ్లాలి? ప్రశ్నించారు. జగన్‌కు అధికారం ఇచ్చింది ముఖ్యమంత్రిగా కానీ, సాంప్రదాయాలకు విరుద్ధంగా పనిచేయమని కాదు. అది అడిగితే బూతులు తిట్టారు అని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు. ఆంజనేయస్వామికి చెయ్యి నరికేస్తే ఏమైంది బొమ్మే కదా? అన్నారు. హనుమంతుడు బొమ్మా? వెంకటేశ్వరస్వామి బొమ్మా? రాములవారి తల తీసేస్తే ఏముంది ఇంకో విగ్రహం పెట్టుకోవచ్చు కదా?అన్నారు. రథం కాలిపోతే ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాం జరిగితే ఏమౌంతుందని అడిగారు. ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. అందుకే బాధపడుతూ చెబుతున్నా మనం అందరం ఉండి కూడా భగవంతుడికి ఇలా అపరాధం జరిగిందేది మన బాధ అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక భగవంతుడే చూసుకుంటాడు అని పేర్కొన్నారు. ఏ మతమైనా సరే కానీ, వేరే వారిని చులకనగా చూడటం కరెక్ట్ కాదు. అపచారం చేసి ఆ అబద్దాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్వీట్‌చేశారు.



# స్వచ్ఛతా హీ సేవ లక్ష్య సాధనలో డ్రోన్ సేవల వినియోగం

### స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛతా హీ సేవ లక్ష్య సాధనలో డ్రోన్ సేవలను వినియోగించుకోనున్నట్లు స్వచ్ఛంద్రా కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. పైలెట్ క్రింద రాష్ట్రంలోని వివిధ నగర పాలక సంస్థలలో డ్రోన్ సేవలను ప్రతిపాదించామన్నారు. ఎపీ డ్రోన్స్ కార్పొరేషన్‌తో మద్దతుతో పరిశుభ్రత లక్ష్య యూనిట్ల గుర్తింపు, ఇతర కార్యక్రమాల కోసం డ్రోన్ సేవలు ప్రవేశపెడుతున్నామన్నారు. తిరుపతి రాజమండ్రి, వైజాగ్, విజయవాడ గుంటూరు నెల్లూరు నగర పాలక సంస్థలలో డ్రోన్ సేవలను ఉపయోగించాలని ప్రాధమికంగా నిర్ణయించామని, ఇప్పటికే ఆయా నగర పాలక సంస్థలలో పరిశుభ్రత లక్ష్యయూనిట్ల ఎంపికతో పాటు పనులు పూర్తి అయిన తరువాత తనిఖీ చేయడానికి డ్రోన్లు ఎంతో ఉపయోగపడతాయని గంధం చంద్రుడు పేర్కొన్నారు. ప్రమానాల మేరకు పరిశుభ్రత లక్ష్య సాధన కోసం నిర్ధేశించుకున్న ప్రదేశాలు శుభ్రం చేయబడ్డాయా లేదా అన్న విషయాలను పర్యవేక్షించడానికి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా డ్రోన్స్ సేవలు ఉపయోగించబడు తున్నాయన్నారు. మరోవైపు అక్టోబరు 2 వరకు జరిగే విభిన్న కార్యక్రమాల పర్యవేక్షణ ప్రచారం కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తామని, తద్వారా మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. డ్రోన్‌లను ఉపయోగించి సేకరించిన డేటాను భవిష్యత్తు అవసరాల కోసం డాక్యుమెంటేషన్ చేస్తామని మరోవైపు భారత ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యే పోర్టల్‌లో ఈ డ్రోన్లను అనుసందానం చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా ప్రయత్నిస్తామని చంద్రుడు వివరించారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

- సెప్టెంబర్ 30న విఐపి బ్రేక్ సిఫార్సులేఖలు రద్దు
- అక్టోబర్ 3న అంకురార్పణ, 4న ధ్వజారోహణం



**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు జరిగే మహాయజ్ఞంలో ఆలయం ప్రాంగణాలు, ఉప ఆలయాలు, సన్నిధి, బంగారువాకిలి, ధ్వజస్తంభం, మహ ద్వారం వరకు సుగందద్రవ్యాల పరిమళజలంతో శుద్ధిచేస్తారు. అక్టోబర్ 1వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు ఈనెల 30వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆ రోజు ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన సేవ రద్దుచేశారు. బ్రహ్మోత్స వాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగ ప్రత్యక్ష దైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు.

ప్రతిరోజూ ఉద యం వాహనసేవ 8గంటలకు ప్రారంభమ వుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగ నున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడవాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజులు పూర్తిగా ఆలయంలో అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దుచేశారు. సర్వదర్శనంలోనే భక్తులు స్వామివారి మూలవిరాట్టుతోబాటు వాహనసేవలు వీక్షించాల్సి ఉంటుంది.

## భక్తులకు స్నేహపూర్వక సేవలందించాలి

- సేవాభావంతో అంకితభావ విధులు
- టిటిడి ఉద్యోగులకు అదనపు ఇఒ వెంకయ్యచౌదరి హితవు



**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం లక్షలాదిమంది భక్తులు రోజూ కొండకు వస్తు న్నారని, భక్తులకు స్నేహపూర్వక సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. సేవాభావంతో అంకితభావ విధులు నిర్వహించాలని ఆయన హితవు పలికారు. ప్రతి ఒక్కరూ దేవుని సేవలా భావించాలని నిర్ధేశించారు. రానున్న బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని అశేషసంఖ్యలో వచ్చే భక్తులకు సేవలందించడంపై టిటిడి ఉద్యోగులకు మంగళవారం తిరుమలలలోని అస్థానమండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన భక్తులకు అసవరమైన సమాచారం అందించడంలో, వారి సేవల్లో సేవాభావంతో ఉండాలన్నారు. ఉద్యోగులు సహనంతో, సంయమనం పెంపొందించుకోవాలన్నారు. దేవునిచెంత ఉన్నామని భావించి భక్తులకు సేవలందించాలని ఆయన హితవు చేశారు. ఈ అంశాలు భక్తుల్లో ఉద్యోగుల పట్ల అనుసరించే సానుకూలదృక్పథం మరింత విలువలు పెంచుతాయన్నారు.

# మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు గడువును పెంచిన ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు గడువును ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు 2028 జులై 31 వరకు పొడిగించింది. పెంచిన గడువు ముగిసేలోగా ప్రాజెక్టుపనులు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని బ్యాంకు సూచించింది. ఈ పరిణామాలతో అసంపూర్తిగా నిలిచిపోయిన మంచినీటి ప్రాజెక్టులపై నెలకొన్న సందిగ్ధతకు తెర పడింది. లక్ష కంటే తక్కువ జనాభా గత 50 పురపాలక సంఘాల్లో మెరుగైన మంచి నీటి సరఫరా కోసం రూ.4900 కోట్ల అంచనాలతో 20 ప్రాజెక్టుల పనులకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో రుణ సహాయం చేసేందుకు ఏఐఐబీ ముందుకొచ్చింది. ప్రాజెక్టు విలువలో 70% బ్యాంకు రుణం, మిగతా 30% నిదులు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చేందుకు 2019 లో ఒప్పందం జరిగింది. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టుకు అరకొరగా నిధులిచ్చి పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. 2024. జూన్‌కు ప్రాజెక్టు గడువు ముగిసే నాటికి గత ఐదేళ్లలో రూ.600 కోట్ల విలువైన పనులే పూర్తి చేశారు. ఇందుకు ఏఐఐబీ రూ.330 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లతో సరిపెట్టుకుంది. చేసిన పనులకు రూ.250 కోట్లకుపైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. గత ఐదేళ్లలోపనుల నిర్వహణ తీరుపై ఏఐఐబీ ప్రతినిధులు అనేక సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు సరిగా విడుదల చేయని కారణంగా పనుల్లో జాప్యమవుతున్నట్లు పేర్కొంది. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో పనులు ప్రారంభించిన 17 ప్రాజెక్టుల్లోనూ గత ఐదేళ్లలో పురోగతి 12 శాతానికి మించలేదు. గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించని కారణంగా పనులు నిలిచిపోయాయి. పురపాలక పట్టణాబివృద్ధిశాఖపై రెండు నెలల క్రితం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏఐఐబీ సాయంతో చేపట్టిన ప్రాజెక్టుల పనులు గడువుముగిసినా గత ప్రభుత్వంలో పూర్తి చేయకపోవడాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.

నాలుగేళ్లపాటు ప్రాజెక్టు గడువు పెంచేలా ఏఐఐబీకి విజ్ఞప్తి చేయాలని సూచించారు. కేంద్రం సంప్రదింపులతో 2028జులై 31 వరకు ప్రాజెక్టు గడువు పెంపునకు ఏఐఐబీ అంగీకరించింది.

## రాష్ట్రంలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం!

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. రెండుమూడరో రోజుల్లో నొటిఫికేషన్ జారీ చేసే అవకాశముంది రాష్ట్రంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నడిపేలా గత ప్రభుత్వం చట్టం చేసింది ఆ చట్టానిన సవరించి ఆర్డినెన్స్ తెచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపంది. ఆర్డినెట్స్ ఆమోదం తెలిపే రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్దకుపంపనుంది. రేపటిలోగా గవర్నర్ ఆమెదం తెలిపే అవకాశముంది. రాష్ట్రంలో మొత్తం 3736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## గుజరాత్ సిఎం భూపేంద్రభాయ్ పటేల్‌తో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భేటీ

**సచివాలయం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :** గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు,పెట్టుబడులు మౌలిక వసతుల శాఖమంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, గుజరాత్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి,సత్కరించిన అనంతరం మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి ఆ ప్రభుత్వం చేసిన కృషిన కొనియాడారు.ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ని సత్కరించి వాగ్దేవి ప్రతిమను అందజేసిన గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్.కార్యక్రమంలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే,ఏపిఆర్డీసీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, మరియు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం : వసీం బేగ్

### విజన్ స్వర్ణాంధ్ర గురించి వివరించిన వైనం

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త** ఇది మంచి ప్రభుత్వం' అని 100 రోజుల్లో ప్రభుత్వంలో జరిగిన మంచి పనులను పట్టణ ప్రణాళికాధికారి వసీం బేగ్ ప్రజలకు వివరించారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశానుసారం సచివాలయం-51, అయ్యప్పనగర్,డివిజన్-12లో ప్రజలతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం 100 రోజులలో ప్రజల మదిలో చిరస్థాయిగా నిల్చిఉండేలా చేసిన పనులను గూర్చి వివరించారు. అంతేకాక విజన్ స్వర్ణాంధ్ర-2047 గురించి వివరించి, దానిని సాధించడానికి చేయాల్సిన ప్రత్యేకమైన పనులను గురించి వివరించారు. హాజరైన ప్రజలను స్వర్ణాంధ్ర-2047 గురించి ఏమైనా సలహాలు,సూచనలు ఇవ్వదల్చుకుంటే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దాని ద్వారా పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సాయిబాబు,డివిజన్ అధ్యక్షులు ఎస్.సత్యన్నారాయణ,సచివాలయం ఉద్యోగుల,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



విజన్ స్వర్ణాంధ్ర గురించి ప్రజలకు వివరిస్తున్న పట్టణ ప్రణాళికాధికారి వసీం బేగ్

## టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డిని చంపేశారనే అనుమానం కలుగుతోంది : బుద్ధావెంకన్న

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడి మాజీ ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారని టీడీపి నేత బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ధర్మారెడ్డి ఎక్కడున్నా బయటకు రావాలని ఆయన కోరారు. ధర్మారెడ్డిని దాచారా? లేదా వైఎస్ వివేకాను చంపినట్లు ధర్మారెడ్డిని కూడ చంపేశారా? అనే అను మానం తనకు కలుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మారెడ్డి మీడియా ముందుకు రావాలన్నారు. టీటీలో ఏం జరిగిందనే విషయాలను ధర్మారెడ్డి బయటకు వచ్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ అంశంపై వైసిపి నేత పొన్నవోలు సుధాకరరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.జగన్ హయాంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నపుడు కూడ ఇలాగే కారుకూతలు కూశాడన్నారు. ప్రభుత్వం నుండి జీతం తీసుకొని జగన్ పాలేరులా పని చేశాడని విమర్శించారు. నిబంధనలు పట్టించుకోని పొన్నవోలు న్యాయ పట్టాను రద్దు చేయాలని, హైకోర్టు సుమోటోగా తీసుకొని పొన్నవోలుపై విచారణ జరపాలని కోరారు. ఇంకోసారి పిచ్చిపిచ్చిగా వాగితే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. భూమన్ కరుణాకర్ రెడ్డి తిరుమల కొండపై నిన్న డ్రామా ఆడారని బుద్ధా మండిపడ్డారు. తాను హిందువు అని చెప్పుకుంటున్న భూమన కరుణాకర్‌రెడ్డి వాళ్ళ ఇంట్లో క్రైస్తవ పద్ధతిలో పెళ్ళి చేయలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఆలయాలను అపవిత్రం చేయడానికి జగన్ యత్నించారన్నారు.

ముంబై హీరోయిన్ జత్వాని కేసులో సస్పెండ్ అయిన ముగ్గురు ఐపిఎస్ అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతస్థాయి అధికారులకు ఉండాల్సిన లక్షణాలు వీరికి లేవని దుయ్యబట్టారు.

# టిటిడి లడ్డూ కల్తీ నిజమే

### టిటిడి బోర్డు గురించి జగన్ చెప్పినా వినలేదు
### మాజీ సిఎస్,టీటీడీ మాజీ ఈవో ఎల్వి సుబ్రహ్మణ్యం

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనే విషయాన్ని తాను పూర్తిగా నమ్ముతానని ఏపీ మాజీ సిఎస్,టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. పక్కా ఆధారాలతో, ల్యాబ్ రిపోర్టుతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ల్యాబ్ రిపోర్టు వచ్చిన తర్వాత అందులో నిజం ఎంత ఉందో అనే దానిపై సుదీర్ఘంగా చర్చించి నిర్ధారించుకోవడానికి ముఖ్యమంత్రికి కొంత సమయం పట్టి ఉంటుందని, అందుకే లడ్డు కల్తీపై ఆయన ప్రకటన చేయడం కొంత ఆలస్యం అయి ఉంటుందని చెప్పారు. ఓ సామాజిక మాధ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పవిత్రమైన హైందవ క్షేత్రంపై కుట్ర ప్రకారం ఏమైనా చేశారా? లేదా కొంత డబ్బును వెనకేసుకోవడానికి(అవినీతి) చేసిన ప్రయత్నమా? అనేది తనకు తెలియదని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తాను సిఎస్‌గా ఉన్న సమయంలో టీటీడీ బోర్డులోకి పెద్ద సంఖ్యలో సభ్యులను తీసుకు న్నారని, ఇది కరెక్ట్ కాదని సిఎం జగన్‌కు చెప్పానని, ఆయన వినలేదని ఎల్వీ తెలిపారు. బోర్డు సభ్యులకు హిందూ ధర్మం గురించి తెలి యదని, వారు వారి పనులతో బిజీగా ఉంటారని చెప్పారు. బోర్డు మీటింగులకు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతుంటారని అన్నారు. బోర్డు సభ్యులు ఎక్కువైతే ఉపయోగం కంటే ఇబ్బందులే ఎక్కువని చెప్పారు. బోర్డు మీటింగ్‌లకు హాల్ సరిపోదని, పెద్ద ఆడిటోరియం కావాల్సి ఉంటుందన్నారు. ఈవో మెత్తగా ఉంటే...బోర్డు సభ్యులు ఒత్తిడికి గురి చేసి ఈఓను ఆటాడించే అవకాశం ఉందని చెప్పారు.తిరుమలలో అన్య మత ప్రచారం జరిగిదని, అన్యమతానికి చెందినపాంప్లెట్స్ కూడ దొరికాయని తెలిపారు. టీటీడీ ఉద్యోగుల్లో కొందరి పేర్లు రికార్డుల్లో రహిందువులుగానే ఉంటాయన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీశారు

- తప్పు చేసింది ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదు!
- మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వ్యవహారంలో నీతిమాలిన చర్యలును సహించమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన తప్పులు చేసినవారు ఎవరు అయినా సరే వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వైఎస్‌జగన్ మొదటి నుండి తిరుపతి పుణ్యక్షేత్రం పవిత్రతను దెబ్బ తీస్తువచ్చారని ఆరోపించారు. ఒక్క తిరుపతినే కాదు. హిందూ సంప్రదాయంపైన కూడా జగన్ దాడులు చేశాడని మండిపడ్డారు. తిరుపతి లడ్డూలో కలిపే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీబిబి సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఇక, న్యాయవాది పొన్నవోలు పంది కొవ్వుని బంగారంతో పోల్చటం దేవుడిని అపహాస్యం చేసినట్లే అని మండిపడ్డారు. పంది కొవ్వుని బంగారంతో పోల్చినపొన్నవోలు మాటలు అర్థరహితమన్నారు. ఇక తిరుపతిలో జరిగిన ఘటన హిందు వుల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు మంత్రి సత్యకుమార్ తిరుమల పుణ్య క్షేత్రం పై భక్తి ఉంటే ఆస్తులను వేలం వేసేవారు కాదు అన్నారు. వైసీపీ నాయకులు తిరుమలపైనే ఆలయ పవిత్ర తగ్గేలా ఎన్నోసార్లు మాట్లాడారని మండిపడ్డారు. అయితే తప్పులు చేసినవారు ఎవరైనా సరే వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.




మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు నుండి గాంధీ జయంతి వరకు ఏక్ పేడ్‌మా కే నామ్ తల్లికి ఒక మొక్క అనే కార్యక్రమం ఉద్దేశ్యంతో చేపట్టాం అన్నారు.

## శుకబ్రహ్మశ్రమంలో అయోధ్య కాశీ వనాశ్రమ పీఠాధిపతి -11ముఖ రుద్రాక్షతో సత్కారం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన శుకబ్రహ్మశ్రమంలో మంగళవారం నిర్వహించిన బలరామ జయంతి సందర్భంగా ఉత్తర ప్రదేశ్‌లోని మధుర కాశీవనాశ్రమ పీఠాధిపతి శరవానంద మహారాజ్‌స్వామీజి తన పరివారంతో హాజరయ్యారు. రెండు నెలల క్రితం ఏకాంతం, విశ్రాంతి కోసం ఆశ్రమం వదలి వచ్చి శుకబ్రహ్మశ్రమంలో స్వామి బస చేయగా ఇది సంచలనం రేపింది.దేశ వ్యాప్తంగా ఆ స్వామి కోసం ప్రభుత్వం గాలింపు చర్యలు తీసుకుంది. అప్పటిలో ఇది సంచలనంగా మారింది. తరువాత శుకబ్రహ్మశ్రమాన్ని ఇబ్బంది పెట్టకూడదని భావించిన శరవానంద మహారాజ్ స్వామిజీ వెనక్కు వెళ్ళారు.ఈ నేపధ్యంలో మంగళవారం స్వామి శరవానంద మహారాజ్ శ్రీకాళహస్తి రాగా ఆయనకు ఆశ్రమం వద్ద పూర్ణకుంభంతో ఆశ్రమ పీఠాధిపతి స్వాగతం పలికారు. వేదపండితుడు మారుతీశర్మ వేద మంత్రాలను పఠిస్తూ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో భక్తులతో శరవానంద మహారాజ్ స్వామిజీ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్వామిజి అనుగ్రహ భాషణం చేస్తూ ప్రకృతిలో భగవంతుని అన్న బలరాముడు అన్నారు. ఆయన జయంతి రోజు తాను ఇక్కడకు రావటం అనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు తండ్రి సమానులు(లాల) శుకబ్రహ్మశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి అన్నారు. ఆయన తాను ఒకే ఆశ్రమంలో విద్యను అభ్యసించామని వివరించారు. లాల ఆశ్రమానికి సంబందించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ఇక్కడి ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి రచించిన 'గీతా మకరందం' అన్ని భాషల్లో ప్రజల్ని సన్మార్గంలో నడుపుటకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఆయన ప్రసంగాలు పండిత పామరులను ఆకట్టు కుందన్నారు. అలాంటి ఆశ్రమాన్ని ప్రస్తుత పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి ఎంతో భక్తి భావంతో సేవా దృక్పథంతో ఆధ్యాత్మిక చింతనతో నడుపుతున్నారని ప్రశంసించారు.

# రైల్వే భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే సిబ్బంది రైలు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని జనరల్ మేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో భద్రతాపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్ జోన్, ప్రిన్సిపాల్ సిఎస్‌ఓ కె.వెంకట రమణారెడ్డి, ఆయా విభాగాలకు చెందిన ప్రధానాధిపతులు బి.నాగ్యా, పద్మజ, బ్రహ్మానందం, శ్రీనివాస్, శ్రీధర్, కిశోర్‌బాబు, అరోమా సింగ్ ఠాగూర్, డాక్టర్ సి.కె.వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి రైల్వే జోన్ పరిధిలో రైళ్ల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆగస్టు మాసంలో భద్రతా ప్రమాణాలను పాటిస్తు, రైలు ప్రమాదాలు నివారణకు కృషి చేసిన సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ నుంచి నావన్డ్ గీ రైల్వేస్టేషన్ సూపరిటెండెంట్ పవన్ కుమార్ విరూర్‌లో డిప్యూటీ ఎస్ఎస్‌గా పనిచేస్తున్న శ్యామ గోవిందరావు, విజయవాడ డివిజన్ నుంచి రాజమండ్రిలో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న శ్యాం కుమార్, టెక్నీషియన్-1గా పని చేస్తున్న చంద్రకుమార్, హంస వరంలో పాయింట్స్‌మెన్‌గా పని చేస్తున్న ఆదినారాయణ, గుంతకల్లు డివిజన్ నుంచి వరుసగా ముగ్గురు లోకో పైలెట్‌లు శంకర్ చౌదరి (ఎర్రగుంట్ల), బి.సత్య నారాయణ (గుంతకల్లు), అభయ కుమార్ (రాయచూరు), హైదరాబాద్ డివిజన్, మహబూబ్‌నగర్ సిగ్నల్ విభాగం సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న అరవింద్ వెరసి మొత్తం తొమ్మిది మందికి జీఎం మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైళ్ల రాకపోకల్లో భద్రత కోసం భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన డిఆర్ఎంలు, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఆన్లైన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. నిత్యం ప్రత్యేకంగా సేఫ్టీ డ్రైవ్‌లు, క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని, రైళ్లు సురక్షితంగా తిరిగేలా చూడాలన్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని చెబుతూ ముఖ్యంగా లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, గార్డులతో సహా భద్రతా కేటగిరిల సిబ్బందికి సూచనలను ఎప్పటికప్పుడు తగుసలహా సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. అత్యవసర సమయంలో భద్రతకు సంబంధించిన సామాగ్రిని సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్రాక్ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకుని రైళ్ల సమయపాలన మెరుగు పరచాలన్నారు. రన్నింగ్ స్టాఫ్ పనివేళలను సమీక్షిస్తూ, సిబ్బందిపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలన్నారు.



జి.ఎం.జైన్ చే మ్యాచ్ ఆఫ్ ది మంత్ అవార్డులను స్వీకరిస్తున్న సిబ్బంది

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

**రాజమహేంద్రవరం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :**

రాజమండ్రి డివిజన్ అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని రెవెన్యూ డివిజన్ అధికారి కేఎస్ శివ జ్యోతి తెలియజేశారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూ వివరాలను ఆర్డీఓ వివరిస్తూ రాజమండ్రి అర్బన్ కోరుకొండ రంగంపేట రాజానగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడి టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించామన్నారు. మూడు అంగన్వాడీ వర్కర్ల పోస్టు కోసం 15 మంది , 33 అంగన్వాడి హెల్పర్ల పోస్టులకు 93 మంది, ఒక మినీ అంగన్వాడీ కేంద్రం వర్కర్ పోస్టుకు ఇద్దరు హాజరైనట్లు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమారి వివరాలు తెలుపుతూ రాజమండ్రి కొవ్వూరు డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీ వివరణ అంగన్వాడి కేంద్రాల పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా మంగళవారం రాజముండ్రి పరిధిలో ఇంటర్వ్యూలు చేపట్టడం జరిగింది అన్నారు, గురువారం కొవ్వూరు డివిజన్ పరిధిలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో అధ్యక్షతన కమిటి సభ్యులు కన్వినియర్ జిల్లా ఐసిడిఎస్ అధికారి కే విజయ్ కుమారి, డిప్యూటీ మర్చిపో డాక్టర్ సుధాకర్, సంబంధిత సిడిపివోలు హాజరయ్యారు.







తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుదీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన తోట మెహర్ సీతారామ సుధీర్ ను మంగళవారం వారి నివాసంలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో సుధీర్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనపై నమ్మకంతో ఇచ్చిన సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పదవి పట్ల బాధ్యతాయుతంగా పనిచేసే కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పడుతానని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.






# మండలంలో పొలం పిలుస్తుంది.

**సీతానగరం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలో ఇనగంటి వారి పేట, కూనవరం గ్రామాల్లో నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె సూర్య రమేష్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రధానంగా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి, తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు, రాయితీపై స్ప్రేయర్లు, టార్పలిన్లు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి శ్రీనివాస్, ఐఏఎల్ ల్యాబ్ ఏఒ రామ తులసి, రైతులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్ ఆకస్మిక మృతి

**అంబాజీపేట,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త..**

మండలంలోని పుల్లేటికుర్రు పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బిల్ కలెక్టర్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. దీనికి సంబంధించి స్థానికులు, పంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్లేటికుర్రు పంచాయతీ కార్యాలయంలో బిల్లు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల సూర్య మోహన్ (27) అమలాపురం రూరల్ మండలం స్వగ్రామం భట్నవిల్లిలోని తన ఇంటి నుండి కార్యాలయానికి మోటారు సైకిల్ పై వస్తున్నాడన్నారు. మార్గమధ్యంలో గుండెపోటు రావడంతో మోహన్ కుప్పకూలిపోయాడని తెలిపారు. దీంతో అతని బంధువులు అమలాపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. సూర్య మోహన్ మృతితో పుల్లేటికుర్రులోను, భట్నవిల్లిలోను విషాదఛాయలు అలుముకున్నాయి. మోహన్ మృతి పట్ల సర్పంచ్ జల్లి బాలరాజు,ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి,కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు, పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షులు ఆర్.ఎస్.ఎస్.సూరపురాజు, కార్యదర్శి ఎం.రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.





# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో తృతీయ స్థానం

**అంబాజీపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త..**

రాష్ట్ర స్థాయి అండర్-19 బాలికల టెబుల్ టెన్నిస్ పోటీల్లో గంగలకుర్రు అగ్రహారం జెడ్పీ హైస్కూల్ కు చెందిన క్రీడాకారులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు హెచ్ఎం జి.శ్రీహరి రాజశేఖర్, పీడీ ఆసు శేషవెంకట సూర్యమధులు తెలిపారు. ఈ నెల 20,21 తేదీలలో విజయవాడ పడమట స్టేడియంలో అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుండి మట్టపర్తి గ్రీష్మశ్రీ, ఇల్ల మనోజ్ఞనాగ దీప్తి,దంగేటి విద్యా సాయిశ్రీలు కాంస్య పతకాలు,మెరిట్ సర్టిఫికెట్లు పొందారన్నారు. రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను,పీడీ ఆసు శేషవెంకట సూర్యమధులను సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు,ఎంపీటీసీ సభ్యురాలు విత్తనాల దుర్గాభవాని, విత్తనాల ఇంద్రశేఖర్, పీఎంసీ చైర్మన్ తొత్తరమూడి గోవిందరావు, బందన రాంబాబు,మట్టపర్తి చంద్రశేఖర్,ఎం.ఎం.శెట్టి, రాయుడు కృష్ణమహేష్, రాయుడు షన్ముఖ్, ఉపాధ్యాయులు అభినందించారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**కాకినాడ , సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):** తైక్వాండ్. టేబుల్ టెన్నిస్ లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. ఇటీవల తమిళనాడు లో చిట్టినాడు పబ్లిక్ స్కూల్ సౌత్ జోన్ తైక్వాండ్, పెద్దాపురం శ్రీ ప్రకాష్ సి బి యస్ ఈ సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని రేఖాశ్రీ, పదవ తరగతి విద్యార్థిని మోక్షజ్ఞ, కాంస్య పథకాలు సాధించారు. పెద్దాపురం ఆంధ్ర తెలంగాణ విద్యార్థులు పాల్గొన్న టేబుల్ టెన్నిస్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి మాధవరపు భాస్కర్ శ్రీ గోపీచంద్ పదిహేడు సంవత్సరాల విభాగంలో పాల్గొని మూడో స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా ఆశ్రమం పబ్లిక్ స్కూల్ చైర్మన్ అభిషేక్ ,డైరెక్టర్ అస్మితా , డీన్ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ అగస్టిన్, చైత్రాలి, ఎ ఓ సావిత్రి, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# లడ్డు వివాదంపై సిబిఐ విచారణ జరపాలి

## - కాంగ్రెస్ నిరసన దీక్షలో సిడబ్ల్యూసి సభ్యుడు గిడుగు రుద్రరాజు



**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 24 :** ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ఏర్పడిన వివాదంపై సిబిఐ విచారణ జరిపించాలని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపుమేరకు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిడుగు రుద్దరాజు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తులలో ఆందోళన నెలకొంది అన్నారు. ఈ వివాదంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు కూటమి ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరారు. శ్రీవారిని కూడా రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అవుతుందని అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు.. ప్రత్యేక హొదా, విభజన హామీలు, రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిలుపుదల వంటి సమస్యలతో పాటు సంక్షేమం, అభివృద్ధి పై ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. హామీలను నెరవేర్చలేని దుస్థితిలో తిరుమల లడ్డు నాణ్యత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ప్రశ్నించారు. తిరుమల లడ్డు నాణ్యత అంశంపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విచారణ సంస్థతో విచారణ జరిపిస్తేనే నిజాలు నిగ్గు తేలుతాయని అన్నారు. తిరుమల తో పాటు దేవాలయాల్లో అందించే ప్రసాదాల్లో నాణ్యతను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అందరి మనోభావాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. 2014 నుండి 2024 వరకు అనుమతించిన ప్రత్యేక దర్శనాలపై కూడా విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వామివారి కొండను పవిత్రంగా ఉంచాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు నాణ్యత పై టీటీడీ ఈవో శ్యామలరావు చేసిన ప్రకటన భక్తులలో ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఈ అంశంపై సిబిఐ లేదా సుప్రీంకోర్టు హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణపై తమకు నమ్మకం లేదన్నారు. సిబిఐ విచారణ జరిపించే బాధ్యతను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, పిసిసి సభ్యుడు బోడా వెంకట్, పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగా రావు, టికె విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్ లు దీక్షలో కూర్చోగా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన కనక దుర్గమ్మ వారి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం...



**గోకవరం సెప్టెంబర్ 24: ప్రభాత వార్త**

స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించి, రూపొందించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం మంగళవారం దేవిచౌక్ కనక దుర్గమ్మ అమ్మవారి సన్నిధి నుంచి వేలాది మంది గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలుత రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు కనకదుర్గమ్మ అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకొని గ్రామోత్సవం ప్రారంభించారు. అమ్మవారి సన్నిధి నుంచి అశేషమైన భక్తులు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభమైన గ్రామోత్సవం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సూర్య కల్యాణ మండపం రోడ్డులోకి చేరుకుంది. అక్కడ నుంచి ప్రధాన రహదారిలోని ఆంజనేయస్వామి ఆలయ వద్ద చేరుకోని, అక్కడ నుంచి గ్రామంలోని పలు వీధుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరేగింపుగా ఎంతో వైభవంగా గ్రామోత్సవం జరిగింది. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుతో పాటు అయన బంధువులు, రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు, మహిళా భక్తులు అమ్మ వారిని, స్వర్ణ కిరీటాన్ని శిరస్సు పై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామాలు చెబుతూ ఊరేగించారు. ప్రతి వీధిలోను ప్రతి ఇంటి దగ్గర, అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, కనులారా అమ్మవారిని, స్వర్ణ కిరీటాన్ని దర్శించుకుని,ఆనందం వ్యక్తం చేశారు. అలాగే బుధవారం గోకవరం మండలంలోని అని గ్రామాలలోఉదయం 9 30 నిముషాలు కు స్వర్ణ కిరీటం గ్రామోత్సవం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అమ్మవారి స్వర్ణ కిరిటాన్ని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ,మామిడి సత్యనారాయణ,కట్టా సూర్య ప్రకాష్,మామిడి చిన్న,ఉంగరాల ఆది విష్ణు, దాసరి ధర్మ రాజు,కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్,సేరు మణికంఠ స్వామి,దేవి చౌక్ సేవకులు ఇనకోటి పెద్దులు ,ఆచంట రాజు , మంగరౌతు శ్రీనివాసరావు,రంధి రామకృష్ణ ,గండ్రేడ్డి నాని ,గండ్రెడ్డి సన్యాసిరావు ,అరిగెలా సాంబశివరావు ,కంది సూరిబాబు, బొమ్మిరెడ్డి శ్రీను, కర్రీ సూరారెడ్డి, వర ప్రసాద్, కొండ్రా సాయి రామ్ రెడ్డి, ఎలుగుబంటి వీరబాబు, ఇనకోటి శివ, ఇనకోటి వెంకటేశ్వర రావు, బలిజ బాబు రావు, సిబ్బంది, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడి-ఎక్కువ దిగుబడి

## పొలం పిలుస్తోందిలో వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన.

**నిడదవోలు,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**

అన్నదాతను ఆదుకోవడమే లక్ష్యంగా సాగులో పెట్టుబడులు తగ్గించి, పంటల దిగుబడిని, రైతన్న ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుర్గేష్ అనంతరం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటను పరిశీలించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమ లక్ష్యాలు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, సాగులో మెలకువలు, పంట ఉత్పత్తులు, ఎరువులు, పంట తెగుళ్లపై అవగాహన కల్పించడం, రైతులను చైతన్న పరిచే కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులను అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు కాకరపర్రులోని ఒక వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో పురుగుల మందు పిచికారీ చేసే ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాగు వ్యయాన్ని తగ్గించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మెరుగైన సాగు పద్ధతులు అవలంభించడం, రైతుల ఆదాయ స్థాయిని పెంచడం లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతన్నలకు వ్యవసాయానికి అయ్యే ఖర్చును తగ్గించి, దిగుబడి పెంచే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించామన్నారు. రైతాంగం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో సాగులో ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించామన్నారు. మన వ్యవసాయానికి శాస్త్రీయంగా కొత్త విధానాలు ఏం వస్తున్నాయో తద్వారా పెట్టుబడులు తగ్గించుకోవడం ఎలా, దిగుబడులు పెంచుకోవడం ఎలా అన్న అంశంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. రసాయనాలు వినియోగిస్తే సాగు ఖర్చు అధికమవుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ సాగు పద్ధతులపై రైతన్నలకు విజ్ఞానం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అందించిన సలహాలు, సూచనలు పాటిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పొలం పిలుస్తోంది అనే మాటలేదని, వ్యవసాయానికి గిట్టుబాటులేకుండా చేశారని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, జిల్లా ప్రాజెక్టు అధికారి బి తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సత్యకుమారి, మార్కెటింగ్ శాఖ అధికారి ఎన్.సునీల్, ఏడిఎ కొవ్వూరు, పి చంద్రశేఖర్, హార్టికల్చర్ ఆఫీసర్ కొవ్వూరు సిహెచ్ శ్రీనివాస్, ఉద్యానవన పరిశోధనల సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే రవీంద్ర కుమార్, ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ నరసింహారావు, తహసిల్దార్ అచ్యుత కుమార్ ,ఎంపీడీవో రమేష్, ఏవో ఎ.మేరీ కిరణ్ , ఏఈఓ ఈ మాసరమ్మ, సర్పంచి లక్ష్మీ, స్థానిక నాయకులు చిట్టూరి శేషారావు,ఎస్ నాగేశ్వరరావు, పెనుమత్స మధు, పెప్పర్ రంగా, అత్తికాల శ్రీనివాస్, జయరావు ప్రసాదు, సుబ్రహ్మణ్య వర్మ తదితరులు పాల్గొన్నారు.



# కాతేరులో బిజెపి సభ్యత్వ నమోదు

**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త , సెప్టెంబరు 24:** రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గంలో బిజెపి సదస్యత అభియాన్ (సభ్యత్వ నమోదు) కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామం ఎస్సీ కాలనీలో విప్పర్తి జ్యోతి ఇంటి దగ్గర నుంచి మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున ప్రారంభించారు. రూరల్ నియోజక వర్గ బిజెపి కో కన్వీనర్ యానాపు ఏసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో సాగిన సభ్యత్వ నమోదు సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న పలు పథకాల గురించి ప్రస్తావించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, వితంతువులకు నెలకు 30కిలోల బియ్యం,ఇంకా బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. బిజెపి సభ్యత్వం తీసుకుని దేశాభివృద్ధిలో భాగం పంచుకోవాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. యానాపు ఏసు మాట్లాడుతూ 88 00 00 2024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి, సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. సభ్యత,సంయోగ్ బి.వి.రామారావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు ఆకుల నారసవేణి, విప్పర్తి జ్యోతి, జాలిమే రత్నం, అక్క బత్తుల గంగమ్మ. స్వామి రత్న కుమారి, మద్ద కోతుల బేబీ, మద్ద గంగమ్మ, సుందరపల్లి అమ్ములు, మేల్లిమి సురేష్, వి అజయ్, పోలుమాటి గిరి, విప్పర్తి మన్నెమ్మ మద్ద వనులమ్మ, ఇనపాల చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.






## కూటమి శ్రేణులు శాంతియుత ర్యాలీ..

### - కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలి..

**అంబాజీపేట,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త..**

కలియుగ వెంకటేశ్వర స్వామి వైకుంఠధామం తిరుమల పవిత్రతను కాపాడాలంటూ అంబాజీపేటలో జనసేన, టిడిపి,బిజెపి శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు మంగళవారం రాత్రి శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల స్వామివారి ప్రసాదం లడ్డు తయారీలో చోటు చేసుకున్న పరిణామాలతో హిందూ సమాజం దిగ్భ్రాంతికి లోనయ్యిందన్నారు. తిరుమల పవిత్రత కాపాడాలంటూ జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు తెలుపుతున్నామన్నారు. హిందూహేతరులను హిందూ దేవాలయాలలో కొలువులు నిర్వహించకుండా నిరోధించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక నాలుగు రోడ్ల సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ రోడ్డు, బస్ స్టేషన్ రోడ్డు, అమలాపురం రోడ్డు,పెద్దవీధి రోడ్డుల మీదుగా శాంతియుత ర్యాలీ చేపట్టారు.

## ప్రగతిలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

**గండేపల్లి సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):**




ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ స్థాపించిన డాక్టర్ వి కే ఆర్ వి రావు ని గుర్తు చేసుకుంటూ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ విద్యార్థులకు పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.వి హరినాథ్ బాబు వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్,డైరెక్టర్ అకాడమిక్స్ డాక్టర్ కే సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డాక్టర్ జి నరేష్ రాజశేఖర్ ఫణీంద్ర,ఫ్యాకల్టీ ఇంచార్జ్ ఫణి భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ నియామకం హర్షణీయం

### - టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షరీఫ్



**కొత్తపేట :** వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నెల్లూరుకు చెందిన ముస్లిం నాయకుడు ఎండి అబ్దుల్ అజీజ్ నియామకం పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ మీరాన్ షరీఫ్ హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం మంగళవారం కొత్తపేటలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా, నెల్లూరు కార్పొరేషన్ మేయర్ గా అజీజ్ ఎంతో సమర్థవంతంగా పనిచేశారన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ బోర్డును అభివృద్ధి పథంలో నడిపిస్తారని షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖపై సమీక్ష జరిగిన తర్వాత బోర్డ్ చైర్మన్ నియామకం జరగడం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు.




## ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడల దోహదం ఎమ్మెల్యే సత్య ప్రభ

**శంఖవరం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

క్రీడలు మన వ్యక్తిగత జీవితాల్లో ఒక భాగం కావాలని, ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వ రుపుల సత్యప్రభ పేర్కొన్నారు. శంకవరం మండలంలోని కత్తిపూడి లో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 14 మరియు 17 క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పాఠశాలలో గల సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు .ఈ సందర్భంగా జెండాను ఎగరవేసి శాంతి కపోతాన్ని ఎగరవేసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని తద్వారా మానసిక శారీరక దృఢత్వం పెంపొందించుకుని ఉత్సాహంగా ఉండవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు పై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు అనంతరం వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్ టి యు సి అపాధ్యక్షులు ఎంఎస్ శివ సీనియర్ టిడిపి నేత పర్వత సురేష్ బద్ది రామారావు ఉల్లి వీరభద్రరావు గాబు కృష్ణ క్యాలంగి జనార్ధన్ కంచి బో యిన శ్రీను క్రీల్ కమిటీ చైర్మన్ ఇసారాపు సురేష్, బొమ్మిడి సత్తిబాబు గాబు శివ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, కరణం సుబ్రమణ్యం, బిజెపి నాయకులు సింగిల్దేవ్ సత్తిరాజ్, మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాస్, పి ఈ టి లు తోట వెంకటరాజు, శ్రీనివాస్ చంటి ఉపాధ్యాయులు తోట సీతారామయ్య నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మనోభావలను దెబ్బతీస్తే సహించేది లేదు

### - శ్రీవారి లడ్డు కల్తీపై గొల్లప్రోలులో కూటమి నాయకులు

**గొల్లప్రోలు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరగడంపై గొల్లప్రోలులో కూటమి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలకులు వికృత పోకడల ఫలితంగా తిరుపతి దేవస్థానం అపవిత్రమైందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడినందుకు నిరసనగా గొల్లప్రోలు రైల్వే స్టేషన్ ఆవరణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద 11 రోజులపాటు ప్రాయశ్చిత దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వేంకటేశ్వరస్వామి క్షమాపణ దీక్షకు మద్దతుగా ఈ దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.



వెంకటేశ్వర స్వామి వారికి పూజ చేసి క్షమాపణ వేడుకొనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను,హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గత పాలకులు వికృత పోకడల ఫలితంగా తిరుపతి లడ్డు అపవిత్రమైందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన వెంకటేశ్వర స్వామి క్షమాపణ దీక్షకు మద్దతుగా స్వామి వారికి పూజ చేసి క్షమాపణలు వేడుకోనే కార్యక్రమాలు చేయడం జరిగింది. లడ్డు కల్తీకి వారిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే,చర్యలు అలాగే అన్నవరం,సింహాచలం తదితర దేవాలయాల్లో ప్రసాదం కల్తీ జరక్కుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగు దేశం,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గత ఐదేళ్లు ఒక రాక్షసుడితో పోరాడాం

### - సర్వసభ్య సమావేశంలో టీడీపీ నేతలు

**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త,సెప్టెంబర్ 24 :**

గత ఐదేళ్లూ మనమంతా జగన్ అనే ఒక రాక్షసుడితో పోరాటం చేశామని, పోరాటంలో విజయం సాధించిన తరువాత ప్రజలకు ఆ రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని తెలుగుదేపార్టీ నేతలు అన్నారు. స్థానిక ఆనంద రీజెన్సీలో రాజమండ్రి సిటీ నియోజకవర్గ టీడీపీ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి నేతలంతా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మనందరి కష్టం వల్ల ఘన విజయం సాధించామన్నారు. ఈ ఘన విజయం అందరి సహకారం వల్లే సాధ్యమైందన్నారు. ఆ ఎన్నికలు ఒకఎత్తయి రాష్ట్రం మొత్తం రాజమండ్రి వైపు చూసేలా ఇక్కడి రాజకీయం జరిగిందన్నారు. మహిళల భద్రత కోసం మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రశాంతమైన నగరం కోసం కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తాము రాజకీయంగానే కాకుండా తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కూడా పేదలను ఆదుకుంటున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసు చాలా ముందు చూపు ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానం వల్లే ఇంతటి ఘన విజయం ఆయన సొంతమైందన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేశారన్నారు. రాజమండ్రి గడ్డ టీడీపీ అడ్డా అని మరోసారి నిరూపితమైందన్నారు. 100 రోజుల పాలనలోనే ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం మంచి ఖ్యాతి గడిచిందన్నారు. నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టిఎన్‌టియూసీ జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాన్ భాషా, జాంపేట కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్ తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కొండను నీవే రక్షించుకో" నీ ఇంటి దొంగలను నీవే శిక్షించుకో"

**గోకవరం: సెప్టెంబర్ 24 ప్రభాత వార్త**

ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేకెత్తించిన తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయమై సనాతన ధర్మ ప్రబోధన స్వచ్ఛంద సమితి స్పందిస్తూ ఓ ఏడు కొండలవాడా వెంకటరమణ "నీ కొండను నీవే రక్షించుకో" "నీ ఇంటి దొంగలను నీవే శిక్షించుకో" అని చెప్పి ఐ పోలవరం క్షేత్రంలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి (స్వామికి బదులుగా అర్చక స్వామి వారికి)వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షులు అక్షింతల రాజా మాట్లాడుతూ రామావతారంలో కౌసల్య చేత గోరిముద్దలు,కృష్ణావతారంలో యశోద గోపికల చేత వెన్న ముద్దలు తిన్నటువంటి స్వామి ఈనాటి కలియుగంలో కల్తీ చేసిన ప్రసాదం తినవలసిన ఘోర పరిస్థితి ఏర్పడిందన్నారు. భక్తుల చేత నిర్వహింపబడవలసిన దైవ క్షేత్రాలు రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో చిక్కుకుంటున్నాయని దాని ఫలితమే ఈనాటి దుస్థితికి ప్రధాన కారణమని మరి ఇటువంటి పరిస్థితుల్లో స్వామివారి భక్తులమైన మేము నిస్సహాయ స్థితిలో నిలబడ్డం తప్ప అన్ని రకాలుగా బలవంతులైన నాయకులను అధికారులను ఎదిరించి నిలువరించే సాహసం చేయలేక పోతున్నాము కావున ఓ శ్రీ వేంకటేశ్వర అనంత శక్తి మయుడవు దుష్ట సంహారకుడవైన నీవే నీ కొండను రక్షించుకో నీ ఇంటి దొంగలను నీవే శిక్షించుకొ అని చెప్పి నేరుగా స్వామి వారికే వినతి పత్రాన్ని సమర్పించుకుని మా గోడు వెల్లబుచ్చుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లంగోరు పాపారావు,నంగినీడి రాంబాబు, సిద్ధా వాసు,కరిబండి వెంకటేశ్వరరావు,అడబాల నూకరాజు,కరిబండి రాధాకృష్ణ, పెద్దిరెడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఆసుపత్రిలో అవయవ దానంతో పలువురికి ప్రాణదానం...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):కాకినాడ**





అపోలో హాస్పిటల్స్ లో బ్రెయిన్ డెడ్ అయిన పోలిశెట్టి రేవంత్. శ్రీ మురహరి(19) అవయవ దానం తో పలువురికి ప్రాణ దానం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తోకలపూడి గ్రామానికి చెందిన పోలిశెట్టి సుబ్రమణ్యం తనయుడు రేవంత్ విశాఖపట్నం పరీక్ష రాయడానికి వెళుతూ మార్గ మధ్యంలో ఎర్రవరం హైవే లో 21 వ తేదీ శనివారం ఉదయం ఆక్సిడెంట్ కావడంతో కాకినాడ అపోలో హాస్పిటల్ కు తరలించారు. అపోలో హాస్పిటల్స్, కాకినాడ లో డిపార్ట్మెంట్ అఫ్ న్యూరో సర్జరీ అండ్ న్యూరాలజీ డిపార్ట్మెంట్ చీఫ్ డాక్టర్ ఎం వి కిరణ్ కుమార్ , న్యూరోలాజిస్ట్ డాక్టర్ శివ రామ గాంధీ , వైద్య చికిత్స అందించారు. పూర్తిగా బ్రెయిన్ డెడ్ అవడంతో అవయవ దానం గురుంచి వివరించారు. తండ్రి పోలిశెట్టి సుబ్రహ్మణ్యం కిడ్నీ వ్యాధి గ్రస్తులు ఐనప్పటికిని ఈకిడ్నీలు లివర్ అవయవాలు వేరొకరికి ఉపయోగపడతాయని తలచి తల్లి నాగ ప్రుష్ప, సోదరుడు ప్రవీణ్, కుటుంబ సభ్యుల అనుమతితో అవయవ దానం కు ఏర్పాట్లు చేశారు. నేత్రాలు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కు నేత్రదానం చేశారు.

కిడ్నీలు లివర్ దానం కొరకు అపోలో హాస్పిటల్స్ జీవన్ దాన్ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ నందు రిజిస్టర్ చేయగా వారు ఒక కిడ్నీ అపోలో హాస్పిటల్స్ కాకినాడకు మరొక కిడ్నీ కేర్ హాస్పిటల్స్ విశాఖపట్నం కు, లివర్ ను షీ లానగర్ కిమ్స్ హాస్పిటల్ కు కేటాయించగా అపోలో హాస్పిటల్స్ కాకినాడ లో ఆర్గాన్ హార్వెస్టింగ్ చేశారు. ఈ అవయవాలు మార్పిడి ప్రముఖ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ జి వి రావు ఆధ్వర్యంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి యూరోలాజిస్ట్, డాక్టర్ జంజ్యం మణికంఠన్ ,యూరోలాజిస్ట్ డాక్టర్ చట్లపల్లి అనిల్ కుమార్ నెఫ్రోలోజిస్ట్, అనస్తేషియా డాక్టర్స్ ప్రగడ నాగేశ్వరరావు, శర్మిష్ట పాణిగ్రాహి సహకారంతో ఈయొక్క ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు విజయవంతం నిర్వహించారు.

అపోలో హాస్పిటల్స్, యాజమాన్యం ఐ వి రమణ , జి వి ఆర్ మూర్తి అవయవాలకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలించడానికి సహకరించినందుకు జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్, సహకరించిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ యొక్క ఏర్పాట్లను అపోలో ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్లు వై . సుబ్బలక్ష్మి, నందేండ్ల లక్ష్మి సహకరించడం జరిగిందని అపోలో యూనిట్ సి ఇ ఓ ఐవి రమణ మీడియా కు తెలిపారు.





## ఈదరాడలో ఇది మంచి ప్రభుత్వం

**మామిడికుదురు.సెప్టెంబర్ 24 ప్రభాతవార్త.**

మండలం లోని ఈదరాడ గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయ్యిందని,తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా ఇచ్చిన అన్ని హామీలు తమ నాయకులు అమలు చేస్తారన్నారు. కూటమి పాలన ఏవిధంగా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, డి.పి.ఓ.రాంబాబు,ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఉండవెల్లి వీర్రాజు



**కాకినాడ,సెప్టెంబర్ 24(ప్రభాత వార్త):** కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయ ఈవో గా ఉండవల్లి వీర్రాజు చౌదరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు . అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిపి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మీడియా తెలిపారు.



## జిల్లా స్థాయి పోటీలకు కామరాజుపేట విద్యార్థులు

**గోకవరం సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):**

జల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కామరాజుపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికైనట్లు పిఈటి సిహెచ్.ఆనంద్ తెలిపారు. అండర్ 17 బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో జె.ధనలక్ష్మి, జె.లోవకుమారి,200 మీటర్ల పరుగు పందెంలో జి. లోవకుమారి.400 మీటర్ల పరుగు పందెంలో జి. లోవకుమారి,జె ధనలక్ష్మి,800 మీటర్ల పరుగు పందెంలో డి.విష్ణుప్రియ, అండర్ 14 బాలికల విభాగంలో 400మీ పరుగు పందెంలో సాయలక్ష్మి,600 మీటర్ల పరుగు పందెంలో ఆర్ బేబిసుభద్ర,పృజ ఐశ్వర్య లు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.




## కూరగాయల విత్తనాల కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ,పెరటి తోటలు పెంచుటకు మహిళకు కూరగాయల విత్తనాల కిట్లు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు మరియు మహిళలకు ఉచితంగా విత్తనాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాలని తద్వారా అధిక రాబడిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెరటి తోటల ఆవశ్యకత గురించి వివరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాజేటి సత్య భాస్కర్, ఏవో జోగిరాజు, కునపురెడ్డి సుబ్బారావు, ఖాన్ మరియు సిబ్బంది రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

**రౌతులపూడి, సెప్టెంబర్ 24 ( ప్రభాతవార్త ):** రౌతులపూడిలోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఈశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఆయన వివరించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో వరి, ఇతర పంటలో



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, సేవలను వైద్యాధికారి ముద్రగడ వీర రాఘవరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సిహెచ్ గోపి, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జొన్నాడ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ఆలమూరు మండలంలోని జొన్నాడ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన వానపల్లి రాజేష్(30),కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన వేగిరాజు సీతారామరాజు(36) అనే ఇద్దరు వ్యక్తులు ఏపీ 39 ఆర్ఏ 0774 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై రావులపాలెం వైపు నుండి తమ స్వగ్రామాలు చేరుకునే



తరుణంలో జొన్నాడ ఏటిగట్టు సమీపానికి వచ్చేసరికి అదే మార్గంలో ఏపీ 39 టీవై 5840 నెంబరు గల మత్స్యకారుల వాహనం కపిలేశ్వరం వైపుకు మలుపు తిరుగు చుండగా ద్విచక్ర వాహనదారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించి,కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఫుట్‌పాత్‌పై పాఠాలు

మంచి చేయాలన్న తపన ఉండాలే కానీ.. మనసు ఎన్నో దారులు చూపిస్తుంది అంటారు ఉమాశర్మ. ఆ ఆలోచనతోనే మురికివాడ చిన్నారులకు ఫుట్‌పాత్‌పై పాఠాలు చెబుతున్నారు. వారి జీవితాల్ని తీర్చిదిద్దుతున్నారు. వారి గూర్చి తెలుసుకుందాం.



ఉమది గుజరాత్‌లోని ఆనంద్. నలుగురు తోబుట్టువుల్లో తనే పెద్ద. చేసే ప్రతి పనిలోనూ బాధ్యత వెతుక్కోవడం చిన్నప్పటి నుంచీ ఆమెకు అలవాటు. పేదరికాన్ని జయించాలంటే చదువే మార్గమని చిన్నవయసులోనే వీధిలైట్ల వెలుగులో చదువుకుంటూ పాఠశాల విద్యను పూర్తి చేశారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీలో పిజి చేసి బంగారు పతక విజేతగా నిలిచారు. ఆపై సౌరాష్ట్ర యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పూర్తి చేసి ఓ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరారు.

కాలేజీకి వెళ్లేందుకు రోజూ ఆనంద్‌లోని సర్దార్ పటేల్ రాజ్‌మార్గ్ నుంచి వెళ్తుంటారు ఉమ. అలా ఓ రోజు రోడ్డుపై ఇటుక ముక్కతో అక్షరాలు నేర్చుకుంటోన్న కొందరు పిల్లలు కనిపించారు. అది చూసి ఆది.. వారితో మాట్లాడారామె. ఆ చిన్నారులకు చదువుపై ఉన్న ఆసక్తి గమనించి వాళ్లకి సరైన మార్గ నిర్దేశం అవసరమనీ, కెరిర్‌ని నిర్మంచుకోవడంలో తాను సాయపడాలనీ నిర్ణయించుకున్నారు. అందుకు ఫుట్‌పాత్‌నే పాఠశాలగా మార్చేశారు. అప్పటి నుంచి రోజూ సాయంత్రం పూట ఆ పిల్లలకు గుజరాతీ, గణితం, ఆంగ్లం, సైన్స్ వంటి అంశాలెన్నో నేర్పించడం ఆరంభించారు.



నలుగురైదుగురితో మొదలైన ఈ కార్యక్రమంలో మరికొంతమందీ చేరారు. దాంతో తను చేస్తోన్న పనికి చట్టబద్ధతా అవసరమే అని భావించి సిన్‌చాన్ ఫౌండేషన్‌ని 2018లో రిజిస్టర్ చేయించారు. దీని కింద ఇప్పటివరకూ వందల మంది విద్యార్థులకు పాఠాలు నేర్పిస్తున్నారు. దాతలూ సాయపడటంతో తరగతులకు హాజరయ్యేవారికి ఆహారం అందిస్తున్నారు. మూడునెలలకోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదట్లో చదువు చెబుతాను రండి అని పిల్లల్ని పిలిస్తే సరదాగా అంటున్నా అనుకున్నారు. చిన్నారులు రావాలనుకున్నా తల్లిదండ్రులు భయపడ్డారు. కానీ, నెమ్మదిగా నా ఆలోచన వారికి చెప్పి ఒప్పించా. రోజూ క్రమం తప్పకుండా అక్కడ స్కూలు నిర్వహిస్తుండటం చూసి.. నమ్మడం మెదలుపెట్టారు. ఇలా ఇక్కడే అక్షరాలు నేర్చుకున్న కొంత మంది పిల్లలు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. మరికొందరు ఇప్పటికే పది పూర్తి చేసుకుని భవష్యత్తులో ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని దారులు వేసుకుంటున్నారు. ఒక ఉపాధ్యాయురాలిగా ఇంతకు మించిన సంతృప్తి జీవితానికి ఏముంటుంది అంటారు ఉమా శర్మ. □

# అందాల పోటీల్లో మెరిశారు..

ఇద్దరూ గుజరాతీ అమ్మాయిలే! ఇరువురి కలా రంగుల ప్రపంచంలో ఎదగాలనే! దానికోసం ఎంతో శ్రమించారు. అంతర్జాతీయ వేదికపై మెరిశారు. అందరినీ వెనక్కినెట్టి అందాల కిరీటాలు సాధించారు. రియా సింఘా.. మిస్ యూనివర్స్ ఇండియాగా నిలవగా.. ధ్రువీపటేల్.. మిస్‌న ఇండియా వరల్డ్‌వైడ్ టైటిల్‌ని అందుకుంది. వాళ్లిద్దరి ప్రయాణమిదీ..



**వైఫల్యాలు దాటిన విజేత...**

సిగ్గరి.. నలుగురిలో పేరు చెప్పడానికీ భయపడేదట రియా సింఘా. మిగతా అందరూ ధైర్యంగా స్టేజీ ఎక్కుతున్నప్పుడు నేనే ఎందుకు ఇలా? వాళ్లు చేయగలుగుతున్నప్పుడు నేనెందుకు చేయలేను అని ఓ రోజు తనని తానే ప్రశ్నించుకుందట. ఆ క్షణం నుంచీ మంత్రం వేసినట్లుగా తన బిడియం, భయం దూరమయ్యాయి అంటుంది 18 ఏళ్ల రియా సింఘా. ఈమెది గుజరాత్, నాన్న బ్రిజేష్ సింఘా వ్యాపారి. అమ్మ రీటా. మోడలింగ్‌పై మనసు పారేసుకుని స్కూల్లో ఉండగానే ఈ రంగంలోకి అడుగుపెట్టింది రియా. ఇక్కడ రాణిస్తూనే అందాలపోటీల వైపు వచ్చింది. మిస్ టీన్ గుజరాత్‌గా గెలిచింది. ఆ ఆనందంతో స్పెయిన్‌లో జరిగిన టీన్ యూనివర్స్ పోటీలకు వెళితే భాష, ఆహారం, సంస్కృతి పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా ఆరోస్థానంలో నిలిచింది. ఆపై ముంబయిలో మరో పోటీలో పాల్గొని రన్నరప్‌గా నిలిచింది. ఈ వైఫల్యాలు ఆమెను నిరాశ పరచకపోగా సాధించగలనన్న ధీమానిచ్చాయి. అందుకే తరవాతి పోటీలో 'మిస్ టీన్ ఎర్త్ 2023'గా నిలిచింది. అప్పటివరకూ సొంత టీమ్ లేదు. తన దుస్తులనూ తనే రూపొందించుకునేదట. తనని తాను మార్చుకుంటూ కొద్దిపాటి శిక్షణతో ఇక్కడివరకూ రావడం తనలో ఆత్మవిశ్వాసం నింపింది అంటుంది రియా. తాజాగా అదే ఆత్మవిశ్వాసంతో మిస్ యూనివర్స్ ఇండియా 2024 టైటిల్‌ని గెలుచుకుంది. 51మందిని వెనక్కి నెట్టిమరీ కిరీటాన్ని సొంతం చేసుకుంది. అంతేకాదు, అంతర్జాతీయ వేదికపై భారత్ తరఫున మిస్ యూనివర్స్ కిరీటం కోసం పోటీపడే అవకాశాన్ని దక్కించుకుంది. అన్నట్టూ రియా చదువులోనూ ముందే! పర్‌ఫార్మెన్స్ ఆర్ట్స్‌లో బ్యాచిలర్స్ చదువుతున్న తను కాలేజీ అంబాసిడర్ కూడా. ప్రతిదానికీ సందేహిస్తూ కూర్చుంటేనే ఆగిపోతాం. ఒక్కసారి చేయగలం అని ధైర్యంగా ముందుకెళ్లండి ఎందులోనైనా రాణించగలం. కొత్త పాఠాలు నేర్చుకోగలం అనే రియా నటి.. ఇంకా టెడెక్స్ స్పీకర్ కూడా. అంతర్జాతీయ పోటీలో వందమందిని వెనక్కి నెట్టి, మిస్ యూనివర్స్ కిరీటాన్ని దేశానికి తేవడమే తన లక్ష్యమంటోంది. ఆల్ ద బెస్ట్ చెబుదామా?

**మనం మనలాగే ఉండాలి:**



వెండితెరపై మెరవాలనే కల, యూనిసెఫ్ అంబాసిడర్‌గా సేవలు అందించాలనే ఆశయం 24 ఏళ్ల ధ్రువీపటేల్‌ది. తాజాగా న్యూజెర్సీలోని ఎడిసన్‌లో నిర్వహించిన అందాల పోటీల్లో మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ 2024గా నిలిచిందీమె. ధ్రువీపటేల్ కుటుంబం గుజరాత్ నుంచి అమెరికాకు వలస వెళ్లింది. కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ కోర్సు చదువుతున్న ఈమెకు చిన్నప్పటి నుంచి ఫ్యాషన్ రంగంపైన ఆసక్తి. దీంతో ఎనిమిదో ఏట నుంచే అందాల పోటీ వేదికలపై మెరిసేది. అయితే పాఠశాల నియమాల మేరకు తనకెంతో ఇష్టమైన ఫ్యాషన్ రంగానికి తాత్కాలికంగా దూరమైంది. కాలేజీకొచ్చాక చదువుతో పాటు తన అభిరుచిని కొనసాగించింది. పలు అందాల పోటీల్లో పాల్గొంటూ విజేతగానూ నిలుస్తూ వస్తోంది. మిస్ ఇండియా న్యూ ఇంగ్లండ్ సహా పలు టైటిల్స్‌నూ సొంతం చేసుకుంది. అలా అమెరికాలోని భారతీయులకు నిర్వహించే మిస్ ఇండియా వరల్డ్‌వైడ్- 2024 పోటీల్లో పాల్గొని అందాల కిరీటాన్ని కైవసం చేసుకుంది. బాల్యం నుంచి ఫ్యాషన్‌పై ఉన్న ఆసక్తిని చదువుకోసం కొన్నాళ్లు పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత చదువును, నా కలలను సమన్వయం చేస్తూ పోటీ ప్రపంచంలోకి నా ప్రయాణాన్ని ప్రారంభించా. గతంలో ఎన్నో పోటీల్లో పాల్గొన్న అనుభవం ఉంది. అయితే ప్రపంచవేదికపై దక్కించుకున్న ఈ కిరీటం నాకెంతో అపురూపం. ఈ గెలుపు నాకు దక్కిన గౌరవం. ఈ విజయాన్ని కిరీటంకన్నా ఎక్కువగా భావిస్తున్నా. ఇతరులకూ మనకూ తేడాలెన్ని ఉన్నా మనకోసం మన ప్రయత్నం మాత్రం మానకూడదు. ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే విజయం మనదే అవుతుంది. నా ముగ్గురు తోబుట్టువులతో కలిసి ఇంటి నుంచి -3డి ఛారిటీస్' ఎన్జీవో ద్వారా ప్రపంచవ్యాప్తంగా విరాళాలను అందేలా కృషి చేస్తున్నాం. కష్టంలో ఉన్నవారికి చేయూతనివ్వాలనేదే నా లక్ష్యం. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తానంటోందీమె. □

# పిల్లల కోసం ఇవి అడగాలి !

**పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చే దాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలంటారు** పెద్దవాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించి ఏ విషయాలు అడగాలో తెలుసుకుందాం..



**ఏడాది లోపు..** చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? ఈ విషయంలో ఏవైనా నియామాలు పాటించాలి?



- బేబి సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- .డైపర్లను వాడచ్చా? ఒకవేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసారి మార్చాలి?
- పాపాయికి విటమిన్ డి సరిపడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?
- బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

1-4 ఏళ్ల లోపు వారికి : పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?

- పాటీ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

3. సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?

- వయసుకు తగ్గ బరువు ఉందా?
- ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి. అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- . ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి.

వీటితోపాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. □

# అమ్మాయి టీనేజీ దశలోకి చేరుతోందా?



**రజస్వల వయసుకి చేరవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం.** హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరువవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికీ ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం వంటివి చేస్తే మంచిది.



- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీసియంతో పాటు సి, ఇ, కె.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం.. ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.
- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మాయిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- . టీనేజ్‌లోకి ప్రవేశించే అమ్మాయిల్లో ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడక పోతే.. బాదం/కొబ్బరి/ సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు, సెరల్స్, వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- . శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు, పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు.

.□

# షజవాన్ చట్నీ

మనలో చాలా మందికి షజవాన్ రైస్ అంటే మహా ఇష్టం. సూపర్ మార్కెట్‌కి వెళ్లినప్పుడల్లా ఓ సీసా కొనుక్కొచ్చి రైస్ చేసుకుంటాం. దాన్ని ఇంట్లోనే చేసుకోవచ్చు.



అందుకోసం.. 50 గ్రాముల పండుమిరపకాయలు, రెండు టేబుల్ స్పూన్ల నూనె, అల్లం రెండంగుళాల ముక్క టొమాటో కెచప్ మూడు టేబుల్ స్పూన్లు పంచదార మూడు చెంచాలు, మిరియాల పొడి, వెనిగర్, సోయాసాస్ చెంచా చొప్పున, చారెడు వెల్లుల్లి రెబ్బలు, కొత్తిమీర తరుగు రెండు చెంచాలు, రుచికి సరిపడా ఉప్పు అవసరమవుతాయి. పండుమిరపకాయలను నీళ్లలో వేసి రెండు నిమిషాలు తెర్లించి, నీళ్లు వార్చేసి, గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి రెబ్బలను సన్నగా తరగాలి. అల్లం పొట్టు తీసి, మరింత సన్నగా తరగాలి. కడాయిలో నూనె వేడయ్యాక వెల్లుల్లి, అదికాస్త వేగాక అల్లం తరుగు వేయాలి. దోరగా వేగనిచ్చి కొత్తిమీర, పండుమీర్చి ప్యూరీ, ఉప్పు, మిరియాల పొడి, పంచదార, టొమాటో కెచప్, వెనిగర్, సోయాసాస్ జతచేసి.. ఐదారు నిమిషాలు ఉడికించాలి. అంతే.. రుచికరమైన షజవాన్ చట్నీ తయారైపోతుంది. చల్లారిన తర్వాత తడి లేని సీసాలో భద్రం చేస్తే.. ఎప్పుడంటే అప్పుడు షజవాన్ రైస్ చేసుకోవచ్చు. □

# పులియబెట్టే మూతలు !



కొంత మంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం.. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్టడానికి మూతలు అందుబాటులోకి వచ్చాయి. వీటినిఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి. □



# రోజూ మస్కారా వాడాల్సొస్తే ?

**కను రెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. ఒకవేళ వాడాల్సివస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.**

- కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా ఒతుగ్గా, అందంగా కనిపిస్తాయి.
- ఫార్మాల్డిహైడ్, సింథటిక్.. వంటి రసాయానాలు/పదార్థాలు ఉపయోగించి తయారుచేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు.



- సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే ఆరు నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి. వాటి గడువు తేదీ ఎప్పటి వరకు ఉంది. వంటి విషయాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాల్సి ఉంటుంది.
- కనురెప్పలు ఒత్తుగా పెరగాలన్నా, మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియామాల్లోనూ పలు మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో 'డి', 'ఇ' విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు.. వంటివి ఎక్కువగా తీసుకోవాలి.



- మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం బయట దొరుకుతున్నాయి. వాటిలో నాణ్యమైనది ఎంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.
- . కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్నప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించుకోవడం మర్చిపోవద్దు.
- అలాగే మస్కారా బ్రష్‌లను కూడా వాడిని ప్రతిసారీ శుభ్రం చేయాల్సిందే! ఇదేం పెద్ద పని కాదు. సింపుల్‌గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. □

# భక్తుడి కోసం భగవంతుడు

ఆధ్యాత్మికం

భగవంతుడు భక్తప్రియుడు. భాగవతుల హృదయమే ఆయనకు మందిరం. తనను నమ్మిన వారిని తప్పకుండా రక్షిస్తాడు. పురాణేతిహాసాలు ఈ విషయాన్ని కథల రూపంలో మనసుకు హత్తుకునేలా వివరించాయి. భక్తులందరూ భగవంతుడికి కన్నబిడ్డలే. ఎలాంటి విభేదాలూ ఉండవు. భక్తుడికీ, భగవంతుడికీ నడుమ ఏవీ అడ్డురావు. ఎవరిని, ఎప్పుడు ఏ విధంగా ఆదుకోవాలో స్వామికి బాగా తెలుసు. రామదాసు, కనకదాసు-ఇద్దరూ భక్తులే. ఒకరు రాముణ్ణి, ఇంకొకరు కృష్ణుణ్ణి నమ్ముకున్నారు. ఉడుపి బాలకృష్ణుణ్ణి కనులారా చూసి ఆనందించాలి అనుకున్న కనకదాసు బయల్దేరాడు. ఆనాటి ఆచారాలను బట్టి ఆయనకు దేవాలయ ప్రవేశం కలగలేదు. జాత్య హంకారులు కనకదాసును, కట్టేసి, కనీసం నోరారా శ్రీకృష్ణుని పిలవడానికి వీల్లేకుండా హింసించారు. అయినా కనకదాసు వెనకాడలేదు. గళమెత్తి పాడాడు. ప్రహ్లాదకుమారుణ్ణి తండ్రి హిరణ్యకశిపుడు 'ఏడీ శ్రీహరి' అని గర్జించగా.. ఇందు గలడు, అందు లేదు అనే సందేహం లేకుండా స్తంభం లోంచి నరహరిగా ప్రత్యక్షమయ్యాడు సర్వాంతర్యామి అయిన శ్రీహరి. లోకకంటకుడైన హిరణ్యకశిపుని తుదముట్టించి, తన భక్తుణ్ణి రక్షించాడు. దేవతలు ఆనందంతో పూలవర్షం కురిపించారు. ఇక గజేంద్రుడు మొసలినోట చిక్కి నువ్వే నాకు దిక్కు అని మొరపెట్టుకున్నాడు. వెంటనే వైకుంఠం నుంచి హరి దిగివచ్చి ఏనుగును మొసలి బారినుంచి రక్షించి, మోక్షప్రాప్తి కలిగించాడు. కనుకదాసు కూడా ఆ గజేంద్రుడిలా నీవే శరణని ప్రార్థించాడు. దేవా! తలుపు తీసి, నీ దర్శనభాగ్యం కలిగించు అని ఎలుగెత్తి పిలిచాడు. ఆలయంలో ఘనంగా పూజలు జరుగుతున్నాయి. ఇంతలో ఒక వింత జరిగింది. అహంకారాల అడ్డు గోడ బద్దలయ్యింది. స్వామి వెనుదిరిగి కనుకదాసుకు దివ్యరూప సందర్శనం ప్రసాదించాడు. కరిరాజు కోసం హడావుడిగా విష్ణువు బయల్దేరినప్పుడు.. వైకుంఠపురంలోకి పరివారం అంతా కదిలి వచ్చినట్లు ఉడుపి క్షేత్రంలోని కృష్ణ విగ్రహం తిరిగిన దిశలో హారతి పళ్లేలు, తీర్థప్రసాదాలు మలుపు తిరిగాయి. గుడిగంటలు గణగణమోగాయి. భక్తి మహిమ ప్రపంచానికి మరోసారి నిరూపితమైంది. భక్తి ఉన్నచోట జ్ఞానవైరాగ్యాలూ ఉంటాయి. భక్తులు జీవన్ముక్తులు అవుతారు.

25-9-24 TERA PAGE 8:25-9-24 TERA PAGE 8.qxd 9/24/2024 8:16 PM Page 1



# 'దేవర' అందరికీ కన్నుల పండుగలా ఉంటుంది

మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం దేవర. కొరటాల శివదర్శకత్వం వహించారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కొరటాల శివ దేవర సినిమా గురించి ఆసక్తికర మైన విషయాలను తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ, దేవర సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఎగ్జామ్ రాసిన తర్వాతరిజల్ట్ కోసం వెయిట్ చేసేటప్పుడు ఉండే ఎగ్జయిట్‌మెంట్, నెర్వస్‌నెస్ ఏదైనా అనుకోవచ్చు. మనసులో అలాఉంది. ప్రతి సినిమా రిలీజ్‌కు ముందే ఉండేదే. దేవర మూవీ కథ అంతా పిక్షనల్. ఎక్కడా నిజ ఘటనలను ఆధారంగా చేసుకోలేదు. మనిషికి మితిమీరిన ధైర్యం కూడా కరెక్ట్ కాదు. అది మూర్ఖత్వం అవుతుంది. మనకు తెలియకుం డానే మనలో ఓ భయం ఉంటుంది. దాన్ని గౌరవించాలని చెప్పటమే దేవర కథ. భయం లేకుండా ఉండాలనుకోవడం తప్పు. లా ఆఫ్ ల్యాండ్ అనేది ఒకటి ఉంటుంది కదా. ఎన్టీఆర్‌తో జర్నీ ఎప్పుడూ నాకు స్పెషలే, ఏ విషయం అయినా ఆయనతో డిస్కస్ చేసిన ప్పుడు బాగున్నా, బాగోలేకపోయి నా డిప్లొమెటిక్‌గా సమాధానం చెప్పారు. ఓపెన్‌గా మనసులో ఉన్న భావాన్ని చెబుతారు. దేవర లైన్ చెప్పినప్పుడు ఆయన స్పందించిన తీరుతోనే నెక్ట్స్ లెవల్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. దేవర సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి 6నెలలు సమయం తీసుకున్నాం. సముద్రంపై ఎలా షూట్ చేయాలి. అక్కడ లైటింగ్ వేరియేషన్స్ ఉంటాయి. మనం సముద్రాన్ని ఎలా క్రియేట్ చేసుకోవాలి.




# 'కన్నప్ప' నుంచి ఐశ్వర్య 'మారెమ్మ' లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. విష్ణు చెప్పినట్లుగా ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. కన్నప్ప మూవీ నుంచి రివీల్ చేస్తున్న క్యారెక్టర్లు, వారి ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి,మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్ పాత్రలకు సంబంధించి లుక్‌ను విడుద చేశారు. గతవారం కన్నప్ప నుంచి విధేయుడు, స్నేహితుడు అంటూ తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి లుక్‌ను రిలీజ్‌చేశారు. ఈ సోమవారం కన్నప్ప నుంచి మారెమ్మ పాత్రకు సంబంధించిన లుక్‌ను రిలీజ్ చేశారు. నటి ఐశ్వర్య ఈ మారెమ్మ లుక్‌లో అందరినీ భయపెట్టేలా ఉన్నారు. అడివిని పీడించే అరాచకం మారెమ్మ కుతంత్రమే ఆమె మంత్రం అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద నుంచి హైప్ ఏర్పడింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదల కానుంది.






# 'సత్యం సుందరం' ప్రెస్‌మీట్

హీరో కార్తి, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంది రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో కార్తి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.




**సత్యం సుందరం ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయింది? కథ ఎలా ఉండబోతోంది?**

96 సినిమా తర్వాత డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చేస్తున్న సినిమా ఇది. 96కి చాలా ఫాలోయింగ్ ఉంది. దాదాపు ఆరేళ్ల తర్వాత ఆయన నుంచి వస్తున్న సినిమా. రెండేళ్ల క్రితం నా కోసం ప్రేమ్ దగ్గర ఓ కథ ఉందని నా ఫ్రెండ్ చెప్పారు. కానీ ఆయన నాకు చెప్పడానికి భయపడుతున్నారు. నేనే మెసేజ్ చేశాను. అప్పుడాయన ఈ స్క్రిప్ట్‌ని చదవమని ఇచ్చారు. స్క్రిప్ట్‌ని ఒక అద్భుతమైన నవల రాశారు. మొత్తం చదివాను. చాలా చోట్ల ఆనందంలో కన్నీళ్లు వచ్చాయి అన్నారు.

**ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న కోర్ ఎలిమెంట్ ఏమిటి?** అన్ కండీషనల్ లవ్. మనకి ఫ్యామిలీ నుంచే అన్ కండీషనల్ లవ్ దొరుకుతుంది. అలాంటి అన్ కండీషనల్ లవ్‌ని చూపించే సినిమా ఇది. మన కల్చర్, రూట్స్‌కి సంబంధించిన స్టోరీ. చాలా మంచి హ్యూమర్ ఫీలింగ్ ఉన్న ఎమోషనల్ కంటెంట్. చాలా చోట్ల హ్యాపీ టియర్స్ వస్తాయి. ఊపిరి సినిమా చూసినప్పుడు చాలా బ్యూటీఫుల్ ఎమోషన్ ఉంటుంది కదా, అలాంటి హ్యాపీ ఎమోషన్ ఉన్న కథ. **తెలుగులో కంటే తమిళ్ ఒక రోజు ముందు రావడానికి కారణం?** తెలుగు దేవర ఉంది. అది చాలా పెద్ద సినిమా. మా సినిమా రోజు తర్వాత రావడం బెట్టర్. రెండు చాలా డిఫరెంట్ ఫిలిమ్స్. అది ఒక వార్ లా ఉంటుంది. మాది సీతమ్మ వాకిట్లో లాంటి సినిమా. **మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** ఒక చిన్న పల్లెటూరులో శారీ షాప్ నడిపే ఇన్నోసెంట్ లాంటి క్యారెక్టర్. తనకి లైఫ్ మీద ఎలాంటి అంచనాలు ఉండవు. చాలా చలాకీగా మాట్లాడే క్యారెక్టర్. చాలా సింపుల్ అండ్ బ్యూటీఫుల్ క్యారెక్టర్. **గోవింద్ వసంత్ మ్యూజిక్ గురించి?** గోవింద్ వసంత్ మంచి కంపోజర్. ఈ కథ విని, ఈ సినిమా నా ట్యాలెంట్‌ని ఛాలెంజ్ చేస్తుందని అన్నారు. ప్రతి సాంగ్ మీనింగ్ ఫుల్‌గా ఉంటుంది. నేపథ్య సంగీతం హంటింగ్‌గా ఉంటుంది. మ్యూజిక్ మన చైల్డ్ డేస్‌కి తీసుకెళుతుంది. సి ప్రేమ్ కుమార్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది? ఆయన చాలా ప్లానింగ్‌తో ఉండే డైరెక్టర్. ప్రతిది రెడీగా ఉంచుతారు. ఆయనకి గొప్ప అండర్ స్టాండింగ్ ఉన్న డైరెక్టర్. అద్భుతమైన మాటలు రాశారు. ఈ కథ చదివినప్పుడు ఎలాంటి ఫీలింగ్ ఉండేదో యాక్ట్ చేసినప్పుడు కూడా అదే ఫీలింగ్ వచ్చింది. **సూర్య ఈ ప్రాజెక్ట్‌లో ఇన్వాల్ అయ్యారు?** సినిమా ప్రొడ్యూస్ చేయడం వరకే కానీ అన్నయ్య ఇన్వాల్ అవ్వరు. ఒక రోజు మాత్రం రాత్రి షూటింగ్‌కి రోలెక్స్ వచ్చారు. **ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగులో రిలీజ్ చేయడం గురించి?** సునీల్ ఈ సినిమా చేయాలని అడిగనప్పుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. ఆయన రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఆయన జడ్జ్మెంట్‌పై నాకు నమ్మకం ఉంది.

# 'లవ్ యువర్ ఫాదర్' షూటింగ్ పూర్తి

మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్‌పై కిషోర్ రాఠీ, మహేష్‌రాఠీ, ఏ.రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో శ్రీహర్ష, కషిక్ కపూర్ జంటగా వస్తున్న సినిమా లైఫ్ (లవ్ యువర్ ఫాదర్). ఎస్.పి.చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. దర్శకుడు పవన్ కేతరాజు మాట్లాడుతూ, కొడుకు బాధ్యత తీర్చేందుకు, తండ్రి పడే ఆరాటం తండ్రి కోసం కొడుకు చేసే పోరాటం మా ఈ లైఫ్ సినిమా. కథ అంతా కాశి బ్యాక్ డ్రాప్‌లో జరుగుతూ శివతత్వాన్ని చూపించే చిన్న ప్రయత్నం చేశామన్నారు.

ఒకమంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాగా ఈ సినిమాని తీస్తున్నాం. హీరో శ్రీహర్ష మొదటి సినిమ అయినా చాలా బాగా నటించాడు అన్నారు. కొరియోగ్రాఫర్ మోయిన్ మాట్లాడు తూ, ఈ సినిమాలో 5 సాంగ్స్ నేనే కొరియోగ్రఫీ చేశాను. నన్ను నమ్మి సింగిల్ కార్డ్ కొరియోగ్రఫీ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్‌కి ప్రొడ్యూసర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ కషిక కపూర్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాకుఅవకాశం ఇచ్చిన మా డైరెక్టర్‌కి ప్రొడ్యూ



సర్స్‌కి కృతజ్ఞతలు అన్నారు. హీరో శ్రీహర్ష మాట్లాడుతూ లైఫ్ తండ్రి కొడుకుల మధ్య బంధాన్ని చూపించే ఒకమంచి సినిమా. ఈ సినిమా షూటింగ్ లాస్ట్ డే. సినిమ అయితే చాలాబాగా వచ్చింది అన్నారు. నిర్మాతఅన్నపరెడ్డి రామస్వామి రెడ్డి మాట్లాడుతూ, ఆరునెలల క్రితం ఈసినిమా షూటింగ్ స్టార్ట్ చేశాం. షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకున్నాం. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ పవన్, సినిమాటోగ్రఫీ శ్యామ్, మ్యూజిక్ మణిశర్మ చాలా కష్టపడ్డారు అన్నారు. నటీనటులు: శ్రీహర్ష, కషిక కపూర్, ఎస్.పి.చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య తదితరులు.

# 'జటాధర' సెకండ్ పోస్టర్ రిలీజ్

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తోన్న నవ దళపతి సుధీర్ బాబు కథానాయకుడిగా రూపొందుతోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. అనౌన్స్‌మెంట్ నుంచి పాన్ ఇండియా సినీ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఈ చిత్రం 2025 శివరాత్రి విడుదలకు సన్నద్ధమవుతోన్న విషయం విదితమే. ఈ సినిమా నుంచి విడుదలైన కొత్త పోస్టర్ సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచుతోంది. పౌరాణిక, ఫాంటసీ, డ్రామా అంశాల కలయికగా ఈ చిత్రం తెరకెక్కుతోందని విడుదలైన పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతుంది. అలాగే అందులో సుధీర్ బాబు సరికొత్త లుక్‌తో, శక్తివంతమైన పాత్రలో కనిపించబోతు న్నారని తెలుస్తుంది. ప్రేరణ అరోరా సమర్ప ణలో సుధీర్ బాబు ప్రొడక్షన్ బ్యానర్‌పై జటాధర చిత్రం ఇండియన్ సినిమాల్లో ఓ బెంచ్ మార్కును క్రియేట్ చేసే లా రూపొందుతోంది. ఈ తరహా చిత్రాల రూపకల్పనకు ఇది నాంది పలికేలా కనిపిస్తుంది. సూపర్ నేచురల్‌శక్తితో అదరగొట్టే లుక్‌లో సుధీర్ బాబు కనిపిస్తున్నారు. అభిమానులు పోస్టర్‌ను చూసి సినిమాలో తన పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై ఇప్పటికే ఊహాగానాలు చేస్తున్నారు అన్నారు. నవ దళపతి సుధీర్‌బాబు మాట్లాడుతూ, జటాధర ఫస్ట్ లుక్ పోస్టర్‌కు వచ్చిన ఆదరణ వచ్చిన చూసి ఆశ్చర్య పోయాను. ఇంత గొప్ప స్పందన రావడంతో సంతోషమేసింది. ఆ సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమాలోకి అడుగుపెట్టడం అనేది ఓ సరికొత్త ప్రపంచాన్ని నాకు పరిచయం చేసింది. నాకు ఇది ఎప్పటికీ మరచిపోలేని అనుభవం. శాస్త్రీయత, పౌరాణిక అంశాల కలయిక స్క్రిప్ట్‌ను రాశాను. ఈ రెండు జోనర్స్‌కు చెందిన ప్రపంచాలను రేపు ఆడియెన్స్ వెండితెరపై చూస్తున్నప్పుడు ఓ సరికొత్త సినిమా అనుభూతిని పొందుతారు. ఈ సినిమా సక్సెస్‌కై నా కారణం బలమైన స్క్రిప్ట్. దీనికి మంచి టీమ్ తోడైతే అది మంచి సినిమాగా ప్రాణంపోసుకుంటుంది. మా సినిమా విషయంలో అదే జరుగుతుంది. ప్రేరణ అరోరా బెస్ట్‌టీమ్‌తో జటాధర సినిమాను ఆవిష్కరిస్తున్నారు అన్నారు. భారీబడ్జెట్‌తో అంచనాలను మించేలా ఓ అద్భుతమైన సరికొత్త చిత్రాన్ని రూపొందించడానికి నిర్మాతలు ప్రేరక్ష అరోరా, శివివన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ అహర్నిశలు కష్టపడుతున్నారు. సినిమాలో హీరోయిన్‌గా ఓ ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నటించనుంది అన్నారు.



# స్టోరీ, ఫన్ మూవీ 'శ్వాగ్'

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యలో డైరెక్టర్ హసిత్ గోలి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **ఈ సినిమా అనౌన్స్‌మెంట్‌లో అచ్చ తెలుగు సినిమా అని చెప్పారు కదా. మరి శ్వాగ్ అనే ఇంగ్లీష్ టైటిల్ పెట్టడానికి కారణం? ఇందులో తెలుగు ఇంపార్టెన్స్ ఎలా ఉంటుంది?** ఈ సినిమా నెరేషన్ విన్న వివేక్ అచ్చ తెలుగు సినిమాలా ఉంది. టైటిల్ ఏమిటని అడిగారు. శ్వాగ్ అని చెప్పగానే ఆయన సర్‌ప్రైజ్ అయ్యారు అన్నారు. అలా అచ్చ తెలుగు సినిమాలా అనిపించడానికి కారణం ఉంది. **ఇందులో ఎలాంటి సందేశం ఉంటుంది?** సందేశం కోసం తీసిన సినిమా కాదు ఇది. మగ-ఆడ గొడవ ఎప్పటి నుంచో ఉంది. ఎప్పటికీ ఉంటుంది. ఎప్పటికీ ఉండేది వంశం. ఈ రెండింటిని లింక్ చేసినప్పుడు చాలా ఎక్సైటింగ్ కనిపించింది. **యయాతి, భవభూతి క్యారెక్టర్స్ గురించి?** యయాతి పేరు పురాణాలలో ఉన్నదే. యదు వంశానికి సంబంధించిన రాజు. ఈ సినిమాలో పేరలని రిథమిక్‌గా పెట్టాలని అనుకున్నాం. అందుకే భవభూతి. యయాతి పేర్లని క్యారెక్టర్స్‌కి పెట్టాం. ఇందులో నాలుగు క్యారెక్టర్లకి సేమ్ ఇంపార్టెన్స్ ఉంటుంది.

**మొత్తం నాలుగు క్యారెక్టర్స్ ఉన్నాయి కదా..స్క్రీన్‌ప్లే ఎలా ఉంటుంది?** స్క్రీన్‌ప్లేలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ కథ రాస్తున్నప్పుడే అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని అనుకున్నాం. స్క్రీన్‌ప్లే చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. **రీతూ వర్మ క్యారెక్టర్ గురించి?** రీతూకి స్ట్రాంగ్ లేడీ స్క్రీన్ పర్సోనా ఉంది. వింధ్యామర వంశ రాణిగా కనిపిస్తారు. ఈ క్యారెక్టర్‌ని ఆమె చేస్తేనే పర్ఫెక్ట్ అనుకున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. **శ్రీ విష్ణు ఇలాంటి గెటప్స్‌తో సినిమా చేయడం ఇదే తొలిసారి కదా ఎలా ప్రిపేర్ అయ్యారు?** శ్రీ విష్ణుకే కాదు, మా టీమ్ అందరికీ ఇలాంటి గెటప్స్‌తో ఉన్న కథ చేయడం కొత్త. అందరం ఒక ఛాలెంజ్‌లా తీసుకుని సినిమా చేశాము. శ్రీ విష్ణు చాలా ఎనర్జిటిక్‌గా పెర్ఫార్మ్ చేశారు. విష్ణు కాకుండా ఆయన చేసిన క్యారెక్టర్స్ కనిపించాయి.




# 'ప్రణయ గోదావరి' పాట విడుదల

సినిమాలు బాగుంటే అది చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా వాటిని ఆదరిస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. అందుకే కంటెంట్ ఈజ్ కింగ్ అంటూ చిన్న సినిమాలు వినూతన కాన్సెప్ట్‌తో, ఆకట్టుకునే కథలతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఇప్పుడు ఆ కోవలోనే న్యూ కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో రూపొందుతున్న చిత్రం ప్రణయగోదారి. పి.ఎల్.విఘ్నేష్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని పారమళ్ల లింగయ్య నిర్మిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్‌తో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. ఇటీవల గణేష్ మాస్టర్ చేతుల మీదుగా విడుద చేసిన గు..గుగ్గు అనే పాటకు కూడా మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మరో బ్యూటీఫుల్ మెలోడి సాంగ్ చూడకయ్యో..నెమలికళ్ల అనే పాటను



ఆస్కార్ అవార్డ్ విన్నర్ ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పుడే పాట విన్నాను. చూడకయ్యో..నెమలికళ్ల తూగుతున్న తూనీగల్లా అనే పల్లవితో కొనసాగే ఈ పాటలో మంచి సాహిత్యం, సంగీతం ఉంది. మార్కండేయ ఈ పాటకు చక్కని సాహిత్యంతో పాటు ఆకట్టుకునే స్వరకల్పన చేశాడు. చక్కటి జానపద సాహిత్యం ఇది. అందరికి చేరువయ్యే తేలికైన మాటలతో వినగానే రసానుభూతి కలిగించేలా మంచి సాహిత్యం అందించారు. పాట బాణీతో పాటు నడక, దాని వెనకలా వచ్చే బీట్ కూడా నాకు బాగా నచ్చింది. గాయనీ సునీత, సాయిచరణ్ తన గాత్రంతోపాటకు జీవం పోశారు. నాకు ఈ మధ్య కాలంలో అమితంగా నచ్చిన పేరు ప్రణయగోదారి టైటిల్ చాలా కవితాత్మకంగా ఉంది. చిత్రం కూడా అంతే ఉంటుందని అనుకుంటున్నాను. తప్పకుండా ఈ పాటతో చిత్రం కూడా విజయవంతం అవ్వాలని ఆశిస్తున్నాను.

# 'విశ్వం' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, కావ్యా థాపర్, శ్రీను వైట్ల, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ విశ్వం నుంచి హార్ట్ టచ్చింగ్ సెకండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్ రిలీజ్. మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ విశ్వం. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ మొరాకో మగువాకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. మేకర్స్ సెకెండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్‌ని రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ మదర్ ఎమోషన్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసే హార్ట్ టచ్చింగ్ నంబర్‌గా ఈ సాంగ్‌ని కంపోజ్ చేశారు. అడుగే తడబడితే ఇదిగో..నీ వెనకే ఉంటానులే..చిన్నారి తల్లి! కలకో భయపడకు..ఎపుడూ నీ కునుకై ఉంటానులే..చిన్నారి తల్లి! మొండి తల్లి పిల్ల నువ్వు అంటూ శ్రీ హర్స ఈమని రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. సాహితీ చాగంటి తన లవ్లీ వోకల్స్‌తో కట్టిపడేశారు. మదర్, డాటర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఈ సాంగ్ కథలోని ఎమోషనల్ డెప్త్‌ని తెలియచేస్తోంది. ఈ పాటలో పాపతో హీరో గోపిచంద్‌కు ఉన్న బాండింగ్‌ని రివిల్ చేయనప్పటికీ, వారి మధ్య ఉండే ఎమోషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి కెవి గుమన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపి మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుద కానుంది.



# అనర్హులను ఏరివేస్తాం.. అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం

## - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభావార్త బ్యూరో** వైసీపీ హయాంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా.. అనర్హులకుపెద్ద ఎత్తున ఇచ్చారని, అలాంటి వాటిని ఏరివేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండలంలోని గ్రామా లలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం.. రూ. 2.60 కోట్లుమంజూరు క ఆగా.. వాటికి సంబంధించిన పనులను ఆమె ప్రారంభించారు. ముట్టాల గ్రామంలో 30 లక్షలతో, పాపంపల్లి గ్రామంలో 20 లక్షలతో, ఆత్మకూరు పంచాయితీలో 96 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గొరిదిండ్ల గ్రామంలో గ్రీన్ కో ఎనర్జి కంపెనీ వారి సహకారంతో 10 లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధజల తాగునీటి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సందీప్ 20 లీటర్ల వాటర్ క్యాన్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినీ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. సైన్స్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన వాటిని సునీత పరిశీలించి, విద్యార్థులకు ఏ రంగంలో ఏ అంశంపై ఆసక్తి ఉందో అందుకు తగిన విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. మరోవైపు గ్రీన్ కంపెనీ వారిని ముట్టాల, పాపంపల్లి, కుర్లపల్లి, పి.యాలేరు గ్రామాలతోపాటు, కొన్ని గ్రామాలకు కూడా వాటర్‌ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా క ంపెనీ ప్రతినిధులు వెంటనే అంగీకరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రగామాల్లో కనిపిస్తున్నాయన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపుపై లబ్దిదారుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డిఎస్సీ విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. ప్రజల భూములపై వారికే సర్వ హక్కులు ఉండాలని, అలాగే వాటికి రక్షణగా ఉండాలనే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసినట్లు వివరించారు. అనర్హులను ఏరివేసి అర్హులకు పథకాలు అందేలా చూస్తామన్నారు. అనర్హులు స్వచ్ఛందంగా వాటిని వదులుకోవాలని సునీత సూచించారు.

# తిరుమల పవిత్రతను మరింత కాపాడుతాం

## - ఆలయాల్లో సరుకుల నాణ్యత పరిశీలిస్తాం
## - దేవాదాయమంత్రి ఆనంరామనారాయణరెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది హిందువుల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను మరింత కాపాడుతామని, ఇక్కడ ఎలాంటి అపవిత్రతకు అవకాశం లేకుండా చూడాలని రాష్ట్రదేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మరోవైపు దేవుని లడ్డూప్రసాదంపై తలెత్తిన వివాదం భక్తుల్లో అలజడి రేపిందని, దీనికోసం ఆలయంలో శాంతిహోమం, పంచగవ్యప్రోక్షణతో అన్నీ దోషాలు తొలగిపోయాయన్నారు. త్వరలోనే టిటిడి బోర్డుతోబాటు ఇతర ఆలయాల పాలకమండళ్ళు ఏర్పాటుచేస్తామన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధికి, ప్రజల ఆర్థిక ,సామాజిక వృద్ధికి ముఖ్యమంత్రి అన్ని రకాల ప్రణాళికలతో పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే లడ్డూ నెయ్యికల్తీ వివాదంపై ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసిందని, త్వరలోనే ఇందులో తప్పులు చేసినవారు తప్పించుకోలేరన్నారు. దేవునిలడ్డూ పవిత్రత కాపాడుతూ నాణ్యతను పెంచేలా అధికారులు చూస్తున్నారన్నారు. స్వామివారికి సమర్పించే నైవేద్య అన్నప్రసాదాలు, భక్తులకు అందించే ప్రసాదాలు కూడా నాణ్యతతో శుచిగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయనకు టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఈఓలు హరీంధ్రనాథ్, లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దసరా ఉత్సవాల గోడపత్రికలు ఆవిష్కరణ



దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 24, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారి ఆలయంలో 2024 దసరా ఉత్సవాల పోస్టర్‌లను మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, వెనిగండ్ల రాములు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండి 12 వరకు దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసు కుంటామన్నారు. దసరా ఏర్పాట్ల వివరాలను తెలిపారు. 9వ తేదీ బుధవారం శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం మూలానక్షత్రం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున దుర్గమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ చేస్తారన్నారు. అక్టోబర్ 3 నుండి 12 వరకు రు.5,116ల పూజా రుసుముతో శ్రీ మల్లిఖార్జున మహా మండపం 6వ అంత స్థులో ప్రత్యేక ఖడ్గ మాలార్చన నిర్వ హిస్తా మన్నారు. అలాగే రు. 3వేల రుసుముతో ప్రత్యేక కుంకుమార్చన, మూలా నక్షత్రం రోజున రు.5వేల రుసుముతో శ్రీ మల్లిఖార్జున మహా మండపం 6వ అంతస్థులో ప్రత్యేక కుంకుమార్చన పూజలుంటాయన్నారు. రు. 3వేల రుసుముతో ప్రత్యేక శ్రీచక్ర నవణార్చనను శ్రీ అమ్మవారి రాజగోపురం ప్రాకార మండపం ప్రస్తుత కుంకుమార్చన వేదికవద్ద నిర్వహిస్తా మన్నారు. ప్రత్యేక చండీహోమాలను చండీ హోమం యాగశాలలో అక్టోబర్ 3వ తేదీ, 4వ తేదీ నిర్వహిస్తామన్నారు. 12వ తేదీ పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణనదిలో హంసవాహన సేవ నిర్వహిస్తామన్నారు.

# చంద్రబాబు అబద్ధాల కోరు

## - మాజీ ఎంపి సుబ్రమ్మాణ్యస్వామి

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్దాల కోరని, ఆయన అసత్యాలకూ ఓ చరిత్ర ఉందని ప్రముఖ న్యాయవాది,మాజీ రాజ్యసభ సభ్యుడు,మాజీ కేంద్రమంత్రి సుబ్రమణియన్ స్వామి తీవ్రస్థాయిలో ఆరోపించారు. తిరుమల శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ సిఎం హోదా లోని వ్యక్తి ప్రచారం చేయడాని న్న ఖండించారు. చంద్రబాబు దుష్ప్రచారాన్ని శ్రీవారి భక్తులెవరూ నమ్మవద్దన్నారు.స్వార్థ రాజకీయాల కోసం శ్రీవారిని ఉపయోగించుకోవడం మహా పాపమంటూ చంద్రబాబుకు హితవు పలికారు. తిరుమల లడ్డూ వివాదంపై దర్యాప్తు జరపాలని కోరుతూ సుబ్రమణియన్ స్వామి సోమవారం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సిట్‌తో కాకుండా సుప్రీం కోర్టుతో విచారణ జరిపించాలని తాను'సుప్రీంను ఆశ్రయించినట్లు సుబ్రమణియన్ స్వామి మీడియాకు చెప్పారు.

# సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడం ఎవరితరం కాదు

## - అమిత్‌షా వ్యాఖ్యలు ఆక్షేపణీయం: సిపిఐ కార్యదర్శి నారాయణ




**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దేశంలో వామపక్ష శక్తులను అంతమోదిస్తామని కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వాక్యలు ఆక్షేపణీయమని సిపిఐ జాతీయ కార్యధర్శి డాక్టర్ నారాయణ ఆవేదన వ్యక్తం చేసారు. వ్యక్తులను తుదముట్టించువచ్చు గానీ, రాజకీయ సైద్దాంతిక వ్యవస్థను నాశనం చేయడం ఎవరి తరం కాదన్నారు. అమిత్ షా కత్తితో సావాసం చేస్తున్నాడని...ఆయన దానికే బలైపోయడం ఖయమని జోస్యం పలికారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కిస్టు లెనినిస్టు సిద్దాంతం ఎన్నో ఆటుపోట్లకు గురై నిలదొక్కుకుంటుందన్నారు. శ్రీలంక ఎన్నికలలో ఎర్ర జెండా రెపరెపలాడటం ఇందుకు నిదర్శనమని...ఈ విజయం వామపక్షాలకు శుభ పరిణామం అని పేర్కొన్నారు. మంగళవారం బైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆయుధాలతో వ్యక్తులను హతమార్చవచ్చునేమో గానీ...సైద్దాంతిక వ్యవస్థను ధ్వంసం చేయడం ఆయన అబ్బతరం కూడా కాదన్నారు. లోపాలను ఎత్తి చూపినందుకు వాటిని పరిశీలించి పరిష్కరించాలే తప్ప...ఇలా కక్ష సాధింపు ధోరణిలకు పాల్పడటం మంచిది కాదన్నారు.

# జొన్నాడ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఆలమూరు మండలంలోని జొన్నాడ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన వానపల్లి రాజేష్ (30), కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన వేగిరాజు సీతారామరాజు (36) అనే ఇద్దరు వ్యక్తులు ఏపీ 39 ఆర్‌పి 0774 నెంబరు గల ద్విచక్ర వాహనంపై రావులపాలెం వైపు నుండి తమ స్వగ్రామాలు చేరుకునే తరుణంలో జొన్నాడ ఏటిగట్టు సమీపానికి వచ్చేసరికి అదే మార్గంలో ఏపీ 39 టీవై 5840 నెంబరు గల మత్స్యకారుల వాహనం కపిలేశ్వరం వైపుకు మలుపు తిరుగుతుండగా ద్విచక్ర వాహన దారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు.

# ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రూ.కోటి విరాళం అందించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాధ్(చిన్ని)




**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల సహాయార్థం ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ భారీ వితరణ చూపింది.అసోషియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(చిన్ని) రూ.కోటి విరాళాన్ని చెక్కు రూపంలో సీఎం చంద్రబాబుకు అందజేసారు.వరదల్లో నష్టపోయిన బాధితులకు సహాయం చేయడానికి దాతలు విరివిగా ముందుకు వస్తున్నాయి. పలువురు దాతలు మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి ఈ విరాళాల మొత్తానికి తమ చెక్కుల అందించారు.,ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్‌తో పాటుగా జెఎస్‌ఆర్ ఇన్‌ఫ్రాకు చెందిన జె,శేఖరరెడ్డి,చైర్మన్ కిమ్స్(హైదరాబాద్) రూ.1కోటి, కైకలూరి ఎంఎల్‌ఏ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ మత్స్యకారుల కుటుంబాలు ఇచ్చిన రూ.96లక్షలు, ఎపీపీఎస్ఏ డెమొక్రటిక్ సభ్యులు రూ.82 లక్షలు, చైత్య గోదావరి గ్రామీణ బ్యాంకు తరవున చైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి రూ.40లక్షలు, బీకే మూర్తి,కోపుడ్స్ ప్రోసెసర్స్ ప్రైవేటు లిమిటెడ్ విజయవాడ రూ.10లక్షలు అందజేసారు.

# తిరుపతి ప్రసాదం కల్తీ చేయడం అందరి మనోభావాలను దెబ్బతీయడమే

## - జాతీయ క్రైస్తవమండలి (ఎన్‌సీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామపాల్ కొలకలూరి



**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ప్రసాదం కల్తీ చేయడం ప్రజలందరి మనోభావాలను దెబ్బతీయడం క్షమించరాని నేరమేనని జాతీయ క్రైస్తవమండలి (ఎన్‌సీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామపాల్ కొలకలూరి ఆరోపించారు.తిరుపతి ప్రసాదం హిందువులకు అత్యంత పవిత్రమైన అంశమన్నారు.అటువంటి ప్రసాదంలో కల్తీ నెయ్యి.కొన్ని జంతు సంబంధిత నూనెలు వాడటం సరికాదన్నారు.రాష్ట్రంలో ఎవ్వరి మతాన్ని కించపర్చకూడదన్నారు.ప్రతి మతం దేవున్ని ఆరాధించే క్రమంలో కొన్ని సిద్ధాంతాలు, క్రమశిక్షణను పాటిస్తాయన్నారు.ఇతర మతాల మనోభావాలను దెబ్బతీయడం క్రైస్తవ్యం అంగీకరించదన్నారు.ప్రభువు అన్యజనుల సంక్షేమాన్ని ఆకాంక్షించారన్నారు.అంతే తప్పించి క్రైస్తవ్యం ఎప్పుడు బలవంతంగా తమ సిద్ధాంతాలు అనుసరించమని చెప్పదన్నారు. హిందువులను అవమా నిం చడ మంటే మొత్తం భారతీయ సంప్ర దాయక, ఆచార వ్యవహారాలను అవమానించడమే న్నారు.క్రైస్తవులు హిందు సమాజ అంతర్గ జీవులేన న్నారు. దళిత, బహుజన వర్గాల్లో 98శాతం హిందువు లన్నారు.తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీపై సీబీఐ విచారణ జరిపించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని ఎన్‌సీసీ దేశంలో మత సమన్వయత కల్పించాలని గతంలోనే విజ్ఞప్తి చేసిందన్నారు. ఎన్నో ప్రతి పాదనలు చేసిందన్నారు. అందుకు స్పందించడమూ కాకుండా సానుకూల నిర్ణయాలు తీసుకున్నారు.




# బిఐఎస్ విజయవాడ కార్యాలయం ఆధ్వర్యంలో మనక్ మహోత్సవ్

**విజయవాడ, సెప్టెంబర్ 24, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడ కార్యాలయం ఆధ్వర్యంలో మనక్ మహోత్సవ్ (ప్రపంచ ప్రమాణాల దినోత్సవం) ను విశాఖపట్నంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర ంగా ఎంఎజె సీనియర్ డైరెక్టర్ మరియు బిఐఎస్ విజయవాడ హెడ్ వినోద్ మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. వినియోగదారుల రక్షణ మరియు ఉత్పత్తుల నాణ్యతకు సంబంధించి హక్కుల గురించి శ్రద్ధ వహిస్తుందన్నారు. ప్రమాణాల క్లబ్ కార్యకలాపాలు, ప్రమాణీకరణ కోసం విద్యావినియోగ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 24న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం ఇతివృత్తం మా షేర్డ్ విజన్ ఫర్ ఎ బెటర్ వరల్డ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ 9 ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై సాంకేతిక సదస్సు జరిగింది. అనంతరం పరిశ్రమలకు సర్టిఫికెట్లు, బహుమతలందించారు. నాణ్యమైన సందేశాన్నందించిన ప్రజలకు ప్రచారం చేయడంలో బిఐఎస్‌కు సహాయం చేసిన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లకు కూడా బహుమతులందించారు. కార్యక్రమంలో బిఐఎస్ సెక్షన్ ఆఫీసర్ భావ నారాయణ, బిఐఎస్‌స్టాండర్డ్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్, ఇతర అధికారులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దీపికా గుప్తా, వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలకు చెందిన వారు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ రద్దు చేసిన గిరిజనసంక్షేమ పథకాలు కొనసాగించాలి




**విజయవాడ, సెప్టెంబర్ 24, ప్రభాత'వార్త' :** వైసిపి ప్రభుత్వ హయాంలో రద్దయిన గిరిజన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలంటూ టిఎస్‌ఎఫ్ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్, ట్రైబల్ ప్రజా సమైఖ్య ఆధ్వర్యంలో శాంతియుత నిరసనను గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన ను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవతు విష్ణు నాయక్ . రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్‌లు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో కుంటుపడిన గిరిజన సంక్షేమాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడం, పిజిటి ఉపాధ్యాయులను నియమించకపోవడం, ఏఎన్ఎం లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యంతో చనిపోతున్నారని వెంటనే బోధన, బోధనేతర ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత, ప్రతిజిల్లాలో స్టడీ సర్కిల్, ఎస్టీబ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రతి నియోజకవర్గంలో గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు, గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిధుల కేటాయింపు తదితర డిమాండ్లను గిరిజనసంక్షేమ శాఖ కమీషనర్ సదాబార్గవికి వినతిపత్రం ద్వారా తెలపగా, కమీషనర్ వారి సమస్యలను సిఎం చంద్రబాబు నాయుడుకు వివరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరాజు, జాతీయ నేతలు వెంకటేశ్వర్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమస్యల పరిష్కారానికి డిజిపికి మెమొరాండం



**విజయవాడ, సెప్టెంబర్ 24, ప్రభాత'వార్త' :** మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పివి రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు పందు అశోక్‌లు మంగళవారం ఏపి డిజిపి ద్వారకా తిరుమల రావుకి వినతిపత్రం సమర్పించారు. దళితులపై ఇటీవల దాడులు పెరిగాయని, దళితుల మనోభావాలు దెబ్బతినేలా ప్రజాప్రతినిధులు, కొన్ని సమూహాలు అనైతికంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి వారిపై కఠన చర్యలు తీసుకోవాలని వినతిలోపేర్కొన్నారు. ఏలూరుపాడులో డా బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ లాగేసి కులాల మధ్య చిచ్చుపెట్టిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రంగరాయ మెడికల్ కాలేజ్ హెచ్‌ఓడి డా ఉమామహేశ్వరరావు ఘటనపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, సంఘం నేతలు జల్లి శ్రీనివాసరావు , మూలే మేఘరాజు, పైడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సిబ్బంది సమస్యలను సానుకూలంగా పరిష్కరించండి

## - ఆత్మీయ సన్మానంలో తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిఎఒ కిశోర్‌బాబు



రైల్వే పిసిపిఓ కిషోర్‌బాబుకు గజమాలతో సత్కరిస్తున్న సీనియర్ డిపిఓ చౌహాన్ పర్సనల్ విభాగం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది సమస్యలను పరిష్కరించే విషయంలో నిజాయితీ, సానుకూలంగా నిబద్దతో శాయాశక్తులా పని చేయాలని తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ నర్సనల్ ఆఫీసర్ పి.కిషోర్ బాబు అన్నారు. అధికారిక పర్యటనపై మంగళవారం గుంతకల్లుకు విచ్చేసిన ఆయనకు స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ఆత్మీయ సత్కారం లభించింది. ఈ నెలాఖరులో పదవి విరమణ చేయబోతున్న ఆయనకు సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, డిపిఓ క్యాప్రిల్ ఆరోరాలు, రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, సిబ్బంది భారీ గజమాలతో సత్కరించారు. అంతకు ముందు ఆయన సీనియర్ డిపిఓ కార్యాలయంలో ప్రతి విభాగానికి వెళ్లి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన సర్వీసు అధిక విభాగం తెలుగు రాష్ట్రాల్లోనే ముఖ్యంగా గుంతకల్లు డివిజన్‌లోనే సాగిందన్నారు. సర్వీసు ప్రారంభంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సహాయ పర్సనల్ అధికారిగా, డబ్ల్యూపిఓగా సీనియర్ ఇడిపిఎంగా, సీనియర్ డిపిఓగా పని చేస్తు చెన్నై అదనపు డిఆర్ఎంగా, ఉత్తర సరిహద్దు రైల్వే సిపిఓ అడ్మిన్‌గా పని చేస్తూ 2022 జనవరి 17 దక్షిణ మధ్య రైల్వే సిపిఓ గెజిటెడ్‌గా తెలుగు రాష్ట్రాలకు నియమితులయ్యారు. గత ఏడాది జులై 01 నుంచి పూర్తిస్థాయి ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది ఈనెల ఆఖరులో పదవి విరమణ చేయబోతున్నారు. కార్మిక సమస్యల పరిష్కారంలో యాజమాన్యానికి, కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదాలను సంధానకర్తగా వ్యవహరిస్తూ కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృసిచేసేవారిని వక్తలు పేపర్కొన్నానరు. కార్యక్రమంలో ఏపిఓలు రాజశేఖర్‌నాయక్, వాలి, రంజిత్‌కుమార్, సీనియర్ డిపిఓ కార్యాలయం సిఓఎస్ మల్లికార్జున పర్సనల్ విభాగ సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు - రూ.8 లక్షలు విలువ చేసే 130 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



**చిత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో ఇటీవల పలు చోట్ల తాళం వేసి వున్న ఇళ్ళ తలుపులు పగులగొట్టి 8 లక్షల రూపాయల విలువైన 130 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగలించిన తమిళనాడు రాష్ట్రం గుడియాత్తం తాలుకా వాళత్తూర్ గ్రామంకు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగ మహమ్మద్ బిలాల్ అలియాస్ ప్రభు('32)ను మంగళవారం చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డిఎస్పీ సాయినాధ్ విలేకరులతో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇటీవల మహమ్మద్ బిలాల్ చిత్తూరు వన్‌టౌన్, చిత్తూరు టుటౌన్ పరిధిలోని ఐదు వేరు వేరు ప్రదేశాల్లోని తాళం వేసి వున్న ఇళ్ళ తలుపులు పగులగొట్టి బంగారు నగలు దోచుకెళ్ళాడు. ఈ మేరకు చిత్తూరు వన్ టౌన్, చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్లలో బాదితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్పీ మణికంత చందోలు పర్యవేక్షణలో డిఎస్పీ సాయినాధ్ ఆధ్వర్యంలో చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ జయరామయ్య, చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నిట్టికంతయ్య, వన్‌టౌన్, టుటౌన్ పోలీసు సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గుడియాత్తం తాలుకా వాళత్తూరు గ్రామంకు చెందిన మహమ్మద్ బిలాల్ ఈ దొంగతనాలు చేశాడని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో దొంగతనాలకు పాల్పడిన మహమ్మద్ బిలాల్ తమిళనాడు రాష్ట్రం కాట్పాడిలో వున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం పోలీసులు అతనిని అరెస్టు చేసి అతని నుండి రూ.8 లక్షలు విలువ చేసే 130 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో ఇతను తాళం వేసిన ఇళ్ళను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడేవాడని తెలిసింది. చిత్తూరు వన్‌టౌన్ పరిధిలో మూడు ఇళ్ళు, చిత్తూరు టుటౌన్ పరిధిలో రెండు తాళం వేసిన ఇళ్ళల్లో ఇతను దొంగతనానికి పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన ఐడి పార్టీ సిబ్బందిని ఎస్పీ మణికంత చందోలు, డిఎస్పీ సాయినాధ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ జయరామయ్య, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టి కంతయ్య, వన్‌టౌన్, టుటౌన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త మైలురాళ్లను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 85వేల మార్కును దాటగా, నిఫ్టీ కూడా తొలిసారి 26వేల స్థాయిని దాటింది. సెన్సెక్స్ ఉదయం 84,860.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. రోజంతా ఒడుదుకుడులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 85,163.23 పాయింట్ల జీవనకాల గరిష్టాలను నమోదు చేసింది. చివరికి 14.57 పాయింట్ల నష్టంతో 84,914.04 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి కేవలం ఒక్క పాయింట్ లాభంతో 25,940.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.66గా ఉంది. టాటాస్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2657 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. ఆర్కేడ్ డెవలపర్స్ మంగళవారం 37 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.128 కాగా, బిఎస్ఇలో రూ.175.90 వద్ద ఈ స్టాక్ ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 48 శాతం వరకు లాభపడి రూ.190 కు పెరిగింది. చివరికి 165.86 వద్ద ముగిసింది. ఎన్‌బిఎఫ్‌సి నార్త్ ఆర్క్ కేపిటల్ 33శాతం ప్రీమియంతో మంగళవారం ఎక్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.263 కాగా, బిఎస్ఇలో రూ.351 వద్ద నమోదైంది. ఆఖరికి రూ.322 వద్ద ముగిసింది.



లాజిస్టిక్ కంపెనీ వెస్టర్న్ క్యారియర్స్ లిమిటెడ్ ఒక శాతం డిస్కౌంట్‌తో లిస్టింగ్‌ను ఆరంభించింది. ఇష్యూ ధర రూ.172 కాగా, 170 రూపాయల వద్ద నమోదైంది. చివరికి 159.4 రూపాయల వద్ద షేర్ ధర ముగిసింది.

## అనిల్ అంబానీ కుమారుడిపై సెబి కొరడా..

**ముంబై, సెప్టెంబర్ 24:** చరిత్ర ఊహించని పురోగతితో తిరిగి దివాలా తీసిన వ్యాపారవేత్త అనిల్ అంబానీ ఇటీవల వార్తల్లో నిలిచారు. అయితే కొన్ని వారాల కిందట మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి భారీ పెనాల్టీ విధించడంతో పాటు స్టాక్ మార్కెట్లలో పార్టిసిపేట్ చేయకుండా నిషేధం విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో అనిల్ అంబానీకి మరో పెద్ద షాక్ తగిలింది. వాస్తవానికి అనిల్ అంబానీ కమ్ బ్యాక్ వెనుక అతని కుమారుడు జై



అన్మోల్అంబానీ చాలా కీలకపాత్ర పోషించిన విషయంవిదితమే. తాజాగామార్కెట్ రెగ్యులేటరీ సంస్థ యువ వ్యాపారవేత్తపై రూ.కోటి పెనాల్టీ విధించింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ రుణాల విషయంలో గుర్తించిన అవకతవకల వ్యవహారంలో ఈ యాక్షన్ తీసుకుంది. జై అన్మోల్ మొత్తం జనరల్ పర్పస్ వర్కింగ్ కేపిటల్ లెండింగ్, రిలయన్స్ కేపిటల్‌తో సహా ఇతర రిలయన్స్ ఎడిఎజి గ్రూప్ కంపెనీలకు ఈ జిపిసిఎల్ సంస్థలు అందించే తదుపరి రుణాలకు సంబంధించి సహేతుమైన శ్రద్ధ చూపలేదని రెగ్యులేటర్ ఆరోపించింది. ఇదే క్రమంలో రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పై రెగ్యులేటర్ రూ.15 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని ఇద్దరిని ఆదేశించినట్లు సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంబానీ తనయుడు వీసా కేపిటల్ పార్టనర్‌లకు రూ.20 కోట్లు, అక్యురా ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20 కోట్ల అన్‌సెక్యూర్డ్ లోన్ కోసం ఆమోదం తెలిపినట్లు సెబి తన దర్యాప్తులో గుర్తించింది. సెబి ఈ వ్యవహారానికి సంబంధించిన మెయిల్ కాన్వర్జేషన్ గుర్తించింది. దీనిప్రకారం జై అన్మోల్ అంబానీ కంపెనీకి చెందిన రోజువారీ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, అయితే తాను కంపెనీ రెగ్యులర్ కార్యక్రమాల్లో లేనని వెల్లడించడం అంగీకరించబడదని సెబి పేర్కొంది. దాదాపు 5యేళ్లకిందట రిలయన్స్‌హోమ్‌ఫైనాన్స్ నుంచి నిధుల మళ్లింపు వ్యవహారంతో మోసపూరిత పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ అనిల్‌అంబానీని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి సెబి 5యేళ్లు బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో అనిల్‌అంబానీపై ఏకంగా రూ.25కోట్లు జరిమానా కూడా విధించింది. ఈ నిషేధ కాలంలో ఏదైనా లిస్టెడ్‌కంపెనీ లేదా మార్కెట్ మధ్యవర్తిలో కీలక మైన మేనేజర్ లేదా డైరెక్టర్ పాత్రలను నిర్వహించకుండా ఆదేశించింది.

## తొలిరోజే ఆర్కేడ్ డెవలపర్స్ ప్రీమియం లిస్టింగ్

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆర్కేడ్ డెవలపర్స్ కంపెనీ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. బిఎస్ఇలో ఇష్యూ ధర కంటే 37.5 శాతం ప్రీమియం ధర రూ.176 వద్ద ఒక్కో షేరు లిస్ట్ అయింది. ఇది వాస్తర గ్రేమార్కెట్ ప్రీమియం ధర కంటే తక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అయింది. కంపెనీ ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ కలిగి మార్కెట్ల నుంచి రూ.410 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఇష్యూకి ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన రావడంతో 106 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.122.40 కోట్లను సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఓను సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఓపెన్‌లో ఉంచింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఓ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో విజయవంతంగా జాబితా అయ్యింది. ఈ క్రమంలో కంపెనీ తన స్టాక్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.121-128గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 110 షేర్లుగా ప్రకటించింది. దీంతో రిటైల్‌ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు రూ.14,080 ఇన్వెస్ట్‌చేశారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు ఆఫర్‌కు 163.16 రెట్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారుల కోటా 162.75 రెట్లు, రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగం 50.65 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ ముంబై అంతటా ప్రధాన ప్రదేశాల్లో బలమైన పట్టుతో ప్రాజెక్టులను నిర్వహిస్తోంది.

## విమానయాన రంగంలోకి కొత్త సంస్థ


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** దేశ విమాన యాన రంగంలోకి మరో కొత్త సంస్థ ప్రవేశించబోతోంది. దేశీయంగా విమాన సర్వీసులు నడిపేందుకు శంఖ్ ఎయిర్‌కు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నుచి ఆమోదం తెల పాల్సి ఉంటుంది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకా రం, దేశంలోని ప్రధాన నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నట్లు శంఖ్ ఎయిర్ పేర్కొంది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలతో పాటు డైరెక్ట్ సర్వీసులు తక్కువగా ఉన్నమార్గాల్లో సేవలు అందించనున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిఐ, సెబి వంటి నియంత్రణ సంస్థల నుంచి కూడా ఆమోదం పొందాల్సి ఉంటుందని పౌర విమానయాన శాఖ తెలి పింది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో ప్రస్తుతం 63శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు టాటాలకు చెందిన ఎయిరిండియా కూడా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఓ వైపు పెద్ద పెద్ద



ఎయిర్‌లైన్స్ మరింత వేగంగా ఎదుగుతుండగా, చిన్న చిన్న సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. గోఫస్ట్ సంస్థ గతేడాది కార్యకలాపాలు నిలిపివేసింది. స్పైస్‌జెట్ కూడా నష్టాలకు ఎదురీదుతోంది. ఈ క్రమంలో మార్కెట్ వాటాను కోల్పోతోంది. తాజాగా ఓ క్రెడిటర్ నుంచి దివాలా నోటీసు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆకాశ ఎయిర్, ఫ్లై91 వంటి కొత్త సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించగా, శంఖ్ ఎయిర్ ఎంట్రీకి సిద్ధమవుతోంది.

## ఇండియాలో విస్తరణకు చూస్తున్న జెపి మోర్గాన్


**ముంబై, సెప్టెంబర్ 24:** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల చూపు భారత్‌పై పడింది. గత కొన్నేళ్లుగా దేశంలోకి వివిధ రంగాల్లో ఇన్వెస్ట్‌మెంట్‌లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో వివిధ అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను భారత్‌లో కూడా విస్తరించాలని చూస్తున్నాయి. తాజాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెపి మోర్గాన్ భారతదేశంలో తన కార్యకలాపాలను పెంచుకోవాలని యోచిస్తోంది. దాని ఉన్నతాధికారి ఫిలిప్పో గోరీ మాట్లాడుతూ, భారత్‌లోకి వచ్చే క్లయింట్లతో చర్చలు జరపడానికి, డీల్స్ చేసుకోవడానికి అమెరికా తర్వాత ఇక్కడ కార్యకలాపాలను మరింత విస్తరించాలనిచూస్తున్నట్లు తెలిపారు. హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో లావాదేవీలే కాకుండా, ఇండియా ఫర్ ఇండియా, ఇండియా ఫర్ ది వరల్డ్ వంటి డీల్ మేకింగ్ కార్య కలాపాల ద్వారా భారత్‌కు వచ్చే క్లయింట్ల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి అన్ని దేశాలతో వ్యాపార కనెక్టివిటీని పెంచుకోవడానికి విస్తరణ చాలా అవసరమని గోరీ చెప్పారు. ఒకప్పుడు అమెరికా తర్వాత చైనా వ్యాపార పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉండగా, ఇటీవల కాలంలో ఆ ధోరణి పూర్తిగా మారిపోయింది. అక్కడి అంతర్జాతీయ సంస్థలు క్రమంగా భారత్‌కు తరలి వస్తున్నాయి. దాంతో ఇతర దేశాల ప్రతినిధులు, పెట్టుబడిదారులు భారత్‌కు వస్తుండడంతో ఇండియాను ముఖ్యమైన వ్యాపార నిర్వహణ దేశంగా జెపి మోర్గాన్ భావిస్తున్నట్లు గోరీ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా కంపెనీలు చైనా నుంచి తమ కార్యకలాపాలను భారత్‌కు షిఫ్ట్



చేశాయి. ప్రస్తుతం ఈ తరలింపు తక్కువగా కనిపిస్తున్నప్పటికీ రానున్న 5, 10, 15 సంవత్సరాలలో ఇది మరింత ఎక్కువ అవుతుంది. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఉన్న సానుకూల అంశాల కారణంగా పెట్టుబడిదారులకు భారత్‌కు ఒక పెద్ద గమ్యస్థానంగా మారుతుందని గోరీ అన్నారు.

## 5 కోట్ల మార్కు దాటిన ఫండ్ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** ఈయేడాది సెప్టెంబర్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ 5 కోట్ల ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండడం, ఎంఎఫ్ పరిశ్రమలో కొత్త ఫండ్ ఆఫర్లు పెరగడం ఇందుకు దోహదపడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. గడచిన 10 నెలల్లోనే కొత్తగా కోటి మంది ఇన్వెస్టర్లు ఎంఎఫ్ విభాగంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. గతంలో పరిశ్రమ కోటి మంది పెట్టుబడిదారులను చేరేందుకు 21 నెలలు పెట్టగా, 2కోట్ల నుంచి 4 కోట్లకు చేరేందుకు 26 నెలల సమయం మాత్రమే పట్టింది. ఈక్విటీ పెట్టుబడులు పెరగడం వల్లనే ఎంఎఫ్‌లో కొత్త ఇన్వెస్టర్లు వేగంగా చేరుతున్నారని పరిశ్రమ ఎగ్జిక్యూటివ్‌లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా దేశంలో దీర్ఘకాలానికి పెట్టుబడులకు విశ్వాసం పెరుగుతోంది. ఈక్విటీ మార్కెట్లతో పాటు మూలధన మార్కెట్లలోనూ పెట్టుబడిదారులు సొమ్ము పెట్టాలని ఆశిస్తున్నామని మిరే అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సిఇఒ స్వరూప్ ఆనంద్ మొహంతి అన్నారు. ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లు గడచిన యేడాది కాలం లో దాదాపు 30శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఫండ్ పరిశ్రమ కొత్త ఫండ్ ఆఫర్లు తీసుకొచ్చింది. దాని వల్ల గతనాలుగునెలల్లో పరిశ్రమ ఏకంగారూ.48,735 కోట్లను సేకరించాయని ఎస్‌బిఐ ఎంఎఫ్ జాయింట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు.







## బంగ్లా టెస్ట్‌కు టీమిండియాలో మార్పు

### బరిలోకి అదనపు స్పిన్నర్ ఎంటర్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకు నేందుకు టీమిండియా పట్టుదలను కనపరుస్తోంది. ఇందుకు టీమిండియా జట్టును మరింత పటిష్ట పరచే దిశాగా ప్లేయర్లకు బాధ్యతలు అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియాలో స్వల్ప మార్పు జరగనుంది. కాన్పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియాలోకి అదనపు స్పిన్నర్‌ను బరిలోకి దించాలని యోచన చేస్తోంది.

ఈ లెక్కన తొలి టెస్టులో ఆడిన పేసర్ ఆకాశ్‌దీప్ స్థానంలో కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే అశ్విన్, జడేజా వంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. వీరికి కుల్దీప్ తోడైతే స్పిన్ ఫ్రెండ్లీ ట్రాక్‌పై ప్రత్యర్థికి కష్టాలు తప్పవు. అశ్విన్, జడేజా, కుల్దీప్‌తో పాటు, పేసర్లుగా బుమ్రా, సిరాజ్ బరిలోకి దిగడం దాదాపు ఖరారైంది. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ విభాగంలో ఎలాంటి మార్పులూ ఉండకపోవచ్చు. తొలి టెస్టులో ఆడిన బ్యాటర్లే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే అవకాశం ఉంది.

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోమత్ శర్మ, వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ, ఐదో ప్లేస్‌లో రిషబ్ పంత్, ఆరో స్థానంలో కేఎల్ రాహుల్ బరిలోకి దిగడం దాదాపుగా ఖరారైంది. వీరిలో రోహిత్, కోహ్లీ, రాహుల్ మినహా మిగిలిన ముగ్గురూ మంచి టచ్‌లో ఉన్నారు. మొత్తంగా చూస్తే రెండో టెస్టులో భారత్ ఒకే ఒక మార్పుతో బరిలోకి దిగి అవకాశం ఉంది. కాగా, చెన్నై వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఫలితంగా రెండు మ్యాచ్ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో వెళ్లింది. ఈ మ్యాచ్ భారత్ అన్ని విభాగాల్లో సత్తా చాటి పర్యాటక జట్టుపై సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. తాజాగా త్వరలోకాన్పూర్‌లో జరగనున్న రెండోటెస్టు మ్యాచ్ లోనూ ఆధిక్యం సంపాదించే జోరులో టీమిండియా బరిలోకి దిగనుంది.

## వన్డే సిరీస్ భారత్ కైవసం

### 2-0తో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

### 26న నామమాత్రపు మ్యాచ్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా యువ జట్టుపై భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ఘన విజయం సాధించింది. పుదుచ్చేరి వేదికగా రెండో యూత్ వన్డేలో కంగారూ టీమ్‌ను 9 వికెట్ల తేడాతో భారత్ మట్టికరిపించింది. తద్వారా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. కాగా 3 వన్డేలు, 2 యూత్ టెస్టులు ఆడేందుకు ఆస్ట్రేలియా ఇండియా పర్యటనకు వచ్చింది. ఇందులో భాగంగా తొలి వన్డేలో భారత్ జట్టు ఆస్ట్రేలియాను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

ఈ క్రమంలో జరిగిన రెండో వన్డేలోనూ ఆకాశమే హద్దుగా చెలరేగింది. పుదుచ్చేరిలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలత బ్యాటింగ్ చేసింది. కంగారూ టీమ్‌లో బ్యాటింగ్ ప్రారంభించిన ఆడిషన్ షెరీఫ్ 39 పరుగులు చేశాడు. తదుపరి క్రిస్టియన్ హోవే 28 పరుగులు చేయగా, మగిలిన వాళ్లంతా చేతులెత్తేశారు. దీంతో 49.3 ఓవర్లలో ఆస్ట్రేలియా కేవలం 176 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. భారతన బౌలర్లరో సమర్ధ్ నాగరాజ్ 2 వికెట్లు, మొహ్మద్ ఎనాన్, 2 వికెట్లు, కిరణ్ చోర్మాలే 2 వికెట్లు పడగొట్టగా, యుధాజిత్ గుహ, హార్ధిక్ రాజ్‌లు ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బరత్ అండర్-19 జట్టు 22 ఓవర్లలనే పని పూర్తి చేసింది. ఓపెనర్ సాహిల్ పరేఖ్ 75 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 109 పరుగులతో అజేయంగా నిలిచిచాడు. మరో ఓపెనర్ రుద్ర పటేల్ 10 పరుగులు చేసి విఫలం కాగా, వన్‌డౌన్ బ్యార్ అభిజ్ఞాన్ కుందు మరో బ్యాటర్ సాహిల్ జోడీ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. 50 బంతుల్లో 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సాహిల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

వీరిద్దరి అద్భుత ప్రదర్శన కారణంగా భారత్ యువ జట్టు 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసి సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. సాహిల్ పరేఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, ఇరు జట్ల మధ్య ఈ నెల 26వ తేదీన నామమాత్రపు మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. మూడో వన్డేకు భారత్ తుది జట్టులో మహ్మద్ అమాన్ (కెప్టెన్), రుద్ర పటేల్, సామిలన పరేఖ్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), కెపి కార్తికేయ, కిరణ్ చోర్మాలే, హార్ధిక్ రాజ్, నిఇచల్ కుమార్, మొహ్మద్ ఎనాన్, యుధాజిత్ గువా, సమర్ధ్ నాగరాజ్ ఉన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.